ఇక మీదట, ప్రతి ఏడాది..!!
ఆడుదాం ఆంధ్రా
ఇది అందరి ఆట!
..ముగింపు వేడుక
నేడు విశాఖపట్నంలోని డా. వైఎస్సార్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులు, నగదు పురస్కారాలు అందించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఇక మీదట, ప్రతి ఏడాది..!!
ఆడుదాం ఆంధ్రా
ఇది అందరి ఆట!
..ముగింపు వేడుక
గ్రామ/వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 50 రోజులపాటు పండుగ వాతావరణంలో జరిగిన క్రీడా సంబరాలు..

విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-2-2024 మంగళవారం సంపుటి : 30 సంచిక : 13, పేజీలు : 10+4 వెల : 6.50

ఒకవైపున గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతూ, వారి ఆరోగ్య విషయంలో ఆటలు ఎంత కీలకమో వివరిస్తూ, ఆటలను వారి జీవన శైలిలోకి తెస్తూ, గ్రామ/వార్డు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మట్టిలో మాణిక్యాల వంటి ప్రతిభావంతులైన క్రీడాకారులను సైతం వెలుగులోకి తీసుకువచ్చి వారిని జాతీయ, అంతర్జాతీయ వేదికపై నిలిపేందుకు జగనన్న ప్రభుత్వం చేపట్టిన బృహత్తర క్రీడా యజ్ఞం..




ఇక మీదట, ప్రతి ఏడాది..!!

# ఆడుదాం ఆంధ్రా

## ఇది అందరి ఆట!

## ..ముగింపు వేడుక

గ్రామ/వార్డు సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు 50 రోజుల పాటు పండుగ వాతావరణంలో జరిగిన క్రీడా సంబరాలు..



ఇక మీదట, ప్రతి ఏడాది..!! ఆడుదాం ఆంధ్రా ఇది అందరి ఆట!

**నేడు విశాఖపట్నంలోని డా. వైఎస్సార్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులు, నగదు పురస్కారాలు అందించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..**

ఒకవైపున వ్యాయామ ఆవశ్యకత, ఆరోగ్యపరంగా అది ఎంత కీలకమో గ్రామ స్థాయి నుండి చైతన్యం కల్పిస్తూ, మరోవైపు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువ క్రీడాకారుల ప్రతిభకు సానపట్టి, క్రీడా ఆణిముత్యాలను దేశానికి అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన మెగా టోర్నీ "ఆడుదాం ఆంధ్రా"..

"ఆడుదాం ఆంధ్రా" లో భాగంగా గ్రామ/వార్డు సచివాలయ స్థాయిలో మొత్తం 3.30 లక్షలు, మండల స్థాయిలో 1.24 లక్షలు, నియోజకవర్గ స్థాయిలో 7,346, జిల్లా స్థాయిలో 1,731, రాష్ట్ర స్థాయిలో 260 మ్యాచ్‌లు నిర్వహించిన జగనన్న ప్రభుత్వం..







## జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు రాణించేలా..

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌తో పాటు వివిధ క్రీడా విభాగాలకు సంబంధించిన అసోసియేషన్లు, ప్రో కబడ్డీ, బ్లాక్ హాక్స్ వాలీబాల్, చెన్నై సూపర్ కింగ్స్ (CSK) వంటి ఫ్రాంచైజీల ద్వారా ప్రతిభ గల క్రీడాకారులను ఎంపిక చేసి, వారికి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చి, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేలా తీర్చిదిద్దనున్న జగనన్న ప్రభుత్వం..







రాష్ట్రవ్యాప్తంగా ఈ క్రీడా యజ్ఞంలో పాల్గొన్న మొత్తం క్రీడాకారులు 25,40,972 మంది..
వీరిలో పురుషులు 17,59,263 మంది,
మహిళా క్రీడాకారులు 7,81,709 మంది ..
ఈ పోటీలను వీక్షించిన ప్రేక్షకులు 80 లక్షల మంది..

క్రీడాకారులకు దాదాపు రూ.37 కోట్ల విలువైన స్పోర్ట్స్ కిట్లు అందించి, రూ.12.21 కోట్ల నగదు బహుమతులు, మరెన్నో ఆకర్షణీయమైన బహుమతులను అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

శ్రీమతి. ఆర్.కె. రోజా, యువజనాభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖామాత్యులు

గమనిక: 13 ఫిబ్రవరి, 2024 సా॥ 6 గంటలకు విశాఖపట్నం, డా. వైఎస్సార్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్రా" ముగింపు వేడుకలో పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



సోమవారం గుజరాత్‌లోని టంకారాలో మహర్షి దయానంద సరస్వతి జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# నేడు సీఎం జగన్ విశాఖ పర్యటన

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్న ముఖ్యమంత్రి. సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి సాయంత్రం 5.50గంటల ప్రాంతంలో విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ పీఎం పాలెం వైఎస్సార్ క్రికెట్ స్టేడియంకు చేరుకుని క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వీక్షిస్తారు, అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆ తర్వాత విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారు. కార్యక్రమం అనంతరం బయలుదేరి రాత్రికి తాడేపల్లి చేరుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వ సచివాలయ స్థాయినుంచి ఒక మెగా టోర్నమెంటుగా ఆడుదాం ఆంధ్రాను నిర్వహించారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో విజేతలకు భారీ నగదు బహుమతులను సీఎం జగన్ అందజేస్తారు.



సోమవారం రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులు

## రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

>> బాబు గతంలో దళితుడైన వర్ల రామయ్యను అవమానించారన్నారు. రాజ్యసభ సభ్యుడిని చేస్తామని మోసం చేసాడన్నారు. తన కులానికి చెందిన కనకమేడల కోసం వర్లరామయ్యని అవమానించారన్నారు. సంఖ్యాబలం ప్రకారం మూడు స్థానాలను తామే దక్కించుకుంటామన్నారు.

## 'భారతరత్న'ను బిజెపి ఓ ఒప్పందంలా మార్చింది: తేజస్వీయాదవ్

**పాట్నా, ఫిబ్రవరి 12:** బిజెపిపై ఆర్జేడి అగ్రనేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని అత్యున్నత పురస్కారమైన భారత రత్నను బిజెపి మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని అత్యున్నత పురస్కారమైన భారతరత్నను బిజెపి ఒక ఒప్పందంలా మార్చిందని మండిపడ్డారు

# డిఎస్సీ నోటిఫికేషన్

>> నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. మార్చి15 నుంచి 30వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి 12వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండవ సెషన్ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు డీఎస్సీ ఫలితాలు విడుదల చేస్తామని తెలిపారు. 2018 సిలబస్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షల నిర్వహణకు 122 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చి15 నుంచి ముందే చెప్పినట్లు 30వరకు కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. డీఎస్సీ 2024కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి ఇప్పటికే హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉందన్నారు. ఇందుకోసం 9505619127కుగాని, 9705655349కి గాని ఫోన్‌చేయవచ్చునన్నారు. సీఎస్‌ఈ, ఏపీగవన్ వెబ్‌సైట్‌లో వివరాలు ఉంచారు. జనరల్ కేటగిరి అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 44 ఏళ్ళు కాగా, రిజర్వ్ కేటగిరి అభ్యర్థులకు మరో ఐదేళ్లు పెంచారు. ఈ నోటిఫికేషన్ గురించి మంత్రి బొత్స సత్యనారాయణ వివరిస్తూ ఇప్పుడు టీఆర్టీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసామన్నారు. ఈ రోజు మధ్యాహ్నం నుండే నోటిఫికేషన్ వెబ్‌సైట్‌ను లాంచ్ చేసిన విషయాన్ని వివరించారు. రెండు జీవోలు విడుదల చేసామన్నారు. దాంట్లో రిక్రూట్‌మెంట్‌కు కావాల్సిన నఅర్హతలన్నీ పేర్కొన్నట్లు వివరించారు. పారదర్శకంగా నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, కమిషనర్ సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ సౌరబ్‌గౌర్, పాఠశాలలమౌలిక సదుపాయాల విభాగం కమిషనర్ కె.భాస్కర్, ఎస్పీడి శ్రీనివాస్, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ శోభిత ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో ఆధునిక వసతులు

>> విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. హాస్టల్లో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్నపిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం, అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్లకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు. అక్కడ మంచి వాతావరణం, మంచినీటి వసతి, టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి. విద్యావ్యవస్థలో తీసుకుని వస్తున్న మార్పులకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్స్‌లో మార్పులు రావాలన్నారు. విద్యార్థులు వసతి గృహాల్లో మార్పులకు అనుగుణంగా విద్యను అందుబాటులో ఉంచాలన్నారు. అంతర్జాల వ్యవస్థను అందుబాటులో ఉంచడం వలన హాస్టల్ విద్యార్థులకు ప్రపంచ విజ్ఞానం అందుబాటులో ఉంటుందన్నారు. విద్యార్థులకు అందే ఆహారానికి సంబంధించిన మెనూ అమలు చేయాలన్నారు. ఈ విషయంలో ఎటువంటిపొరపాటు చోటు చేసుకున్నా అధికారుల బాధ్యత వహించాలన్నారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా

>> తీసుకుంటానన్నారు. కానీ తాను ఇంకా ఏపార్టీతోను సంప్రదింపులు జరపలేదన్నారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇలాంటిసమయంలో కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. గతనెలలో మిలింద్ దేవరా కాంగ్రెస్ పార్టీని వీడి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేనలో చేరారు. ఇపుడు కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. అశోక్ చవాన్ మీపార్టీలో చేరుతున్నారా అని గతంలో బిజెపినేత డిప్యూటిసిఎం దేవేంద్రఫడ్నవిస్‌నుప్రశ్నించగా చవాన్‌గురించి తాను మీడియాద్వారానే విన్నానని, కానీ కాంగ్రెస్‌నుంచి చాలామంది నాయకులు తమ పార్టీతో టచ్‌లో ఉన్నారని చెపానపరు. ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులు ఆపార్టీ వైఖరివల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. కొంతమంది పెద్దనాయకులు తమ పార్టీలోకి వస్తారన్నారు.



అహ్మదాబాద్‌లో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# పరిస్థితి అదుపులోనే ఉంది

>> బాబు మాట్లాడుతూ, వాంతులు, విరోచనాల లక్షణాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాన్నారు. ప్రాథమిక లక్షణాలున్నా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్యపరీక్షలు చేయించుకునేలా అధికారులు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.. ప్రజల అస్వస్థతకు కారణాలను తెలుసుకునేందుకు అనిప్రాంతాల్లో పూర్తిస్థాయిలో మంచినీటి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లకు పంపించాలన్నారు. సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులుమాట్లాడారు. అనంతరం మంత్రి రజనీ మీడియాతో మాట్లాడారు.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. బాధితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందన్నారు. అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి శారదా కాలనీ, లాంచెస్టర్ రోడ్డు, ఐపిడి కాలనీల్లో మొత్తం 23,587 ఇళ్లకువెళ్లి ఆరోగ్య సర్వే నిర్వహించటం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే 17,312 ఇళ్లకు సంబంధించి సర్వే పూర్తయిందని తెలిపారు. వాంతులు, విరోచనాలు లక్షణాలతో శనివారం నుంచి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో 75 మంది జాయిన్ అయ్యారని, వీరిలో 15మందిని డిశ్చార్జి చేసినట్టు తెలిపారు.. ప్రస్తుతం 60 మంది వాంతులు విరోచనాల సమస్యలతో చికిత్స పొందుతున్నారని తెలిపారు., గుంటూరు సిటీలోని అని యుపిహెచ్‌సిలు 24 గంటలూ పనిచేసేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.. డిఎంఇ నర్సింహం, డిహెచ్ పద్మావతి, ఆర్డీ శోభారాణి, డిఎంహెచ్‌ఒ విజయలక్ష్మి, జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ టి.టీకేరెడ్డి, నగరపాలక సంస్థ ఎస్ఇ సుందరరామిరెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ 26కు వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. సోమవారం ఈ కేసును భారత అత్యున్నత స్థాయి కోర్టు ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. ధర్మాసనం న్యాయమూర్తు జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ఈ కేసును ఈ నెల26వ తేదికి వాయిదా వేసింది. సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే అందుబాటులో లేక పోవడంతో విచారణ వాయిదా వేయాలని చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా కోరారు. మూడు వారాల తరువాత విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. సీఐడీ తరపు న్యాయవాది రంజిత్‌కుమార్ స్పందిస్తూ కౌంటర్ దాఖలుకు గతంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు గడువు తీసుకున్నారని ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. ఇప్పుడు మళ్ళీ వాయిదా కోరుతున్నారని తెలిపారు. చంద్రబాబు తరపున కౌంటర్ దాఖలు చేసారని తెలిపారు. విచారణ తేదిని నిర్ణయించాలని ధర్మాసనాన్ని అభ్యర్ధించారు. మొదట ఈ కేసు విచారణ రెండువారాల తరువాత లిస్ట్ చేయాలని ధర్మాసనర ఆదేశించింది, ఈ క్రమంలో సీఐడీ న్యాయవాది రంజిత్‌కుమార్ విజ్ఞప్తిని అనుసరించి ఈ నెల 26 వాయిదా వేసింది.

## ఎస్సీ,ఎస్టీ, బిసీలకు ప్రాతినిధ్యం

>> వినతిపత్రం ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసీపీమంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 997734
2nd Prize Rs.7000/- 93320
3rd Prize Rs.3500/-
01327 07999 33225 46139 48596
51048 53714 55951 74485 97011
4th Prize Rs.200/-
0057 1207 2026 2472 3177 3384 5299
8547 8740 9168
5th Prize Rs.100/-
1181 3796 3845 5377 6439 6523 7146
8609 9120 9688
6th Prize Rs.50/-
0050 1252 3027 4406 6522 7955 9218
0115 1305 3103 4483 6593 8139 9220
0172 1439 3197 4654 6632 8607 9429
0181 1608 3201 4714 6758 8635 9461
0276 1932 3303 4723 6988 8643 9509
0357 2172 3543 5113 6995 8660 9558
0436 2223 3570 5128 7148 8749 9584
0548 2287 3608 5410 7241 8799 9700
0558 2607 3836 5514 7247 8816 9726
0566 2642 3889 5589 7420 8893 9874
0574 2675 3939 5674 7428 8919
0596 2702 4078 5948 7558 8936
0674 2786 4181 6098 7774 9128
0932 2854 4189 6291 7827 9181
1080 2953 4280 6314 7933 9204

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 129470
2nd Prize Rs.7000/- 45557
3rd Prize Rs.3500/-
01212 01805 02340 20705 32866
35854 42285 45155 71059 76860
4th Prize Rs.200/-
0500 1364 2053 3266 3530 3999 5771
5809 6143 7654
5th Prize Rs.100/-
2129 2197 3039 4776 5907 6986 7389
7651 8853 9356
6th Prize Rs.50/-
0202 1436 3462 4865 5991 7402 9589
0236 1768 3604 4889 6092 7458 9627
0304 1871 3692 4955 6093 7699 9651
0365 1977 3703 5165 6354 7905 9709
0407 2038 3769 5341 6387 8142 9718
0687 2106 3805 5395 6539 8306 9803
0712 2134 3915 5484 6610 8377 9832
0924 2167 3990 5519 6648 8633 9896
1049 2169 4075 5551 6783 8714 9934
1083 2302 4108 5555 6899 8888 9982
1087 2548 4110 5608 6922 9106
1173 2799 4320 5835 6941 9233
1294 2829 4347 5879 6981 9465
1306 3081 4387 5935 7086 9499
1394 3229 4572 5951 7294 9500

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:12/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 447219
2nd Prize Rs.7000/- 11211
3rd Prize Rs.3500/-
09063 15910 16254 44151 54734
57274 78466 88927 92584 99192
4th Prize Rs.200/-
0119 0874 2173 2711 3255 3942 4235
4763 5288 7793
5th Prize Rs.100/-
0270 0702 1245 1491 2097 2128 2987
6527 6727 8663
6th Prize Rs.50/-
0157 1338 2988 4127 6371 8297 9119
0209 1510 3021 4234 6963 8352 9175
0436 1673 3078 4396 7285 8480 9283
0496 1856 3209 4502 7364 8496 9338
0622 2176 3259 4503 7416 8588 9423
0776 2182 3261 4652 7441 8723 9695
1009 2198 3337 4704 7585 8733 9731
1053 2337 3344 4846 7643 8790 9749
1106 2469 3446 5142 7693 8807 9769
1147 2511 3562 5428 7747 8871 9827
1205 2521 3617 5573 7768 8894
1206 2599 3624 5610 7774 8912
1207 2748 3686 5714 7857 8949
1247 2875 3730 5724 8079 9015
1305 2939 4106 6149 8198 9073

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 382678
2nd Prize Rs.7000/- 75705
3rd Prize Rs.3500/-
06270 07819 20820 23662 33430
42438 56365 60661 70807 82103
4th Prize Rs.200/-
0307 1063 1865 1938 2685 3623 5842
6412 7173 9839
5th Prize Rs.100/-
2796 4050 4418 4589 5123 6443 8276
8682 8773 9206
6th Prize Rs.50/-
0019 1772 3276 5504 6457 7604 8735
0124 1802 3356 5557 6487 7621 8748
0135 1827 3782 5564 6579 7640 8886
0371 2157 3790 5604 6772 7697 8909
0412 2200 3823 5608 6847 7698 8989
0486 2203 4053 5628 7025 7755 9121
0700 2231 4149 5704 7109 7959 9140
0795 2239 4286 5875 7118 7964 9305
0922 2296 4455 5883 7203 8010 9941
1024 2374 4611 5890 7421 8070 9981
1298 2819 4679 5894 7430 8135
1589 2963 4680 6128 7464 8442
1643 3035 4956 6212 7476 8494
1746 3148 5297 6277 7529 8509
1758 3203 5402 6285 7574 8522

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 515299
2nd Prize Rs.7000/- 74769
3rd Prize Rs.3500/-
06349 08674 17120 17661 22664
34535 40028 92684 96088 97699
4th Prize Rs.200/-
0210 0252 0457 3044 3989 4025 4566
5406 6205 6981
5th Prize Rs.100/-
0947 1016 1534 2796 3358 5316 5716
8809 9312 9892
6th Prize Rs.50/-
0137 1389 2213 3885 5713 7248 8821
0157 1474 2293 4065 5805 7290 8895
0184 1524 2299 4133 5877 7428 9064
0197 1530 2383 4134 5891 7711 9117
0373 1532 2386 4442 6030 8007 9328
0434 1564 2498 4474 6067 8021 9519
0453 1583 2626 4714 6154 8070 9584
0718 1589 2790 4784 6488 8086 9599
0796 1622 2818 4797 6541 8122 9677
0874 1694 2847 4962 6627 8200 9964
0895 1804 2957 5027 6629 8224
0941 1866 2963 5214 6636 8331
1146 1953 3270 5297 6838 8613
1222 2001 3296 5420 6876 8740
1281 2097 3658 5681 6990 8770

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 719500
2nd Prize Rs.7000/- 45562
3rd Prize Rs.3500/-
11370 25302 27345 29324 31265
37333 43390 89930 95793 96118
4th Prize Rs.200/-
1621 2820 3543 4251 5100 6452 7027
7528 7632 8396
5th Prize Rs.100/-
3493 3866 4000 4438 8008 8233 8371
9233 9825 9880
6th Prize Rs.50/-
0062 1541 3061 4282 5809 7650 9228
0163 1544 3141 4366 6057 7748 9261
0194 1685 3161 4562 6135 7928 9340
0216 1813 3279 4731 6220 8312 9360
0226 1815 3600 4803 6228 8412 9478
0414 1916 3619 4990 6691 8627 9693
0454 2086 3672 5032 6704 8667 9763
0572 2119 3681 5110 6714 8680 9782
0578 2158 3706 5177 6901 8711 9788
0867 2335 3717 5330 6966 8851 9844
0963 2545 3786 5341 7116 8896
1083 2698 3879 5513 7325 8932
1305 2930 4070 5599 7337 9095
1313 2967 4082 5651 7493 9186
1454 3009 4263 5771 7618 9196

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 631477
2nd Prize Rs.7000/- 50906
3rd Prize Rs.3500/-
01071 27512 32802 34305 38364
46201 49913 54405 63584 64101
4th Prize Rs.200/-
0073 0159 0778 1731 2675 3736 4666
5581 5599 9255
5th Prize Rs.100/-
0434 1586 2315 2664 4290 4350 6115
6784 7100 9485
6th Prize Rs.50/-
0223 2565 4150 5345 6067 7368 8826
0336 2818 4206 5406 6118 7377 8843
0629 2857 4273 5542 6235 7417 9344
0889 2925 4274 5556 6311 7571 9505
1295 2950 4410 5557 6665 7619 9521
1493 3341 4433 5611 6685 7668 9680
1669 3368 4573 5625 6800 7750 9776
1688 3542 4736 5701 6807 8136 9814
1692 3551 4773 5756 6841 8201 9844
1950 3592 5021 5822 6889 8236 9942
2056 3599 5040 5847 6928 8499
2188 3727 5042 5917 7003 8548
2274 3799 5155 5921 7033 8627
2285 4113 5225 5929 7095 8693
2322 4123 5328 6005 7244 8779

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 824487
2nd Prize Rs.7000/- 76861
3rd Prize Rs.3500/-
15650 19434 19708 26923 63633
72883 76189 83737 91989 98865
4th Prize Rs.200/-
1237 1560 1783 2622 5362 6423 7029
7540 8074 8547
5th Prize Rs.100/-
0080 1028 2434 6906 7048 7356 7489
8966 9185 9842
6th Prize Rs.50/-
0059 1217 2510 3602 5706 7553 8598
0133 1250 2578 3893 6059 7562 8690
0189 1418 2582 4067 6094 7936 8814
0343 1436 2614 4201 6223 7946 8971
0422 1461 2735 4249 6334 7957 9096
0531 1525 2855 4452 6410 7990 9134
0575 1534 3028 4566 6434 8128 9183
0666 1569 3035 4743 6588 8134 9294
0680 1618 3073 4789 6806 8215 9303
0837 1730 3079 4814 6907 8329 9620
0875 1930 3094 4824 6940 8375
0876 1938 3189 4999 6970 8390
1118 2365 3229 5418 6997 8464
1130 2457 3365 5584 7238 8510
1158 2509 3559 5691 7303 8588

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 324504
2nd Prize Rs.7000/- 37568
3rd Prize Rs.3500/-
10372 36647 38533 46113 53494
55453 58171 72180 80495 88998
4th Prize Rs.200/-
0139 0343 0392 1310 3636 6503 6968
7708 7942 9693
5th Prize Rs.100/-
0404 1005 1543 3888 6387 6939 6977
6978 7935 9955
6th Prize Rs.50/-
0024 1084 2853 4181 5202 6894 9287
0184 1085 2943 4185 5217 7226 9338
0374 1107 3112 4307 5366 7266 9417
0428 1467 3117 4414 5391 7542 9434
0437 1546 3252 4463 5939 7665 9494
0520 1684 3297 4480 5959 7975 9670
0780 1693 3312 4502 6075 7976 9692
0820 1845 3446 4576 6134 8035 9700
0830 2038 3514 4660 6215 8088 9905
0845 2232 3517 4793 6372 8484 9953
0889 2246 3571 4827 6474 8676
0935 2265 3606 4846 6525 8791
0939 2271 3638 5001 6606 8923
0960 2663 3787 5084 6803 8940
1026 2694 4120 5153 6887 9053

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 245313
2nd Prize Rs.7000/- 53931
3rd Prize Rs.3500/-
23553 23895 31037 42675 47992
52171 66969 68636 78819 90327
4th Prize Rs.200/-
2694 2773 2869 4269 5109 5866 6114
6365 8285 8315
5th Prize Rs.100/-
0363 1215 1929 2971 3251 6517 7557
7756 7856 7872
6th Prize Rs.50/-
0022 1821 2915 4763 6245 7472 8980
0365 2022 3133 4812 6271 7498 9077
0423 2024 3323 5012 6650 7532 9136
0432 2287 3623 5036 6656 7544 9477
0686 2290 3633 5128 6738 7634 9624
0738 2324 3659 5160 6740 7770 9678
0753 2503 3752 5381 6942 7819 9699
0763 2544 3757 5413 7034 7910 9787
0772 2634 3902 5417 7129 8141 9793
1119 2796 3914 5646 7251 8473 9949
1220 2810 3935 5771 7272 8646
1296 2813 3969 5885 7284 8785
1384 2833 4052 5893 7298 8868
1494 2888 4500 5970 7337 8904
1622 2894 4640 6037 7411 8936

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 657628
2nd Prize Rs.7000/- 24761
3rd Prize Rs.3500/-
13379 13940 35613 46296 57131
68266 79528 81312 81902 92702
4th Prize Rs.200/-
0031 0316 1489 3336 5239 5494 5662
6287 7322 7605
5th Prize Rs.100/-
0291 2916 3124 3196 3321 3765 4228
4323 4632 6457
6th Prize Rs.50/-
0036 1592 3315 4433 5552 7380 8852
0387 1871 3474 4504 5746 7591 8874
0474 1881 3485 4538 5850 7644 8955
0498 2051 3546 4610 5851 7699 9145
0653 2126 3562 4664 5876 8118 9153
0739 2147 3615 4748 6067 8131 9176
0757 2161 3731 5028 6185 8148 9308
0790 2211 3795 5048 6222 8298 9650
0907 2244 3907 5092 6484 8412 9674
1081 2514 3937 5103 6554 8417 9703
1288 2663 3938 5108 6629 8428
1290 2851 4015 5339 6631 8430
1394 2885 4075 5380 6753 8540
1424 3046 4177 5415 6771 8800
1570 3092 4295 5420 7222 8839

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 745209
2nd Prize Rs.7000/- 45954
3rd Prize Rs.3500/-
12346 12946 23451 34635 45851
56328 67606 78838 89529 91228
4th Prize Rs.200/-
1118 3122 4693 4797 5895 6341 6347
8531 8885 9018
5th Prize Rs.100/-
0142 0864 1412 1699 3585 5056 7949
8057 8264 9924
6th Prize Rs.50/-
0032 1564 3173 4209 6108 7273 8689
0079 1628 3242 4376 6239 7342 8750
0110 1678 3306 4539 6583 7441 8959
0173 1714 3343 4540 6748 7581 9042
0221 1715 3348 4702 6764 7625 9173
0707 1775 3385 4807 6786 7799 9185
0738 1936 3413 4955 6801 7835 9374
0808 2010 3465 5149 6835 7979 9684
0991 2155 3487 5182 6995 8069 9875
1145 2330 3555 5262 7060 8101 9912
1314 2515 3717 5336 7146 8250
1322 2574 3870 5743 7150 8328
1328 3043 3920 5752 7219 8360
1464 3048 4049 5934 7266 8442
1493 3141 4199 6006 7272 8673

# చెత్తపై పన్ను వేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం

>> వచ్చాక ఇసుక ధరలు తగ్గిస్తామని అన్నారు. జగన్‌రెడ్డి కటింగ్, ఫిటింగ్ మాస్టర్. బ్లూ బటన్‌తో రూ.10లు ఇచ్చి రెడ్ బటన్‌తో వంద నొక్కేస్తున్నారని అన్నారు. కరెంట్ చార్జీలు 9సార్లు పెంచారని, బస్ చార్జీలు 3సార్లు పెంచారు. చెత్తపైనా పన్ను వేశారు. రేపు పీల్చే గాలిపైనా పన్ను వేస్తారు. ఏపీకి సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీఆర్. కేజీ రూ.2లకే బియ్యం అందించారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని తెలిపారు. చంద్రబాబు ఉచితంగా దీపం కనెక్షన్లు ఇచ్చారని, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారని, చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్లు, పెళ్లికానుక, విదేశీ విద్య వంటి వంద కార్యక్రమాలు తీసుకు వచ్చారని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని అప్పటి వరకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మంది పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఏడాదికి 15వేలు ఇస్తామని, రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ మూడు రాజధానులతో మూడు ముక్కలాట ఆడుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. కనీసం ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, ఉద్దానంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మేం ఏం అభివృద్ధి చేశామో వైట్ పేపర్ రిలీజ్ చేస్తాం. మీరు రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? టైం, డేట్ చెప్పండి బహిరంగంగా చర్చకు సిద్ధం అన్నారు. మేం ఎమ్మెల్యేగా ఉంటేనే ఇన్ని చేశాం. మరి మంత్రి ఉంటే నియోజకవర్గ రూపురేఖలు మారాలి కదా కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. సూపర్ సిక్స్ కిట్లును క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి. వైకాపాకు వాలంటీర్లు ఉంటే టీడీపీకి 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో పవన్ వస్తున్నప్పుడు రాష్ట్రానికి కూడా రానివ్వలేదు. బోర్డర్‌లో 3 గంటలు సేపు నిలిపి వేస్తే అక్కడే పడుకున్నారు. ఫ్లైట్‌కు పర్మిషన్ కూడా ఇవ్వలేదు. టీడీపీ-జనసేన మధ్య చిచ్చు పెట్టడానికి వైకాపా పేటిఎం బ్యాచ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సైకో పోవాలి, టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలని అన్నారు.

**నరసన్నపేటలో...:** సీఎం జగన్ పనైపోయిందని వైకాపా ఎమ్మెల్యే అంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా నరసన్నపేట బహిరంగ సభలో సోమవారం నారా లోకేష్ శంఖారావం పూరించారు. ఆద్యంతం తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం నింపే రీతిలో ప్రసంగాన్ని కొనసాగించారు. రాష్ట్రంలో 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకు వస్తామన్న జగన్ 31 మంది ఎంపీలు ఉన్నా ఏం చేశారని, తనపై ఉన్న కేసుల మాఫీ కోసం కేంద్రం ముందు మెడలు వంచారని ఆరోపించారు. జగన్‌రెడ్డికి వైకాపా ఎంపీలే ముఖం చాటేస్తున్నారన్నారు. జగన్ ఢిల్లీ వెళితే 31 మందిలో ఆరుగురు మాత్రమే ఆయన వెంట వెళ్లారని, వారంతా బైబై జగన్ అని చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఉద్యోగులను మాయ చేసి జిపిఎస్ తెచ్చిన ఘనుడు జగన్ అని అందుకు ఉద్యోగులు కూడా బైబై జగన్ అంటున్నారన్నారు. జగన్ తాగేది ప్రజల రక్తమని, మద్యం క్వార్టర్ బాటిల్‌పై రూ.25లు జెట్యాక్స్ కట్టించుకుంటున్నారని, ఇది నేరుగా జగన్ జేబులోకి వెళ్తుందని నారా లోకేష్ విమర్శించారు. మద్యం ద్వారా ఏడాదికి 9వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో 45 వేల కోట్లు మింగేసిన ఘనుడు జగనేనన్నారు. అవకాశమిస్తే గాలిపైన కూడా పన్ను వేసేవ్యక్తి జగన్‌రెడ్డి అని లోకేష్ విమర్శించారు. తాను 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నానని, రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమే అన్నారు.

**ఆముదాలవలసలో...:** ప్రజలను దోపిడీచేయడమే పాలనగా మార్చుకున్న జగన్ సర్కారు గద్దె దిగడం ఖాయమని, ఈ విషయాన్ని వైకాపా ఎమ్మెల్యే చెబుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. సోమవారం ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు కూన రవికుమార్ అధ్యక్షతన జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ మద్య నిషేదం అమలు చేస్తామని చెప్పిన పెద్ద మనిషి ఇప్పుడు ప్రతి క్వార్టర్‌పై రూ.25 జె ట్యాక్స్ వసూలు చేసి తన జేబులో వేసుకుంటున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్, డ్రిప్ ఇరిగేషన్, చంద్రన్న బీమా వంటి వంద సంక్షేమ కార్యక్రమాలను జగన్‌రెడ్డి రద్దు చేశారని విమర్శించారు.

## మళ్లీ ఆసుపత్రిలో చేరిన అమెరికా రక్షణ మంత్రి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** కొద్దినెలల క్రితం ప్రొస్టేట్ కేన్సర్ బారినపడిన అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ మరోసారి ఆసుపత్రిలో చేరారు. అత్యవసర ఆరోగ్య సమస్యతో ఆదివారం వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ సెంటర్‌లో చేరారని పెంటగాన్ ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో తన రక్షణ శాఖ బాధ్యతలను ఆయన డిప్యూటీ మంత్రి కాథ్లీన్ హిక్స్‌కు బదలీ చేశారు. ఇటీవల కాలంలో ఆస్టిన్ తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రొస్టేట్ కేన్సర్ బారినపడిన ఆయనకు సర్జరీ జరిగింది. అనంతరం తీవ్ర నొప్పితో జనవరి ఒకటిన మరోసారి వైద్యులను సంప్రదించారు. జనవరి 15 వరకు ఆసుపత్రిలోనే ఉన్నారు. కొద్దిరోజులు ఇంటినుంచే బాధ్యతు నిర్వర్తించిన ఆయన జనవరి 29న పెంటగాన్‌కు వచ్చారు. తాజాగా బ్లాడర్ సమస్య ఎదురైంది. ఇదిలా ఉండగా, ఆస్టిన్ తన అనారోగ్యంపై గోప్యత పాటించడం, రాజకీయంగా తీవ్రవిమర్శలకు దారితీసింది. ఈ వ్యవహారంపై సమీక్ష జరపాలని రక్షణ విభాగం ఆదేశించింది. ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు తప్పకుండా అధ్యక్షుడికి సమాచారం ఇవ్వాలని అందరు మంత్రులకు వైట్‌హౌస్ ఆదేశాలు జారీచేసినట్లు వార్తలు వచ్చాయి. తన ఆరోగ్య పరిస్థితిపై గోప్యత పాటించాలని తాను సిబ్బందికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆస్టిన్ వెల్లడించిన విషయం విదితమే. ఆ గోప్యతపై బైడెన్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దానిపై మీడియాతో మాట్లాడుతూ రక్షణ మంత్రి క్షమాపణలు తెలియచేశారు. ఈ వ్యవహారంపై ఫిబ్రవరి 29న ఆయన కాంగ్రెస్ విచారణను ఎదుర్కోనున్నారు

## వారం - వర్జ్యం

తేది:13-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
చవితి మ.2.42,ఉత్తరాభాద్ర మ.12.34
వ.రా.11.38-1.07,దు.ఉ.9.02-9.48
2) రా.10.53-11.39 ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. పాత బాకీలు వసూలవుతాయి.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం:** ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. నూతన పరిచయాలు కలుగుతాయి.

**కన్య:** సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**తుల:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృశ్చికం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త.

**కుంభం:** అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలుగుతాయి.

**మీనం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. వస్తు, వస్త్రా కొనుగోలు. రుణాలు చాలావరకు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో. హైదరాబాద్

వాసవి
గత వారం గణాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ f : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 13 పేజీలు: 10+4 వెల: 6.50

మనీష్ సిసోడియాకు మూడు రోజుల బెయిల్

5లో

కర్పూరీ ఠాకూర్ కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ






సోమవారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న విద్యామంత్రి బొత్స సత్యనారాయణ

# 6,100 పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్

## విడుదల చేసిన మంత్రి బొత్స

## మార్చి 15 నుంచి ఆన్‌లైన్‌లో పరీక్షలు

## ఏప్రిల్ 15న ఫలితాలు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది.6,100 పోస్టులతో కూడిన నోటిపికేషన్‌ను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం విడుదల చేసారు. ఎస్జీటీలు 2,280,స్కూల్ అసిస్టెంట్లు 2,299,టీజీటీలు 1264,పీజీటీలు 215,ప్రిన్సిపల్ పోస్టులు 42 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది.నేటి నుంచి ఫిబ్రవరి 21 వరకు ఫీజు చెల్లింపునకు గడువు ఇచ్చారు.ఫిబ్రవరి22 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నారు. మార్చి 5 >>2

# సంక్షేమ హాస్టళ్లలో ఆధునిక వసతులు

**విజయవాడ,ఫిబ్రవరి12.ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ హాస్టళ్లు,ఆశ్రమ పాఠశాలల్లో ఆధునిక వసతులను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.ఇప్పటికే ఇందుకు సంబంధించిన కార్యచరణ తుది దశకు చేరుకుందన్నారు.ఆధునిక భవన వసతి, ఆరోగ్యకరమైన వాతావరణం,పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించే మెనూ హాస్టళ్ళలో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. కార్పోరేట్ సెక్టారుల్లో కన్పించని వాతావరణం మన ప్రభుత్వ హాస్టళ్ళ ఉంటుందన్నారు.ప్రతి అంశంలోను దూరదృష్టితో వసతి గృహాలను తీర్చిదిద్దామన్నారు.విద్యార్దులకు గతంలో ప్రభుత్వ హాస్టల్ జీవితమంటే భయపడే పరిస్థితి అప్పటి ప్రభుత్వం కల్పించిందన్నారు.ఇప్పుడు హాస్టళ్ళలో ఇది మా వసతిగృహం,ఇక్కడ మాకు మంచి పోషణతో పాటు,ఆధునిక విజ్ఞానం లభిస్తుందనే భావన విద్యార్దుల్లో ఉందన్నారు.ఆ విధంగా తమ ప్రభుత్వం ఈ 57 నెలల కాలంలో చర్యలు తీసుకుందన్నారు.క్షేత్రస్దాయి నుంచి జిల్లా కలెక్టరు వరకు హాస్టల్స్‌పై పర్యవేక్షణ చేస్తారన్నారు. విద్యార్దులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటారని వివరించారు.నిర్దిష్ట కాలవ్యవధిని అనుసరించి సంక్షేమ హాస్టల్ విద్యార్దిని,విద్యార్దులకు ఆరోగ్య పరీక్షలు,తరచు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు,ఆరోగ్య కార్యకర్తలు హాస్టల్స్‌ను దర్శించే విధంగా చర్యలు.అందుబాటులో అవసరమైన మందులు ఉంచుతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించారు.ఈ అంశంలో చేపట్టిన పనులన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళ కీలకంగాను,వివిధ అభివృద్ది కార్యక్ర మాల అబివృద్దిని గురించి ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్ళను అభివృద్ధి చేయాలనుకుంటుంది. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితులను విద్యా, సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేసారు. ఆయా హాస్టల్స్ పరిస్దితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారులను ఆదేశించారు.రాష్టంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్ధులున్నారని అధికారుల నివేదికలను అనుసరించిన సమాచారం. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను ఆధునీకరిస్తున్నారు.వీటన్నింటిని డిజిలైటేషన్, కంప్యూటర్లు సదుపాయం కల్పిస్తున్నారు.సంక్షేమ వసతి గృహాలు కొత్తరూపం కల్పించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అన్ని విధాలు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికబద్ధంగా ప్రణాళికాయుతంగా కార్యచరణ చేపడుతుంది. ఆధునీకమైన రీతిలో సంక్షేమ హాస్టళ్ళ గదుల్లో సదుపాయాలు,టాయిలెట్‌ల సౌకర్యం అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు.ఈ సదుపాయాలతో పాటుగా హాస్టళ్ళలో డిజిలైటేషన్,విద్యార్దులకు ఉపకరించే రీతిలో కంప్యూటర్లు ఏర్పాటు చేసే దిశలో ఆలోచన చేస్తుంది. సమాచార,ప్రజాసంబంధ వ్యవహారాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్టంలో వసతి గృహాల్లో అన్ని మెరుగైన పరిస్దితులుండాలనే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది,ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్దితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్ళలో మార్పులు వేగవంతంగా జరిగాయన్నారు. సీఎం జగన్ వ్యాఖ్యానించారు.విద్యవ్యవస్దలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాందిపలికిందన్నారు.అనేక విధాలుగా >>2



## అధ్యయనానికి ప్రత్యేక సదుపాయం, అంతర్జాలం ఏర్పాట్లు

## పౌష్టికాహారం, ఆరోగ్యరక్షణ చర్యలు

## క్షేత్రస్థాయి నుంచి కలెక్టర్ దాకా పర్యవేక్షణ: సీఎం జగన్



## మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌చవాన్ కాంగ్రెస్‌కు రాజీనామా

**ముంబయి, ఫిబ్రవరి 12:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ పార్టీప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ చీఫ్ నానా పటోల్‌కు పంపించారు. తాను రాజీనామా చేస్తున్నట్లు ఏకవాక్యంతో లేఖను పంపించారు. ఆయన బిజెపితో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆయనకు బిజెపి రాజ్యసభ సీటును ఆఫర్ చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా చవాన్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌కు రాజీనామా చేసానని, ఏపార్టీలో చేరాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. మరో రెండుమూడు రోజుల్లో నిర్ణయం >>2

# కుల గణన ప్రాతిపదికగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాతినిధ్యం

## స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం సుముఖం: రాజ్యసభ సభ్యుడు విజయసాయి



సోమవారం మంగళగిరిలో చేనేతబజార్‌భవనం ప్రారంభోత్సవసభలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

**మంగళగిరి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** కుల గణన ప్రాతిపదికగా ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి లక్ష్యం అని అందుకు కుల గణన కార్యక్రమాన్ని చేపట్టారని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు.మంగళగిరి నగరంలోని పాతబసాండ్ సెంటర్లో ఐదు కోట్ల 50లక్షల రూపాయల వ్యయంతో ప్రగఢ కోటయ్య వైఎస్సార్ చేనేత బజార్ పేరిట నిర్మించిన భవనాన్ని సోమవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు మంగళగిరి తాడేపల్లి నగర పాలకసంస్థ కమిషనర్ నిర్మల్‌కుమార్ అధ్యక్షత వహించారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ 1956 నుంచి 1972వరకు బీసీలకు ఎక్కడా ప్రాధాన్యత లేదన్నారు. 1972లో కొంతవరకు బీసీలకు ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బీసీ,ఎసీ లను పోటీకి పెట్టి గెలిపించాలని తెలిపారు. ఉదాహరణకు మల్కాజ్‌గిరిలో సర్వే సత్యనారాయణ అనే ఎస్సీ అభ్యర్ధిని పెట్టి గెలిపించుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి కుమార్డు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కర్నూలు, అనంతపు రం, రాజమండ్రిల్లో బీసిలను నిలబెట్టి గెలిపించుకున్నారని పేర్కొన్నారు.ప్రధానంగా వైఎస్ జగన్మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన కార్యక్రమం నిర్వహించడానికి వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడమే లక్ష్యమని చెప్పారు.మంగళగిరి నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.సమస్యలు ఏమైనా ఉంటే గంజి చిరంజీవి,కాండ్రు కమల,మురుగుడు హణుమంత రావుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. మేమంతా మీ వెంటే ఉంటామని తెలిపారు.

**కాంట్రాక్టర్లకు బకాయిలు విడుదల చేశాం:** మంగళగిరి నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు తమకు రూ.35కోట్లు బకాయిలు రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వినతిపత్రం అందజేశారని తక్షణమే స్పందించిన ఆయన బకాయిల మంజూరుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిరంజీవికి >>2



సోమవారం జరిగిన శంఖారావం సభలో నారా లోకేష్ తదితర నేతలు

# చెత్తపై పన్ను వేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం

## మళ్లీ వస్తే పీల్చే గాలిపై కూడా పన్ను వేస్తుంది..

## ఇక్కడి జనం సిక్కోలు సింహాల్లా ఉన్నారు

## 'శంఖారావం'సభల్లో నారా లోకేష్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర అంటే విప్లవం, తాడేపల్లి కొంప బద్దలయ్యే రోజు దగ్గర్లోనే ఉంది. సిక్కోలు సింహాల్లా ఇక్కడ జనం కనిపిస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. అరసవిల్లి, సూర్యదేవాలయం ఉన్న పుణ్యభూమి ఈ శ్రీకాకుళం భూమి. ఇంత పవిత్రమైన భూమిపై ఇక్కడ నేను మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. వివేకానంద హత్య కేసులో వైఎస్ అవినాష్ నిందితుడిగా ఉన్నాడు. రేపో మాపో జగన్‌పేరు కూడా చార్జిషీ టులోకి రాబోతుంది. రెండు నెలలు ఓపిక పట్టండి, టీడీపీ జనసేన ప్రభుత్వం >>2

# రాజ్యసభకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:**రాజ్యసభకు త్వరలో జరుగనున్న ఎన్నికలకు సంబంధించి ఏపీ అసెంబ్లీ నుంచి వైకాంగ్రెస్ అభ్యర్దులుగా పోటీ చేస్తున్న గొల్లబాబురావు,వైవి సుబ్బారెడ్డి,మేడా రఘునాధరెడ్డిలు సోమవారం నామినేషన్లు దాఖలు చేసారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయుక్త కార్యదర్శి ఎం.విజయరాజు వద్ద వారి నామినేషన్లు దాఖలు చేసారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పీవీ సుబ్బారెడ్డి, ఉప కార్యదర్శి వనితా రాణి, అభ్యర్దుల తరుపున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి. ప్రభుత్వ చీఫ్‌విప్‌లు శ్రీకాం ముదునూరి ప్రసాదరాజు,గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మేడా మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముందు తాడేపల్లిలోని సీఎం మజిలీ కార్యాలయంలో ఆయనను ముగ్గురు వైకాంగ్రెస్ రాజ్యసభసభ్యులు ముఖ్యమంత్రిజగన్‌ను కలుసుకున్నారు.వారికి సీఎం జగన్ బిఫారాలను అందజేసారు.అనంతరం కార్యాలయ ప్రాంగణంలో వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ,ఎఎస్టీ,బీసీ,మైనార్టీలకు వైఎస్సార్సీపీలో అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు.రాజ్యసబ ఎన్నికల్లో సీఎం జగన్ సామాజిక న్యాయం చేసారన్నారు.గతంలో బీసీలకు నలుగురికి రాజ్యసభకు అవకాశం కల్పించారన్నారు. తాజాగా ఎస్సీ వర్గానికి చెందిన గొల్లబాబురావుకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు.శాసనసభలో అత్యధిక బలం తమకే ఉందన్నారు.తమ పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్దులం విజయం సాధిస్తామని తెలిపారు. సీఎం జగన్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారన్నారు.మళ్ళీ వైఎస్ జగన్‌ను గెలిపిస్తారన్నారు. మరో అభ్యర్ది రఘునాధరెడ్డి సీఎం జగన్ ఎంతో నమ్మకంతో తనకు రాజ్యసభ అభ్యర్దిగా అవకాశం కల్పించారన్నారు. సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తారన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేస్తామన్నారు. ఇంకో అభ్యర్ది గొల్లబాబురావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఒక నూతన అధ్యాయం సీఎం జగన్ లిఖించారన్నారు.వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ విజయం తధ్యమన్నారు.మూడు స్దానాలుకూడా మేము గెలుస్తామన్నారు.చంద్ర >>2

# పరిస్థితి అదుపులోనే ఉంది




సోమవారం గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రజనీ

## గుంటూరు జిల్లాలో అస్వస్థతలకు కారణాలు అన్వేషిస్తున్నాం

## మంచి నీటి సరఫరాపై పూర్తిస్థాయి నిఘా

## వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని

**అమరావతి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లాలో వాంతులు, విరోచనాలు లక్షణాలతో అనారోగ్యానికి గురైన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజనీ తెలిపారు. గుంటూరు నగరంలో వాంతులు, విరోచనాలు లక్షణాలత అస్వస్థత కేసులు నమోదవుతున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని విసి హాలులో మంత్రి రజనీ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ నివాస్, ఎపివీవీపీ కమిషనర్ వెంకటేశ్వర్లు, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు మునిసిపల్ కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి రజనీ మాట్లాడారు. అనారోగ్య సమస్యలకు గల కారణాలపై ఒక స్పష్టత రావాలని అన్నారు. నివేదికలు త్వరగా వచ్చేలా చూడాలన్నారు. మంచి నీటి సమస్యల అయి ఉండొచ్చని భావిస్తున్న నేపథ్యంలో ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించాలని సూచించారు. ఏ ప్రాంతానికి ఎన్ని ట్యాంకర్ల నీరు అవసరం అవుతుంది? నివేదికను తయారుచేసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఆర్వో నీటిని మంచి నీటి కోసం పంపాలని, నివేదికలు తయారుచేయాలని కోరారు. వైద్యసిబ్బందిని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు. 21గంటలూ అన్ని ఆసుపత్రులు పనిచేయాలని ఆదేశించారు. ఐవీఫ్లూయిడ్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా సిద్ధంచేసుకోవాలని సూచించారు. పరిస్థితి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి సర్వేపకడ్బందీగా జరిగేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎంటి కృష్ణ >>2

## వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలపై చర్యలు?

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ రెబల్ ఎంఎల్ఎలపై శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఈ నెల13,14 తేదిలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అసెంబ్లీ వర్గాల సమాచారం. ఎంఎల్‌సీ ఎన్నికల్లో స్పీకరు వైకాంగ్రెస్ పార్టీ విప్‌పై తిరుగుబాటు చేసిన ఎంఎల్‌ఏ ఆనం రామనారాయణరెడ్డి ,మేకపాటి, కోటంరెడ్డి, ఉండవలి శ్రీదేవిపై ఆ పార్టీ చీఫ్‌విప్ అనర్హత వేటు వేయాలని చీఫ్ విప్ ప్రసాదరాజు ఫిర్యాదు మేరకు వారిని స్పీకరు తమ్మినేని సంజాయిషీ ఇవ్వాలని పిలిపించారు.వారు నాలుగువారాలకుపైగా గడువు కోరారు. ఇందుకు స్పీకరు తమ్మినేని అనుమతించకపోవడంతో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు వారికి ప్రతికూల ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో వారికి ఫిబ్రవరి5లోపు వివరణ,ఈ నెల 8న విచారణకు రమ్మని నోటీసులు ఇచ్చారు.వారికి మరో గడువు ఇచ్చినా విచారణకు రాలేమని స్పీకరుకు లేఖ పంపారు. ఈ క్రమంలో వారిపై అనర్హత వేటు తీసుకునే అవకాశం ఉంది.

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# ప్రజారోగ్యాన్ని పీల్చుతున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశ ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. ఇన్నేళ్లు గడిచిపోయినా అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై దాడుల పరంపరం కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. కొత్త మందులు, చికిత్సలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్నమొన్నటి వరకు ప్రపంచాన్ని చిగురుటాకులా వణికించిన కరోనా రక్కసి శాంతించినా అప్పుడు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కోలుకోలేకపోతున్నారు. కిడ్నీ సమస్యలు పెరిగిపోయాయి. డయాలసిస్ కేంద్రాలు ఎన్ని పెట్టినా సరిపోవడం లేదు. ఇక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీ ఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ,ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలు ఉన్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలియందికాదు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన సమయమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజులో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టి కాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటించేవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యం అదుపు తప్పి పోతున్నదని చెప్పొచ్చు. మొన్న ఢిల్లీలో వాయుకాలుష్యం తారాస్థాయికి చేరుకోవడంతో పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఢిల్లీలో చలికాలం వాయుకాలుష్యం చుట్టుముట్టడం ఆ పౌరులను ఉక్కిరిబిక్కిరి చేయడం ఇది మొదటిసారి కాదు. చివరిసారి కూడా కాకపోవచ్చు. ఒక్క ఢిల్లీయే కాదు భారతదేశంలోని అనేక నగరాలు, పట్టణాలు వాయు కాలుష్యంతో అతలా కుతలం అవుతున్నాయి. వాయుకాలుష్యాన్ని తగ్గించేందు కు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. మరొక పక్క వాహన కాలుష్యం దీనికి తోడవుతున్నది. అన్నింటి కంటే మించి కేన్సర్‌వ్యాధి మానవాళిపై పంజావిసరడం ఆందోళన కలిగిస్తున్నది. దీని బారినపడి లక్షలాది మంది ఆర్థికంగా చితికిపోతుంటే, మరికొందరు సకాలంలో సరైన వైద్యం అందక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దేశంలో 2022లో పధ్నాలుగు లక్షల అరవై వేలకుపైగా కేన్సర్ కేసులు నమోదు కాగా, అది మరో మూడేళ్ల నాటికి పదిహేను లక్షల డెబ్భైవేల వరకు పెరగవచ్చునని భారత వైద్యపరిశోధన మండలి, జాతీయ కేన్సర్‌నమోదు కార్యక్రమం నివేదిక వెల్లడించింది. ఈ ముప్పు నుంచి ప్రజలను కాపాడేందుకు జాతీయ ఆరోగ్య కమిషన్ కింద పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం వెల్లడించింది. యాభైయేళ్ల వయసు రాకముందే మహిళలు, పురుషులు రకరకాల కేన్సర్ల బారిన పడుతుండడానికి వారి జీవనశైలి సంబంధిత అలవాట్లు ప్రధాన కారణమని పరిశోధకులు, వైద్యనిపుణులు విశ్లేషిస్తున్నారు. అలవాట్లను, జీవనశైలిని మార్పు చేసుకోవడం ద్వారా కేన్సర్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మరొకపక్క పెరుగుతున్న ధూమపానం కూడా ఈ కేన్సర్‌ను పెంచేందుకుతనవంతు కృషి చేస్తున్నది. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, గొంతు, స్వరపేటిక కేన్సర్ల నుండి తప్పించుకోవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే ప్రజల్లో దీనిపై అవగాహన పెంచేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదనే చెప్పొచ్చు. మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం పెద్దలకు తెలియంది కాదు. ప్రజాసంక్షేమమే తమలక్ష్యమని చెప్పుకునే పాలకపెద్దలు ఈప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి ధనార్జన చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. ఇవే కాదు కల్తీకూడా ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. పాలకులు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. పెరుగుతున్న అవరాలకు అనుగుణంగా ఆస్పత్రులను, సిబ్బందిని పెంచి కనీస వైద్యసదుపాయం అందించాల్సిన అవసరం ఉంది.

> ధైర్యం అన్నదే అసలయిన సంపద. ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.



జేమ్స్ చెర్రీ

> నిశ్చయించుకున్న పనికి నీళ్లు నమలడం కార్యవాది లక్షణం కాదు.



రోజర్

# ప్రజావాక్కు



## చట్టబద్ధత కల్పించాలి

**హరిత విప్లవ** పితామహుడుఎంఎస్ స్వామినాథన్ భారత దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగాప్రకటించడం బాధాకరం. రైతుల కోసం వ్యవసాయరంగంలో అనేక పరిశోధనలు చేసి అధికదిగుబడులు వచ్చేవిధంగా అహర్నిశలు కష్టపడి ఎన్నో సేవలను అన్నదాతలకు అందించాడు. వ్యవసాయ రంగానికిఆయనచేసిన సిఫారసులను,సూచనలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేయడంలేదు. రైతులు పంటలు సాగు చేయడానికి వేసే విత్తనాల దగ్గర్నుంచి మొదలు కూలీలఖర్చు, ఎరువుల ధరలుప్రతియేడూ పెరుగుతున్నాయే కానీ తగ్గడం లేదు. దీనికితోడు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గుర్తింపుకోసం, అవార్డుల కోసం కాకుండా దేశ ప్రజల శ్రేయస్సు కోసం పని చేసిన వారికి పురస్కారాలు ప్రకటించిప్రభుత్వాలు చప్పట్లుకొట్టి చేతులు దులుపుకోకుండావారిఆశయాలు అమలుకుకృషి చేయాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## నిరుద్యోగుల వెతలు తీర్చాలి

**డిఎస్సీ** అంటే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిషన్. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రిక్రూట్మెంట్‌లు, కాంట్రాక్టు పద్ధతిలో, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తూ ఉన్నాయి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా లక్షల్లో విలేజ్, వార్డ్ సెక్రటరీ పోస్టులను ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. డిఎస్సీ అంటే కేవలం టీచర్లు రిక్రూట్మెంట్ అనుకునే భ్రమలో నిరుద్యోగులు ఉండడం చాలాశోచనీయం. ఆరువేల టీచర్ల పోస్టులకు దాదాపు మూడు లక్షల మంది పోటీపడడం చాలా ఆశ్చర్యాన్ని కలుగచేస్తూ ఉన్నది. ప్రభుత్వం టీచర్ పోస్టులు అంటే అంత క్రేజ్ మరి ఎందుకో అర్థంకావడం లేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## గోహింస మహాపాపం

**గోమాత** దైవ స్వరూపం. ఉదయాన్నే గోదర్శనం మిక్కిలి శుభప్రదమైనది. అందువలన పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నేగోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూ మాత లాగా ఆవు కూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలుఇవ్వడం మానదు. గోమా త విలువను గ్రహించిన వారెవ్వరూ దానిని హింసించరు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

## ఐఐటి విద్యార్థుల దాతృత్వం

ఐఐటి మద్రాస్ పూర్వ విద్యార్థులు అర్హులైన బిటెక్ విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందచేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయం. ఐఐటి మద్రాస్‌లో బిటెక్ చదువుతూ తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఉన్న పేద విద్యార్థులకు అక్కడి పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ భాగస్వాములు ఆర్థిక సాయం అందచేసి ఆదుకుంటున్నారు. అన్ని రకాల కోర్సులలో చదువుతున్న ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు తల్లిదండ్రుల ఆదాయంతో సంబంధం లేకుండా ట్యూషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది. గత విద్యాసంవత్సరం 490 మంది విద్యార్థులకు రూ.3.26 కోట్లు, ఈ విద్యాసంవత్సరం 495 మంది విద్యార్థులకూ రూ.3.3 కోట్ల మేర ఈతరహా సాయం అందచేశారు. దీంతో విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకోవచ్చు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పివికి భారతరత్న ప్రకటించడంపై హర్షం

**దేశానికి** ప్రధానిగా ఎనలేని సేవలందించిన తెలుగు బిడ్డ తెలంగాణ బిడ్డ, దేశ చరిత్రను లిఖించిన రాజనీతిజ్ఞుడు అయిన పివి నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షం. పివిని గౌరవించుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకున్నట్లే. కానీ తారక రామారావు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వృద్ధాప్య పింఛన్, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించినది ఎన్టీఆర్ ఒక్కరే. రెండు రూపాయల కిలో బియ్యం అందించిన దాతకు తగిన గౌరవం లభించలేదు. అత్యున్నత పురస్కారానికి వారిని ఎంపిక చేయకపోవడం సరికాదు.

-బలుపాల సుధాకర్, పెబ్బేరు గ్రామం, వనపర్తిజిల్లా

## వ్యవసాయ ప్రణాళిక అవసరం

**తెలంగాణ** రాష్ట్రంలో వ్యవసాయ ప్రణాళిక అవసరం. పంటల వైవిధ్యత పాటించడం అవసరం. ఎందుకంటే తెలంగాణలో పెరిగిన నీటి వసతుల వల్ల సాగు విస్తీర్ణం పెరిగినా వరి మాత్రమే ఎక్కువగా సాగు అవుతుంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. లాభసాటి కూడాకాదు. దానికి తగిన మద్దతు ధర కూడా కల్పించవలసిన అవసరం ఉంది. అయితే రాష్ట్రాన్ని వివిధ జోన్స్‌గా విభజించి దానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేయడం అవసరం. ఘనపూర్ మండలాల్లో పొగాకు సాగు జరిగి రైతులకు లాభసాటిగా ఉన్నది. .

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విద్యారంగ హామీలను నెరవేర్చని బడ్జెట్!

**రాష్ట్రం ప్రగతిపదంలో నడవాలంటే విద్యారంగ అభివృద్ధి అవశ్యకం. అదేవిధంగా వైద్యం పేదలకు భారంగా మారుతున్నకాలంలో రాష్ట్ర బడ్జెట్లో ఎనిమిది శాతం నిధులు కేటాయించాలని వైద్యరంగ నిపుణులు చెబుతుండగా అందుకు విరుద్ధంగా గత యేడాదికన్నా 661కోట్లు తక్కువగా కేటాయించడం ఇబ్బందికరం. ప్రజారోగ్యాన్ని ప్రజావిద్యను బలోపేతం చేయడానికి తక్షణమే నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యవైద్యాన్ని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి రాష్ట్రబడ్జెట్లో విద్యకు 30శాతం, వైద్యానికి ఎనిమిదిశాతం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల ఉపాధి కల్పనకు సమగ్ర అభివృద్ధికి పక్కాప్రణాళిక రూపొందించి, హేతుబద్ధంగా అమలుచేసి అందరికి సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందించే భరోసాను కల్పించాలి.**



తండ సదానందం

విద్య సమాజ మార్పుకు, అభివృద్ధికి తోడ్పడుతుంది. విద్య శాస్త్రీయ, లౌకిక, మానవీయ ప్రజాస్వామ్య విద్య అయితే ఆర్థిక అసమానతలతోపాటు సమాజంలోని అన్ని రకాల అసమానతలను వర్గ, కుల, లింగ, ఆధిపత్యం తొలగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అంతటి కీలక రంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి బడ్జెట్ కేటాయింపులు చేయాలి. కానీ ప్రభుత్వాలు విద్యారంగానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించడం లేదు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో ఫిబ్రవరి 8న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగింది. దేశ ప్రగతికి దోహదపడే, అత్యంత కీలకమైన విద్యారంగానికి ప్రాధాన్యతనిచ్చి బడ్జెట్ కేటాయింపులు చేయాల్సిన అవసరం ఉంది. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టి విషయాన్ని విస్మరించి కేటాయింపులు చేయడం ఆశ్చర్యకరం. ముఖ్యంగా విద్యారంగంలో గతప్రభుత్వం పదేళ్లలో ఏఒక్కరోజూ కూడా విద్యారంగంపై సమీక్ష చేయకుండా అలక్ష్యం చేయడంతో విధ్వంసం కొనసాగింది. గతప్రభుత్వం విద్యకు సరైన నిధులు విధానపరంగా కేటాయించకుండా క్రమంగా తగ్గిస్తూ వచ్చింది. రాష్ట్ర బడ్జెట్లో 2014-15లో 10.8శాతం కేటాయింపులు జరగగా 2023-24లో 6.7శాతానికి పడిపోయింది. దీంతో నాణ్యమైన విద్యకొరవడింది. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కుంటుపడింది. ప్రభుత్వ విద్యపట్ల, ఉపాధ్యాయుల పట్ల ఏవ భావంతో నిరంకుశ వైఖరి ఉండటంవల్ల విద్యారంగంలో సమస్యలు పేరుకుపోయాయి. అటువంటి పరిస్థితుల్లో మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య అని మహాత్మా జ్యోతిబాపూలే చెప్పినట్లు విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన నూతన ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే పయనిస్తూ 2,75,891 కోట్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో కేవలం21,389 కోట్లు కేటాయించి 1.18 శాతం స్వల్పపెరుగుదలతో సరిపెట్టడంతో ఇచ్చినహామీలు తుంగలో తొక్కడమే అవుతుంది. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని సమాన విద్యను అందిస్తూ అంతరాలు లేనివిద్య ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అని పోరాడిన మహనీయులు చూపిన వెలుగులో ప్రయాణిస్తామని ఆదర్శాలు వల్లేవేస్తూ, అందుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం, గత పది యేళ్ల నుండి పాలకుల నిర్లక్ష్యవైఖరికి గురైన విద్యారంగం అభిమానులను ఉద్యోగులను నిరాశపరిచింది. ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్యవరకు గల అన్ని విద్యాసంస్థలలోబోధన బోధనేతర, పర్యవేక్షక సిబ్బంది ఖాళీలు ఇబ్బడిముబ్బడిగా ఉండటం, భౌతిక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతుండటం, కనీసం టాయిలెట్ వసతులు కూడా కరవవడం మూలంగా విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కావు. అరకొర వసతులతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదివే సంక్షేమ హాస్టళ్లలో మధ్యాహ్నభోజన పథకంలో యూనివర్సిటీలలో, ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన బాసర వంటి ఐఐటి సంస్థలలో కూడా, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించకపోవడంతో పలురకాల ఇబ్బందులతో వేలాదిమందివిద్యార్థులు ఆస్పత్రులపాలవడం, అనారోగ్య కారణాలతో దీర్ఘకాలిక వ్యాధుల పాలవడం బాధాకరం. ఇటువంటి ఇబ్బందులన్నీ నూతన ప్రభుత్వరాకతో తొలగిపోతాయని ఆశించిన వారికి ఆశాభంగమే కలిగింది. గతప్రభుత్వం హయాంలో విద్యాభివృద్ధికి అంతగా కృషి జరగకపోగా, అందులో పనిచేసే ఉద్యోగులను పాలక విధానాలు అనేక ఇబ్బందులకు గురిచేశాయి. 317 జీవో తీసుకురావడంతో ఉద్యోగుల స్థానికతకు పాతరవేసి వేలాది కుటుంబాలను విచ్ఛిన్నం చేయడం జరిగింది. దాదాపు 1,20,000 మందిపైగా ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టంను రద్దు చేసే అవకాశం ఉన్నా చేయకపోవడంవల్ల రిటైర్ అయి,



చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలను వీధిన పడవేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకు కామన్ సర్వీస్ రూల్స్ అమలుచేసి రెగ్యులర్‌గా బదలీలు పదోన్నతులు చేపట్టకపోవడం మూలంగా, నియామకం పొందినకాలం నుండి రిటైర్ అయ్యేనాటికి కూడా పదోన్నతి పొందకుండా వేలాదిమంది ఉపాధ్యాయులు రిటైర్అయ్యారు. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, సెరెండర్లి లీవ్, మెడికల్ రియింబర్స్‌మెంట్, టిఎస్‌జిఎల్ఐ లోన్లు, రిటైర్ అయిన తర్వాత రావాల్సిన బెనిఫిట్స్, కరవుభత్యం, పిఆర్సీ ఏరియర్స్ లాంటి చెల్లింపులన్నీ సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం మూలంగా ఆర్థికఇబ్బందులకు గురై మానసిక ఆందోళనలతో పనిచేస్తున్న దుస్థితి నెలకొంది. కాంట్రాక్టు పదమే ఉండొద్దని ఆ పద్ధతిని పూర్తిగా ఎత్తివేస్తామని ప్రగల్బాలు పలికిన గత ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించి కనీస వేతనం అమలు చేయకుండా, వాటిని కూడా నెలవారీగా అందించకుండా వేతనాల కోసం రోడ్డెక్కిన విధానాన్నిగల పది సంవత్సరాలుగా చవిచూస్తున్నాం. సకాలంలో వేతనాలు చెల్లించడానికి నూతన ప్రభుత్వం ప్రయత్నిస్తుండటం, ప్రజలు ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం, పేదల ఇంటి నిర్మాణం కోసం మేనిఫెస్టోలో చెప్పినవిధంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నవిధానం ఆహ్వానించదగ్గదే అయినా ప్రభుత్వం ఏర్పడి రెండునెలలు పూర్తికావస్తున్నా విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయులు సంక్షేమానికి ఎటువంటి సమీక్ష జరపకపోవడం మూలంగా, నూతన బడ్జెట్లో ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేయకపోవడం మూలంగా ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన తలెత్తుతుంది. గురుకుల పాఠశాలలు సరైన సిబ్బంది లేకుండా, వసతులు సమకూర్చకుండా ప్రైవేట్ అద్దె బిల్డింగ్లలో నాగమేఘాల మీద దాదాపు వెయ్యి గురుకుల పాఠశాలలు ప్రారంభించామనిగొప్పలు చెప్పుకున్న క్షేత్రస్థాయిలో పడేఇబ్బందులు నివారించడంలో విఫలం చెందింది. లక్షలాదిమంది చదివే ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నం చేయకుండా కొద్దిమందికే ప్రయోజనం చేకూర్చే గురుకుల పాఠశాలలను ఏర్పరిచినట్టే నూతనప్రభుత్వం కూడా 500తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొనడం అంతరాల విద్యకు ఆజ్యంపోసినట్టే. గత పదిసంవత్సరాలుగా విద్యారంగంపాలక విధానాలతో సంక్షోభంలోకి నెట్టివేయబడింది. ఆ సంక్షోభం నుండి బయటపడవేసేందుకు విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఇచ్చిన హామీ మేరకు నిజంగా ప్రగతిని కాంక్షించే ప్రభుత్వమైతే ప్రజలందరికీ మెరుగైన గుణాత్మక విద్యను అందించాలనుకుంటే తక్షణమే విద్యారంగాన్ని సమీక్షించి భవిష్యత్తు విద్యావిధానాన్ని రూపొందించడానికి విద్యా రంగ మేధావులతో, విద్యార్థి ఉపాధ్యాయసంఘాలతో చర్చించిరాష్ట్ర విద్యాకమిషన్ ఏర్పరచాలి. ఉన్నత విద్యను పటిష్ట పరిచేందుకు 11యూనివర్సిటీల నిర్వహణకు కేవలం 500 కోట్లు కేటాయించడం ఏమూలకు సరిపోవు. గత పాలక ప్రభుత్వం ఒక రకమైన కక్షసాధింపుతో యూనివర్సిటీ విద్యను కునారిల్లింపచేసింది. మేధోమధనం జరిగే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఒక్కోయూనివర్సిటీకి కనీసం వెయ్యికోట్లు కేటాయించి పూర్వపు వైభవంతీసుకురావాల్సిన అవసరం ఉంది. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు 5500 కోట్లు విడుదల చేయాలి. ప్రాథమిక విద్యను, ఇంటర్ విద్యను నాణ్యంగా అందించేందుకు ఖాళీలనుభర్తీచేయాలి. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి తక్షణచర్యలు తీసుకోవడానికి నిలిచిపోయిన బదలీల పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించి తదుపరి ఖాళీలను భర్తీచేయడానికి చకోరపక్షులలా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం డిఎస్సీ నిర్వహించాలి. గత ప్రభుత్వ పాలకుల ఆర్థికక్రమశిక్షణ రాయితీతో ఆర్థికవ్యవస్థ విచ్ఛిన్నమవడంవల్ల దానిని గాడినపెట్టే ప్రయత్నంలో నూతనప్రభుత్వంఉన్నను, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చవలసిన బాధ్యత పాలకులపైఉన్నది. రాష్ట్రం ప్రగతిపదంలో నడవాలంటే విద్యారంగ అభివృద్ధి అవశ్యకం. అదేవిధంగా వైద్యం పేదలకు భారంగా మారుతున్నకాలంలో రాష్ట్రబడ్జెట్లో ఎనిమిది శాతం నిధులు కేటాయించాలని వైద్యరంగ నిపుణులు చెబుతుండగా అందుకు విరుద్ధంగా గత యేడాదికన్నా 661కోట్లు తక్కువగా కేటాయించడం ఇబ్బందికరం. ప్రజారోగ్యాన్ని ప్రజావిద్యను బలోపేతం చేయడానికి తక్షణమే నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. విద్యవైద్యాన్ని ప్రాధాన్యతరంగాలుగా గుర్తించి రాష్ట్రబడ్జెట్లో విద్యకు 30శాతం, వైద్యానికి ఎనిమిదిశాతం నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల ఉపాధి కల్పనకు సమగ్ర అభివృద్ధికి పక్కాప్రణాళిక రూపొందించి, హేతుబద్ధంగా అమలు చేసి అందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందించే భరోసాను కలిగించినప్పుడే కొందరి కోసం కాదు అందరూ బతకాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ●

# ఆహారం కల్తీపై కఠిన చర్యలేవి?

పూసాల సత్యనారాయణ

స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పెరిగినట్లు అనేక రకాల ఫుడ్ సెంటర్‌లు రోడ్ల వెంబడి జోరందుకున్నాయి. ఆహార కల్తీలతో రుగ్మతలువచ్చి హాస్పిటల్స్‌కు పరుగులుపెడుతున్నారు. ఇంటికో చెట్టు ఇంకుడు గుంత లేకున్నా వాహనంతోపాటుచేతిలో స్మార్ట్‌ఫోన్ మాత్రం ఇంటింటికీ ఉంది. ఫ్యాషన్ వాహనాలు చిమ్మే విషవాయువులకు ఊపిరి ఆడకుండా చేస్తుంటే మరోదిక్కు ఫుడ్ సెంటర్‌లు కల్తీ ఆహారాలు తయారు చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. నగరంలో నివసించే వారి జీవన శైలి ఆరోగ్యానికి ఎంతో దూరం మృత్యువుకు మరీదగ్గర. భాగ్యనగరంలో హోటల్ వ్యాపారం అత్యంత కీలక పాత్ర వహిస్తుంది. అందరికీ కావలసింది తిండే కదా. నగరంలో దాదాపు 25వేల వరకు హోటళ్లు ఉంటాయి. రోజుకు లక్షలాది మంది వారికి ఇష్టమైనది తింటూనే ఉంటారు. ఆహారంలో కల్తీరోగాలతో కుస్తీ, పర్యవేక్షణాధికారులు తనిఖీచేసిన సంఘటనలు ఉంటే ఒట్టు. వారు కార్యాలయాలం నుండి కదలరు వ్యాపారస్తులు లంచం ఇచ్చి అధికారుల చేతికి కాళ్లకు సంకెళ్లు వేసి కార్యాలయంలోనే బందీ చేసిన వారు పరోక్షంగా ప్రజల చావులకు కారణం అవుతున్నారు. తనిఖీ అధికారులు మామూళ్లమత్తులో మునిగిపోవడంతో కల్తీ ఉగ్రరూపం దాల్చింది. అవినీతి అధికారులు కరోనా కన్న చాలా ప్రమాదకరమైన వారు. మహావృక్షాన్ని చదలు తిన్నట్లు తింటున్నారు. ప్రశ్నించేవాడు లేకుంటే శాసించే వాడు ఉంటాడు. ప్రజలే నిలదీసి అడగాలి. సమయం లేదని, మనకెందుకులే అని ఊరకుండిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు తీసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కన్నావారి సంపాదనే మిన్నగా చూస్తున్నారు. కల్తీగురించి తెలుసుకుంటే ఒళ్లు గగుర్పొడుతుంది. చిన్నారులు తాగే పాలు, తినే చాక్లెట్‌లలో కల్తీ అధికమైంది. కుళ్లిన మాంసం పాడైన వస్తువులతో వండి వడ్డిస్తున్నారు. తనిఖీలు లేక పోవడంతో లక్షలాదిమంది



నాణ్యతలేని ఆహారాన్ని తినాల్సి వస్తుంది. బల్దీయా పరిధిలో సుమారు 22మంది పర్యవేక్షణా ధికారులున్నా ప్రయోజనం సున్నా. నాణ్యమైన మంచినూనె లేదు. వాడిందే పలుసార్లు వాడినా అడిగే నాథుడే లేడు. బిర్యానీలో ఆకర్షించే రంగులను వాడుతున్నారు. నూడల్స్ రుచిగా ఉండేలా కొన్ని రసాయనిక పదార్థాలు కలుపుతున్నారు. ప్రతి ఆహారపదార్థాలలో కల్తీచేసి అమ్ముతున్నారు. నిఘా అధికారుల జాడలేదు. వేల మంది రోగాలబారిన పడుతుంటే పర్యవేక్షణాధికారులకు చీమ కుట్టినట్లు కూడాలేదు. మార్కెట్లో పలురకాల అప్పడాలు, పచ్చళ్లు, చిప్స్ కారం, పాపడాలు, చిన్నపిల్లలు తినే చిరుతిండ్ల ప్యాకెట్లు అనుమతులు లేకుండా తయారు చేస్తున్నారు. విచ్చలవిడిగా అమ్మి కల్తీలతో పల్టీలు కొట్టిస్తున్నారు. శివారు ప్రాంతంలో కల్తీ నిరోధకశాఖలు ఫుడ్‌సేఫ్టీ అధికారులు వారి సిబ్బంది ఏమీ చేస్తున్నట్లు? ప్రశ్నించేవారు అసలే లేరు. తినడానికి సమయంలేని వారు తన ఆరోగ్యం తాను పట్టించుకోని వారు ఫిర్యాదులు ఇవ్వాలని ఆలోచనకూడా ఉండదు. ఉన్నా అది ఎక్కడ ఇవ్వాలో తెలియదు. అందుకని ప్రతి ఫుడ్ సెంటర్‌లో సంబంధిత పర్యవేక్షణాధికారి పేరు, ఫోన్‌నెంబర్ రాసిఉంటే అందరికీ అందుబాటులోఉంటుంది. వ్యాపారం చేసే వారికి భయం కూడా ఉంటుంది. కుళ్లిన మాంసంఉన్న, బూజు ఉన్న, బొద్దింకలు, ఇతర కీటకాలు ఏమైన కన్పించినా వెంటనే ఫొటోలు, వీడియోతీసి సంబంధిత అధికారులకు పంపాలి. పరిశీలించిన పిదప చర్యలు తీసుకున్నామని మెసేజ్ ఫిర్యాదు దారునికి ఇవ్వాలి. అప్పుడే ఈకల్తీలు అరికట్టవచ్చు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని అంతమొందించడానికి అన్ని శాఖలలో ప్రక్షాళన చేస్తూఉంది. బయట ఆహారం తినడంలో చాలారోగాలు వచ్చే అవకాశం మెండుగా ఉంది. చాలా మంది ఆర్డర్ పెట్టి ఫుడ్ ఇంటికి తెప్పించుకుంటున్నారు. ప్రమాదకరమైన కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. వాడిన నూనె, మళ్లీవాడడంతో కడుపు నొప్పి, వాంతులు విరేచనాలు, బరువు పెరగడం, అజీర్ణం, బిపి మధుమేహం శరీరంలో రోగనిరోధకశక్తి తగ్గిపోతుంది. కవర్లలో టీ, కూరలు, పార్సెల్స్ చాలాప్రమాదకరం. కొత్త సర్కార్‌దీనిపై ఫోకస్‌పెట్టి కఠినచర్యలు తీసుకోవాలి. ●

# వారసత్వ సంపద పరిరక్షణలో నిర్లక్ష్యం!

డా.యం.సురేష్‌బాబు

అత్యంత ఉన్నతమైన చారిత్రక శిలాశాసనాలునిర్లక్ష్యం చేయబడి నేడు ఆకతాయి చేష్టలకు మసకబారుతున్నాయి. చాలా ప్రదేశాల్లో సంరక్షణ లేక వెలకట్టలేని సంపద వృధాగా మారుతున్నది. ఆదిమానవుడు గీసిన చిత్రాలు, శిలాశాసనాలపై ఈ మధ్యకాలంలో ఆకతాయిలు బొగ్గుతో పదునైన వస్తువుతో రాతలు రాస్తున్నారు. ఛిద్రం చేసిన పట్టించుకునేవారే లేరు. ఓర్వకల్ మండల కేతవరం వద్ద ఉన్న ఈ గుహలు పురాతన శిలాయుగానికి చెందిన రాతి కళలకు నిలయం. జింకలు, ఎద్దులు, నక్కలు, కుందేళ్లు, మానవుల చిత్రాలను గుహలలోని పురాతన నివాసులు రూపొందించిన చిత్రాలు కొంతకాలంగా స్థానికులలో బాగా ప్రాచుర్యం పొందాయి. కేతవరం రాతిచిత్రాలు ప్రాచీన శిలాయుగం నాటివి. అయితే, కనీస కనెక్టివిటీ లేదు, జిల్లా పర్యాటకంలో సమాచారం లేదు. గుహలకు వెళ్లేందుకు కొత్తరోడ్లు వేయాలని జిల్లా అధికారులు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. సరైన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు అధికారులు యునెస్కోను ఆశ్రయించడం లేదు. కేతవరం గుహలను ప్రధాన ఆకర్షణంగా తీసుకుని స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు సరైన ప్రచారం లేదు. అశోకుని రాతి శాసనాలు 3వ శతాబ్దం బిసిలో చెక్కబడ్డాయి. ఈ ప్రదేశం ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దుకు సమీపంలో, ద్వీపకల్ప భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలో అనేక రాతిబండలలో కూడిన కొండను కలిగి ఉంది. శాసనాలు అనేక రాళ్లపై కనిపిస్తాయి. ఇవి ఎడమ నుంచి కుడికి వ్రాయబడ్డాయి. కొన్ని దూరం నుండి స్పష్టంగా కనిపిస్తాయి. మరికొన్ని సహజ కోత కారణంగా కొద్దిగా క్షీణించాయి, వాటిని కనుగొనడానికి దగ్గరి పరిశీలన అవసరం. ఒకసారి ఒక ప్రదేశం చెక్కబడితే, అటువంటి సైట్ల పరిరక్షణ కోసం కార్యకలాపాలకు మద్ద ప్రపంచ వారసత్వ కమిటీ నుంచి దేశం ఆర్థిక సహాయం నిపుణుల సలహాలను కూడా పొందవచ్చు. తాడిపత్రి లో వెలసిన చింతల వెంకట రమణ స్వామి గుడి, ఎనుగు గుహలు, ఆదిమ మానవుడు గీసిన చిత్రా లు, కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు, కుందుర్పిలో సమాధుల మీద వెలసిన చిత్రాలు,



కనగానపల్లి శాసనం, విడపనకల్లు, గోరంట్లలో వెలసిన దేవాలయాలు, కుందుర్పిలో సమాధుల మీద వెలసిన 30 అడుగుల బండలు. గుత్తి, పెనుకొండ, రత్న గిరి కోటలు ఇప్పటికీ చెక్కుచెదరక చూపరులను కనువిందు చేస్తున్నాయి. లేపాక్షి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన శైవ క్షేత్రం, పర్యాటక కేంద్రం. 10,000, 6,000 బిసి మధ్య కాలం నాటి చరిత్ర పూర్వ కేతవరం రాతి కళ, గుహలు, సంబంధిత సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చుచేసినప్పటికీ, వారసత్వ, సాంస్కృతిక ప్రదేశంగా యునెస్కో గుర్తింపు పొందలేరు. ఓర్వకల్ మండలం కేతవరంలో ఉన్న ఈ గుహలు మధ్యశిలాయుగంలో జింకలు, ఎద్దులు, నక్కలు, కుందేళ్లు, తాబేళ్లు, సీతాకోక చిలుకలు, హైనాలు, మొసళ్లు, మానవుల రాతి కళతో చెక్కబడ్డాయి. దీనిని 2018లో మద్రాస్ విశ్వవిద్యాలయం పురాతన చరిత్ర పురావస్తు విభాగానికి చెందిన పరిశోధకుల బృందం కనుగొంది. ఈ ప్రాంతంలో దాదాపు 40,000 పెయింటింగ్‌లను బృందం గుర్తించింది, ఇది దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ప్రాంతంగా నిలిచింది. పెయింటింగ్‌లు 5000 సంవత్సరాలకు పైగా ప్రకృతి వైపరీత్యాల నుండి బయటపడినప్పటికీ, వాతావరణానికి భంగంకలిగించే మానవ కార్యకలాపాలు పెరగడంతో భవిష్యత్తులో అలా ఉండకపోవచ్చు. కేతవరం గుహలకు చారిత్రకసాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, వాటికి ఇంకా యునెస్కో గుర్తింపు లభించకపోవడం సిగ్గుచేటు. అయితే, యాక్సెసిబిలిటీ పరిరక్షణను మెరుగుపరచడానికి చేస్తున్న ప్రయత్నాల గురించి వినడం సంతోషాన్నిస్తుంది. ఆశాజనక, ఈ కార్యక్రమాలలో, గుహలు ప్రపంచ వారసత్వ ప్రదేశంగా మారడానికి అవసరమైన దృష్టిని పొందుతాయని, స్థానిక సమాజానికి గుర్తింపును మాత్రమే కాకుండా ఆర్థిక అవకాశాలను కూడా తీసుకువస్తుందని ఆశిద్దాం. రాక్ ఆర్ట్, చరిత్రపూర్వ మానవుని జీవనశైలిని ప్రదర్శిస్తుంది, చరిత్ర నిధిలా ఉంది. కర్నూలు జిల్లా నంది కొట్కూరు తాలూకా బొల్లవరం ప్రసన్నయ్యగారి శిథిలమైన దేవాలయం వెనుక గోడలో నిర్మించిన రాతిపై ఎస్.1619 ఔరంగపాద్షా హస్తినాపురం (ఢిల్లీ)కి మరోపేరుగా ఉన్న అముదానగరంలో పాలిస్తున్నప్పుడు పోలుకల్లు కరణం కృష్ణయ్యకు బొల్లవరానికి చెందిన స్థలం కరణం గోపరాజు ప్రసన్నయ్య భూమిని బహుమతిగా ఇచ్చినట్లు నమోదు చేయబడింది. ఇది శోభకృత్, నిజశ్రావణం తేదీ.



## మనీష్ సిసోడియాకు 3రోజుల బెయిల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆప్ సీనియర్‌నేత మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్‌సిసోడియాకు స్వల్ప ఊరటలభించింది. సోమవారం ఢిల్లీ కోర్టు ఆయనకు మూడురోజుల తాత్కాలిక బెయిలఖ్ మంజూరుచేసింది. తన తోబుట్టువు కుమార్తె వివాహానికి హాజరయ్యేందుకు కోర్టు ఉపశమనం కల్పించింది. మద్యం కుంభకోణం కేసులో సిసోడియా యేడాదిగా జైలుశిక్షలో ఉన్నారు. అవినీతి మనీలాండరింగ్ కేసుల్లో సిబిఐ ఈడీ ఆయన్ను విచారిస్తున్నాయి.ప్రస్తుతం ఆయన కస్టడీపై తీహార్‌జైలులో ఉన్నారు. ఈన క్రమం లో ఆయన అభ్యర్థనను అంగీకరించిన న్యాయ స్థానం ఫిబ్రవరి 13నుంచి 15వరకూ మధ్యం తర బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి పరామర్శించేందుకు కొద్ది రోజుల క్రితం ఢిల్లీకోర్టు సిసోడియాకు అను మతి నిచ్చింది. ఆయన భార్య ఆటో ఇమ్యూన్ డిజార్డర్, మల్టిపుల్ స్క్లెరోసిస్ అనే అరుదైన సమస్యలతో సతమతం అవుతున్నారు.



## డిప్యూటీ సిఎంల నియామకం.. రాజ్యాంగ ఉల్లంఘన కాదు: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** రాష్ట్రాల్లో ఉపముఖ్యమంత్రులను నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ విధాన్ని అవలంబించడం రాజ్యాం విరుద్ధమేమీ కాదని వెల్లడించింది. 'పార్టీ లేదా సంకీర్ణ ప్రభుత్వంలోని సీనియర్ నాయకులకు కాస్త ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడానికి చాలా రాష్ట్రాలు ఉపముఖ్యమంత్రిని నియమించే పద్ధతిని అవలంబిస్తున్నాయి. అయితే అది కేవలం ఒక పేరు మాత్రమే. డిప్యూటీ సిఎంగా ఎవర్నైనా నియమించినా వారు కేబినెట్ మంత్రి హోదాలోనే ఉంటారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఉపముఖ్యమంత్రి మొట్టమొదటి, అత్యంత ముఖ్యమైన మంత్రిగా ఉంటారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదు' అని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రికి సహాయ సహకారాలు అందించేందుకు, సీనియర్లకు తగిన ప్రాధాన్యం కల్పించేందుకు చాలా రాష్ట్రాలు డిప్యూటీ సిఎంలను నియమిస్తుంటాయి. కొన్ని రాష్ట్రాల్లో ఒకరి కంటే ఎక్కువ ఉపముఖ్యమంత్రులు ఉన్న సందర్భాలున్నాయి.అయితేవారికి కేబినెట్ మంత్రి హోదాలోనే వేతనం, ఇతర సదుపాయలు అందిస్తారు.

# బుల్డోజర్‌తో కూల్చడం ఫ్యాషనా?

### మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు



**భోపాల్, ఫిబ్రవరి 12:** క్రిమినల్ కేసులు నమోదైన వారి ఇళ్లు, ఆస్తులను బుల్డోజర్‌తో పడగొట్టించడంపై మధ్యప్రదేశ్ హైకోర్టు కఠిన వ్యాఖ్యలు చేసింది. ఎలాంటి విధివిధానాలు లేకుండా చర్యలు తీసుకోవడం పురపాలక అధికారులకు ఫ్యాషన్‌గా మారిందని వ్యాఖ్యానించింది. ఓ కేసుకు సంబంధించి నిందితుడి భార్య హైకోర్టును ఆశ్రయించగా ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రాహుల్ లంగి అనే వ్యక్తి ఓఆస్తి వివాదంలో ఓ వ్యక్తిని బెదరించి అతడిపై దాడి చేశాడు. దీంతో ఆ బాధితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో రాహుల్‌ను అరెస్టు చేసి జైలుకు పంపారు. అనంతరం పోలీసులు, పురపాలక అధికారులు కలిసి రాహుల్‌కు చెందిన రెండంతస్తుల భవనాన్ని కూలగొట్టారు. ఈ చర్యలపై రాహుల్ భార్య న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ భవనంపై చర్య తీసుకొనే సమయంలో దాని మాజీ యజమాని రైసాబీ పేరిట అధికారులు నోటీసులు జారీ చేసినట్లు ఆమె ఆరోపించారు. తమ ఇల్లు అక్రమ నిర్మాణం కాదని వాదించారు. ఆ ఇల్లు హౌసింగ్ బోర్డులో నమోదైందని, బ్యాంకు రుణం కూడా పొందామని పేర్కొన్నారు. ఈ కేసుపై విచారణ తర్వాత జస్టిస్ వివేక్ రుసియా తీర్పు వెలువరించారు. ఇంటిని కూల్చివేయడాన్ని తప్పుపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లను కూల్చడం, ఆ తర్వాత వాటిని పేపర్‌లో పబ్లిష్ చేయించుకోవడం ఓ ఫ్యాషన్‌గా మారిందని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆ ఇంటిని కూల్చే బదులు రెగ్యులరైజ్ చేయించుకోవాల్సిందిగా సూచించాలని అభిప్రాయపడ్డారు. అన్ని అవకాశాలు ఇచ్చాక చిట్టచివరి ఆప్షన్ కింద కూల్చివేతను ఎంచుకోవాలని సూచించారు. రాధకు రూ.లక్ష, ఆమె అత్త విమలా గుర్జర్‌కు మరో లక్ష రూపాయల పరిహారం కింద ఇవ్వాలని ఆదేశించారు. ఇంటిని కూల్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తీర్పులో పేర్కొన్నారు. మరోవైపు ఈ తీర్పులో తమకు మంజూరు చేసిన పరిహారంపై బాధిత మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై అప్పీల్ చేస్తామన్నారు.

## బడ్జెట్ సమావేశంలో ప్రసంగించకుండానే వెళ్లిపోయిన తమిళ గవర్నర్



**చెన్నై, ఫిబ్రవరి 12:** తమిళనాడులో అధికార డిఎంకె సర్కారు, గవర్నర్ మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. సోమవారం రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శాసనసభకు వచ్చిన గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభ ప్రసంగం చేసేందుకు నిరాకరించారు. జాతీయ గీతాన్ని ప్రభుత్వం గౌరవించలేదని ఆరోపిస్తూ, నిమిషాల వ్యవధిలోనే సభ నుంచి వెళ్లిపోయారు. 'గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయ గీతం ఆలపించాలని నేను పదే పదే చేసిన అభ్యర్థనలను విస్మరించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో చెప్పిన చాలా అంశాలను నైతిక కారణాలతో నేను అంగీకరించలేదు. వాటి విషయంలో విభేదించే నేను, ప్రసంగంలో వాటిని పేర్కొంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమే అవుతుంది. అందుకే ఈ ప్రసంగాన్ని ఇక్కడితో ముగిస్తున్నాను' అంటూ గవర్నర్ సభను వీడారు. కాగా గతేడాది కూడా ప్రసంగం విషయంలో గవర్నర్ ఇలాగే వ్యవహరించారు. బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం సిద్ధం చేసి ఆమోదం పొందిన ప్రసంగంలోని కొన్ని భాగాలు మినహాయించి, కొన్ని వాక్యాలు అదనంగా చేర్చి గవర్నర్ ప్రసంగించడం తీవ్ర దుమారం రేపింది. గవర్నర్ సొంతంగా చేర్చిన వ్యాఖ్యలను సభా రికార్డులో చేర్చకూడదని, ప్రభుత్వం సిద్ధం చేసిన గవర్నర్ ప్రసంగాన్ని మాత్రమే యథాతథంగా రికార్డులో నమోదు చేయాలంటూ స్టాలిన్ తీసుకొచ్చిన తీర్మానం ఆమోదం పొందింది. ఈ వ్యవహారం గవర్నర్, స్టాలిన్ సర్కార్ మధ్య విభేదాలను మరింత ఆజ్యం పోసింది. తాజాగా మరోసారి ఆయన ప్రసంగించేందుకు నిరాకరించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, ఇటీవల కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కూడా బడ్జెట్ సమావేశాల్లో తన ప్రసంగాన్ని రెండు నిమిషాల్లోపే ముగించిన విషయం విదితమే. గత కొంతకాలంగా విజయన్ సర్కారుపై అసంతృప్తిగా ఉన్న ఆయన, ప్రభుత్వం ఇచ్చిన 62 పేజీల ప్రసంగాన్ని చదివేందుకు ఇష్టపడలేదు. కేవలం 84 సెకన్లలో చివరి పేరాను చదివి సభ నుంచి వెళ్లిపోయారు.

## రాహుల్ న్యాయ్ యాత్రలో మార్పులు..



**లక్నో, ఫిబ్రవరి 12:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తరప్రదేశ్ షెడ్యూల్ మారింది. ఆ రాష్ట్రంలో కొనసాగాల్సిన యాత్ర కాల వ్యవధిని తగ్గించినట్లు పార్టీ వర్గాలు సోమవారం వెల్లడించాయి. యూపీలో 10, 12 తరగతుల విద్యార్థులకు బోర్డు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. 'రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. యూపీలో ఫిబ్రవరి 22 నుంచి బోర్డు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 26 వరకు కొనసాగనున్న యాత్రను ఈ నెల 21కే ముగిసేలా రాహుల్ మార్పులు చేశారు' అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి అన్షు అవస్తీ ప్రకటనలో వెల్లడించారు. దీని ప్రకారం ఫిబ్రవరి 16న వారణాసి మీదుగా యాత్ర యూపీలోకి ప్రవేశిస్తుంది. అనంతరం భదోహి, ప్రయాగ్‌రాజ్, ప్రతాప్‌గఢ్ మీదుగా 19న అమేఠీకి చేరుకుంది. ఆ నియోజకవర్గంలోని గౌరీగంజ్ బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తారు. మరుసటి రోజు రాయ్‌బరేలీకి చేరుకుని అక్కడి నుంచి లక్నోలో రాహుల్‌తో సహా మార్చ్‌లో పాల్గొంటారు. ఆ రాత్రి అక్కడే బస చేసే అవకాశం ఉంటుంది. 21న కాన్పూర్‌లోని యాత్ర ప్రవేశిస్తుంది. అదే రోజు ఝాన్సీ నుంచి మధ్యప్రదేశ్‌లోకి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం యాత్ర ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న విషయం విదితమే. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్రంలోని బిజెపిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలకు ఉపాధి కరవైందని, దీంతో ద్రవ్యోల్బణం పెరిగిపోతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేశ జనాభాలో 74శాతం మంది వెనుకబడిన తరగతులు, దళితులు, ఆదివాసీలే ఉన్నారు. భారత్‌లో అగ్రశ్రేణిలో ఉన్న 200 కంపెనీల్లో ఎక్కువగా ప్రజాధనం ఉంది. వీటిలో ఏ ఒక్కదానిలోనూ ఓ దళితుడు యజమానిగా లేడు. మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తూ మీ జేబులను దోచుకుంటున్నారు. ఇకనైనా మేల్కొండి' అని రాహుల్ అన్నారు.

## ఎఐ ఆధారిత నకిలీ రోబో కాల్స్‌పై అమెరికా నిషేధం!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** 'అర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్ టెక్నాలజీ సాయంతో కొందరు నేరగాళ్లు ఫేస్‌వాయిస్ రోబో కాల్స్ సృష్టిస్తున్నారు. వాటితో ప్రముఖుల కుటుంబాలను బెదిరించడం,ప్రముఖుల వాయిస్ ఇమిటేట్ చేసి తప్పుడు సమాచారాన్ని వ్యాపింప జేస్తున్నారు. గతంలోనూ ఈ తరహా ఆడియో, విడియో కాల్స్ సృష్టించినా ప్రస్తుత ఆధునిక టెక్నాలజీతో ఈ నకిలీ వాయిస్ రోబో కాల్స్ గుర్తించడం కష్టసాధ్యంగా మారింది. ప్రస్తుతం దేశాధ్యక్ష ఎన్నికల సీజన్‌లో ఈ తరహా ఫేక్ రోబో కాల్స్ కొత్త ముప్పునకు దారితీస్తున్నాయి' అని ఎఫ్‌సిసి కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ చెప్పారు.దీంతో తక్షణం ఎఐ బేస్డ్ రోబోకాల్స్‌ను బ్యాన్ చేస్తున్నట్లు ఎఫ్‌సిసి కమిషనర్ జియోఫ్రే స్టార్క్స్ తెలిపారు. ఈ ఫేక్ వాయిస్ రోబోకాల్స్ సృష్టించినా, ప్రసారం చేసినా భారీ జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల న్యూహ్యాంప్‌షైర్‌లో జరిగిన డెమోక్రాట్ ప్రైమరీ ఎన్నిక విషయంలో బైడెన్‌ను అనుకరిస్తూ నకిలీ రోబో కాల్స్ వచ్చాయి.దేశాధ్యక్షఎన్నికల్లో తనకు ఓటేయొద్దని ఆ కాల్స్‌లో చెప్పినట్లు కలకలం చెలరేగింది. ఈ నేపథ్యంలో దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారిస్తున్నారు.


## పారదర్శకంగా నియామకాలప్రక్రియ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** నియామకాలప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు దేశ ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. సోమవారం లక్షమంది ఉద్యోగార్థులకు నియామకపత్రాలు అందించిన తర్వాత మోడీ మాట్లాడుతూ రోజ్‌గార్‌మేళా పరిధిలోమరిన్ని నియామకాలు చేస్తామన్నారు. మొదటి దశ కర్మయోగిభవన్ లోని మొదటి దశ నిర్మాణం జరుగుతోంది. ఇందుకు సంబంధించికూడా మోడీ వర్చువల్‌గానే శంకుస్థాపనలోపాల్గొన్నారు. నియామకాల ప్రక్రియపై మోడీ మాట్లాడుతూ ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు నియామకప్రనరకియల్లో జాప్యంచేసేవి దీనితో అవి సుదీర్ఘంగా సాగేవి. ఆ సమయంలో లంచాల వసూళ్లు వంటివి జోరుగా చోటుచేసుకునేవి కానీ మా ప్రభుత్వం నియామకాలను పారదర్శకంగాచేపడుతోంది. దేశానికి యువతసేవచేసేలా 2014నుంచి వారికి సహకరించాలని మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మోడీ అన్నారు. మా వికసిత్‌భారత్ ప్రయాణంలోప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగిదీ కీలకపాత్రే. నేడు కొత్తగాచేరుతున్న లక్షమంది ఉద్యోగులు మాకు నూతన శక్తిని అందిస్తారని, వారు ఏశాఖలో చేరారన్నది ముఖ్యంకాదని, దేశానికి అంకితభావంతోసేవచేయడం కీలకమని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ పదేళ్లలో మేం 1.5 రెట్లు అదనంగా ఉద్యోగావకాశాలు కల్పించామని అన్నారు. యువతకు పదిలక్షల ఉద్యోగాలుఇవ్వాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ అక్టోబరు 2022లో రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. తాజాగా ఆయన కర్మయోగి భవన్‌కు శంకుస్థాపనచేసారు. మిషన్ కర్మయోగి కింద వివిధవర్గాలను సమన్వయం చేసుకోదానికి ఈభవనాన్ని వినియోగించ నున్నట్లు ప్రధాని వెల్లడించారు.సామర్థ్యాల పెంపునకు అవసరమైన సంకల్పాన్ని ఇది బలో పేతం చేస్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

## రేషన్ షాపుల్లో మోడీ పోస్టర్లు..

### ఆ ఆదేశాలు సరికాదు: కేరళ సిఎం



**తిరువనంతపురం, ఫిబ్రవరి 12:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ పోస్టర్లు, బ్యానర్లు పెట్టాలన్న కేంద్రం ఆదేశాలు సరికాదని, దాన్ని అమలు చేయడం కష్టమని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ దుకాణాల్లో మోడీ బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందా అని అడిగిన ప్రతిపక్ష ఎమ్మెల్యే పి.అబ్దుల్ హమీద్ ప్రశ్నకు ముఖ్యమంత్రి ఈ విధంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ 'రాష్ట్రంలో రేషన్ వ్యవస్థ ఎప్పటినుంచో ఉంది. వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం కొత్త పబ్లిసిటీ పద్ధతిని అనుసరిస్తుందని స్పష్టమవుతోంది' అని మండిపడ్డారు. ఈ ఆదేశాలు సరికావని, వాటిని రాష్ట్రంలో అమలుచేయడం కష్టమని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తామన్నారు. ఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలా, లేదా అనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కేరళ పౌరసరఫరాల శాఖ మంత్రి జీఆర్ అనిల్ మాట్లాడుతూ 14వేలకు పైగా ప్రధాని పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ఆహార శాఖకు బాధ్యత అప్పగించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 550 రేషన్ దుకాణాల్లో పిఎం సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించిందని, వాటిని తనికీ చేయాల్సిందిగా ఎఫ్‌సిఐఅధికారులకు సూచించామన్నారు. ఆహార పదార్థాల పంపిణీకి కేంద్ర ప్రభుత్వ గుర్తులున్న కార్రీ బ్యాగ్‌లను సరఫరా చేయాలని చెప్పారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారం కోసం రేషన్‌పంపిణీ వ్యవస్థను ఉప యోగించుకోవడం సరికాదని మంత్రి దుయ్యబట్టారు.

## భారత నేవీ మాజీ అధికారుల విడుదల వేళ.. ఖతార్‌కు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ త్వరలో ఖతర్ పర్యటించనున్నారు. గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయిన ఎనమిది మంది భారతీయ నావికాదళ మాజీ అధికారులను అక్కడి ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 14న ఖతార్‌కు వెళ్లనున్నారు. ఈ పరిణామా నడుమే ప్రధాని ఖతర్ పర్యటన వివరాలు వెల్లడయ్యాయి. 13,14వ తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో పర్యటించనున్న ప్రధాని అక్కడి నుంచి దోహాకు వెళ్తారని విదేశాంగ కార్యదర్శి వినయ్ మోహన్ క్వాత్రా సోమవారం ప్రకటించారు. 'ప్రధాని మోడీ ఈ వ్యవహారాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించారు.మాజీ అధికారుల విడుదల ఆయన నాయకత్వానికి నిదర్శనం. ఇరు దేశాల మధ్యబలమైన సంబంధాలను ప్రతిబింబిస్తుంది. పర్యటనలో భాగంగా ఎమిర్‌షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థానీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

# అయోధ్యలో కేజ్రీవాల్, భగవంత్‌మాన్..

### బాలరాముడిని దర్శించుకున్న సిఎంలు



**అయోధ్య, ఫిబ్రవరి 12:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం అయోధ్య రాముడిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ కూడా వెళ్లారు. వీరిద్దరూ కుటుంబసమేతంగా ఆ నగరంలో పర్యటించారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను కేజ్రీవాల్ ఎక్స్‌లో షేర్ చేశారు. కుటుంబసభ్యులతో కలిసి ఈ రోజు అయోధ్య వెళ్లిన నాకు రామ్‌లల్లాను దర్శించుకునే భాగ్యం దక్కింది. మాతో పాటు భగవంత్‌జీ, ఆయన కుటుంబం కూడా అయోధ్యలో పర్యటించారు. దేశ పురోగతి, మానవాళి సంక్షేమం కోసం మేమంతా ప్రార్థించాం. శ్రీరాముడి ఆశీస్సులు అందరికీ ఉంటాయి. జైశ్రీరామ్ అని పోస్టు పెట్టారు. జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి తాను హాజరుకానని అప్పుడు కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ప్రారంభోత్సవానికి ట్రస్ట్ వారు నాకు లేఖ పంపారు. నన్ను అధికారికంగా ఆహ్వానించడానికి ఒక బృందం వస్తుందని చెప్పారు. కానీ ఎవరూ రాలేదు. అయినా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పారు. మత విశ్వాసాలు, ఆధ్యాత్మిక అంశాలపై గౌరవం ఉందని, ఇలాంటి విషయాల్లో రాజకీయాలు చేయడం సరికాదని బిజెపిని దుయ్యబట్టారు. జనవరి 22 తర్వాత సమయం చూసుకుని తాను కుటుంబంతో కలిసి అయోధ్యను దర్శిస్తానని కేజ్రీవాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.



## కర్పూరీ ఠాకూర్ కుటుంబంతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారత రత్నకు ఎంపికయిన బీహార్ మాజీ సీఎం దివంగతనేత కర్పూరి ఠాకూర్ కుటుంబసభ్యులను ప్రధాని నరేంద్ర మోడీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసానికే ఠాకూర్ కుటుంబాన్ని ఆహ్వానించారు. ఠాకూర్ కుమారుడు జెడియు నేత రామ్‌నాథ్‌ఠాకూర్ సహా కుటుంబ సభ్యులతో మోడీ చర్చించారు. జననాయకుడు కర్పూరి ఠాకూర్ కుటుంబాన్ని కలవడం ఎంతో సంతోషంగా ఉంది. సమాజంలోని వెనకబడిన తరగతులు అణగారిన వర్గాలకు ఆయన అండగా నిలిచారు. ఆయన జీవితం ఆదర్శ సూత్రాలు దేశప్రజలకు స్ఫూరినిస్తూనే ఉంటాయని మోడీ పేర్కొన్నారు. తన తండ్రిని భారత రత్నతో గౌరవించినందుకు ప్రధానికి రామ్‌నాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ క్షణాలు తమకు మరో దీపావళి అంటూ హర్షం వ్యక్తం చేసారు.అనునిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం సామాజిక మార్పుకోసం కృషిచేసిన ఠాకూర్‌ను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం భారత రత్నతో గౌరవించింది. కొన్నిరోజుల వ్యవధిలోనే బిజెపి అగ్రనేత లాల్‌కృష్ణ అధ్వాని, పివినరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్, చరణ్‌సింగ్ చౌదరిలకు కూడా ఈపురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే.



## 'పాక్‌ను రక్షించాల్సిందే'..

### సంకీర్ణం ఏర్పాటుపై పిపిపి, పిఎంఎల్-ఎన్ ప్రకటన!

**లాహోర్, ఫిబ్రవరి 12:** పాకిస్థాన్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)తో జరుపుతున్న చర్చల్లో పురోగతి సాధించినట్లు కనిపిస్తోంది. పిపిపి చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ, అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీతో తమ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ జరిపిన చర్చల్లో చాలా అంశాలపై సఖ్యత కుదిరినట్లు పిఎంఎల్-ఎన్ ప్రకటించింది. 'రాజకీయ అనిశ్చితి నుంచి దేశాన్ని రక్షించేందుకు ఇరు పార్టీల మధ్య సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది' అని పేర్కొంది. త్వరలో జరగబోయే సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో పిపిపి నాయకత్వం వారి ప్రతిపాదనలను తమ ముందు ఉంచుతుందని పిఎంఎల్-ఎన్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. యావత్ దేశ పరిస్థితి సమీక్షించి ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అనిశ్చితిని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అలాగే భవిష్యత్‌లో రాజకీయ సహకారంపైనా వివరంగా చర్చించినట్లు వెల్లడించింది. ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తమ పక్షానే నిలిచారని చెప్పుకొచ్చింది. పిఎంఎల్-ఎల్‌తో కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించినట్లు పిపిపి సైతం ధ్రువీకరించింది.



## రఫా నగరంపై ఇజ్రాయెల్ భీకర దాడి

### 67 మంది పాలస్తీనియన్ల మృతి

**గాజా, ఫిబ్రవరి 12:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య మళ్లీ విధ్వంసకరరంగా మారింది. సోమవారం దక్షిణ గాజానగరమైన రాఫా నగరంపై ఇజ్రాయెల్ దళాలు మెరుపుదాడి చేశాయి. ఆ వైమానిక దాడిలో పాలస్తీనియన్లు మృతి చెందినట్లు తెలుస్తోంది.మెరుపుదాడి వల్ల రఫాలో సుమారు 67మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు హమాస్ ఆరోగ్య శాఖ తెలిపింది. రఫా నగరంలో దాదాపు 15లక్షల మంది శరణార్థులుగా ఉన్నట్లు తెలుస్తోంది. రఫాలో ఉన్న ఇద్దరు బందీలను రక్షించినట్లు ఇజ్రాయెల్ చెప్పింది. ఆనగరం మధ్యలో ఉన్న ఓ బిల్డింగ్‌లో ఉన్న వృద్ధులను కాపాడారు. రఫాపై దాడి చేయాలన్న ప్రణాళిక అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించినా ఇజ్రాయెల్ మాత్రం అనుకున్నట్టే చేసింది. గతయేడాది అక్టోబరు 7న గాజాపై హమాస్ దాడి చేసిన తర్వాత ఇజ్రాయెల్ ప్రతి దాడులు మొదలుపెట్టింది. అక్టోబరు 7 దాడిలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. 253 మందిని హైజాక్ చేశారు. ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 28వేల మంది పాలస్తీనియన్లు మృది చెందినట్లు హమాస్ ఆరోగ్య శాఖ పేర్కొన్నది.



## హూస్టన్ చర్చి కాల్పులకు తెగబడిన మహిళ మృతి

**హూస్టన్, ఫిబ్రవరి 12:** టెక్సాస్‌లోని హూస్టన్ చర్చిలో కాల్పులకు తెగబడిన మహిళ పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించారు. ప్రముఖ ఇవాంజలికల్ క్రిస్టియన్ పాస్టర్ జోయల్‌ఓస్టీన్ నిర్వహిస్తున్న చర్చిలో ప్రార్థనలకు వచ్చిన వారిపైనా ఈ మహిళ కాల్పులుజరిపింది. ఈకాల్పుల్లో ఇద్దరు చనిపోయారు. వారిలో ఒక ఐదేళ్ల చిన్నారి కూడా ఉంది. తూటాల గాయాలు తగిలిన 57 ఏళ్ల వ్యక్తి ప్రస్తుత పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వెల్లడించింది. లేక్‌వుడ్‌చర్చి యాజమాన్యం ఒక ప్రకటన విడుదలచేస్తూ పోలీసులు ఆప్రాంతానికిచేరుకునే లోపే ఈ మహిళ కాల్పులకు తెగబడినట్లు వివరించారు.30 ఏళ్లలోపే ఉన్న ఈ మహిళ పొడవాటి కోటును ధరించి ఉందని, అంతేకాకుండా పొడవాటి తుపాకీని భుజానికి వెనుక వేలాడదీసుకుని చర్చిలోకి ప్రవేశించిందని, ఆమెతోపాటు ఒక చిన్నబాలుడుకూడా వచ్చాడన్నారు. వచ్చినవెంటనే కాల్పులు ప్రారంభించిందని చర్చి యజమాని ఫిన్నిర్ చెప్పాడు. ఇద్దరు పోలీస్ అధికారులు ఆసమయంలో చర్చిలో ఉన్నవారు వెంటనే తేరుకుని కాల్పులు జరిపారని ఆ మహిళ కాల్పుల్లో చనిపోయినట్లు వెల్లడించారు.

కాల్పులకు తెగబడిన మహిళ వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపారు. ఆమహిళ ప్రమాదకరమైన రసాయనాలు చర్చి ప్రాంగణంలో చల్లానని, అంతేకాకుండా తనవద్ద బాంబులు కూడా ఉన్నాయని హెచ్చరించిందని చర్చి నిర్వాహకులు తెలిపారు. వెంటనే అగ్ని మాపక సిబ్బంది అక్కడకు చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# 17న జిఎస్ఎల్వి ఎఫ్14 ప్రయోగానికి సిద్ధం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి ఈ నెల 17న సాయంత్రం 5.30 గంటలకు జిఎస్ఎల్వి ఎఫ్14 ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఈ రాకెట్ ద్వారా భారత వాతావరణ ఉపగ్రహం ఇన్శాట్ 3డిఎస్ను ప్రయోగిస్తున్నారు. షార్లోని రెండవ వేదిక వద్ద ఇప్పటికే రాకెట్ ప్రయోగానికి సంబంధించి తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఇస్రో కీర్తి కిరీటంలో ఈ ఉపగ్రహం మరో కీలకమైన ప్రయోగంగా భావిస్తున్నారు. ఇప్పటికే పలు ఇన్శాట్ తరహా ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించి ఉంది. ఎప్పటికప్పుడు వాతావరణంలో జరిగే మార్పులు గమనించి భూకేంద్రాలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కేంద్ర ప్రభుత్వ ఎర్త్ సైన్సెస్ శాఖ కోసం ఈ ప్రయోగాన్ని జరుపుతున్నారు. వాతావరణ సంబంధమైన అంశాలను అధ్యయనం చేసేందుకు ప్రయోగిస్తున్న ఈ ఉపగ్రహం బరువు 2275 కేజీలుగా ఉంది. వాతావరణం అంచనాలు, విపత్తులను ముందుగా హెచ్చరించడానికి ఇది ఉపయోగపడుతుంది.

# 'బాబు సూపర్ 6': ట్విట్టర్లో మొదటిస్థానంలో ట్రెండ్

**అమరావతి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 'శంఖారావం' సభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.. లోకేష్పిలుపుతో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 'సూపర్ సిక్స్' పథకాలను అమలు కానుందని టిడిపి సోషల మీడియా ప్రచారం చేస్తోంది.. ట్విట్టర్ వేదికగా సూపర్సిక్స్ పథకాల ట్వీట్ వైరల్గా మారింది. ఇదిపుడు ట్విట్టర్లో దేశవ్యాప్తంగా మొదట స్థానంలో ట్రెండ్ అవుతోంది.

# ప్రభుత్వ పాలిటెక్నిక్లలో ప్రవేశ పరీక్ష కోసం ఉచిత శిక్షణ

- సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

## ఉజ్వల భవిష్యత్తు, ఉపాధికి మార్గం చూపే పాలిటెక్నిక్, ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా పాలిసెట్ 2024 నిర్వహణ



రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి రూపొందించిన సమాచార కరదీపిక, కరపత్రాలు గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తు పిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశాలు పొంద డానికి ఉత్తమ మైనని సాంకేతికి విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్లలో ప్రవేశం కోసం పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 27వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నా మన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులలో పాలిటెక్నిక్ పట్ల మరింత అవ గాహన పెంపొందించే క్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి రూపొందించిన సమాచార కరదీపిక, కరపత్రాలు గోడ పత్రికలను సోమవారం సాంకేతిక విద్యా శాఖ కేంద్ర కార్యాలయంలో నాగరాణి ఆవి ష్కరించారు. ఈ ప్రచార కరదీపికలో పాలిటెక్కిక్ విద్యతో కలిగే ప్రయోజనములు, పాలిటెక్నిక్ విద్య పూరినత చేసిన విద్యార్థులు పొందుతునన ఉపాధి అవకాశాలు జీత భత్యాల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష గురించి విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పించే క్రమంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో అవగాహన సదస్సులు నిర్వహించ నున్నా మన్నారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయిన వెంటనే అనిన (87) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాలలో ఉచితంగా పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష కకు శిక్షణ ఇవ్వనున్నా మన్నారు. ఈ కోచింగ్ ఇంగ్లీష్ తెలుగు మీడియంలో ఇవ్వడమే కాకుం డా, ప్రవేశ పరీక్ష కొరకు రూపొందిం చబడిన స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాలి టెక్నిక్ లేబరేట రీలను ఆధుని కరించి వసతి కల్పనను సైతం మెరుగు పరచామని నాగరాణి వివరించారు. ఎన్బిఎ గుర్తింపు పొం దిన ప్రభుత్వ పాలిటెక్ని క్లతో ఈ విద్యా సంవత్సరము (2024-25) నుండి విద్యార్థులకు మెరుగైన విద్య నందిచుటకు రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంసి ద్ధంగా ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్య పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశములను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పందములు చేసుకున్నా మన్నారు. గోడపత్రిక అవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు సంయిక్త కార్యదర్శి జివివిఎస్ ఎన్ మూర్తి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జానకి రామయ్య ఉప కార్యదర్శులు డిఎస్ఎస్ ఎన్ వి ప్రసాద్ బాబు రవికుమార్ వేణు మాధవ్ ఓఎస్డి రత్న సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘ భవనం నాకు దేవాలయంతో సమానం

## శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బలిజ సంఘ భవనం నాకు దేవాలయంతో సమానమని కాపుల పిల్లల భవిష్యత్తు నాకు ప్రధానమని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.సోమవారం వంగవీటి మోహన్రంగాకాలనీలో బలిజ సంఘ భవనానికిభూమి పూజను నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు అతిధిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని కాపుల సుదీర్ఘ నిరీక్షణ తరువాత తమ హయాంలో కార్యరూపం దాల్చటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.యువకుల సారధ్యంలో ఓ ఉత్సా హ వంతమై కమిటిని ఏర్పాటు చేసుకొని ఇక్కడ వంగవీటి రంగా విగ్రహ ప్రతిష్ట, అలాగే శ్రీకృష్ణదేవరాయల పేరుతో కమ్యూనిటి భవనం ను ఏర్పాటు చేసుకోవటం హర్షణీయం అన్నారు.ఇది ఒక జాతి దేవాలయం లాంటిదని అభివర్ణించారు.ఈ భవన నిర్మాణానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఎంఎల్ఏ భరోసా ఇచ్చారు.మరో సారి తాను విజయం సాధించి తన కుటుంబంతో వచ్చి భవనం ప్రారంభించి కాపు కుటుంబాలతో కలసి భోజనం చేస్తామన్నారు.

**ట్రస్టుల రికార్డులు మాయం చేసిన దేశం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పూర్వం ఇక్కడకు వచ్చేభక్తుల సౌకర్యార్థం విశ్రాంతి తీసుకునేందుకు సత్రాలు ఉండేవని వాటికి ట్రస్టులుండేవని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి చెబుతూ వాటి రికార్డులను గతంలో పాలించి తెలుగుదేశం నాయకులు మాయం చేసారని ఆరోపించారు. కాగా దేవునికి సంబంధించిన పూలను సాగుచేసే పూల తోటను దేవస్థానం పరం చేయటానికి తాను ప్రయత్నిస్తే గత పాలకుల నిర్లక్ష్యంతో రికార్డులు మాయం కావటంతో దేవుని సొత్తును కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేసారు.కాపు సోదరులు ఐకమత్యంగా భవన నిర్మాణం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవచ్చునన్నారు. మంచి నాయకుని మీరు ఎన్నుకుంటేనే మంచి జరుగుతుందన్నారు. మనకు ఎవరు మంచి చేస్తున్నారో ఆలోచించాలన్నారు.

**మేము మధ్య తరగతికి చెందిన వారమే: చైర్మెన్** శ్రీకాళహస్తిలోని కాపులు మధ్యతరగతికి చెందిన వారమని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శ్రీకాళహస్తిలో కాపుల సంక్షేమానికి అభివృద్ధికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి అందిస్తున్న సహాకారం వర్ణనాతీతం అన్నారు. నిరుపేదలు కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఇబ్బందిగా ఉందని ఆయన దృష్టికి తెచ్చిన వెంటనే ఆయన కమ్యూనిటి భవన నిర్మాణం చేసుకోవాలని సూచించి పట్టుబట్టి నేడు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయించటం హర్షణీయం అన్నారు ఆరు నెలల లోపు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి మళ్ళీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డిచే ప్రారంభిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్కుమార్, రిటైర్డ్ జడ్జి రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఉప్పు కృష్ణయ్య, గౌరవాధ్యక్షులు గాజుల సత్యనారాయణ, పోలసామి స్వర్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు,మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్కుమార్,సిద్దులు గారి మురళి,మాజీ టౌన్బ్యాంకు చైర్మెన్ డివి నారాయణ,ధర్మకర్తల మండలి ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు చిట్టివేలు జయగోపాల్, తదితరులు హాజరయ్యారు.

# శ్రీకాళహస్తి భక్తులతో కిటకిట

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో మృత్యుంజయునికి నిర్వహించిన విభూదీ అలంకారం భక్తుల్ని ఆకట్టుకుంది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయుస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.



**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలం కారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహిం చటం ఆన వాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆల యంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లు తున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆన వాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు.

స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చ కర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరి మళ పుష్పాలు,

గజమాలలు, వెండి నాగాభ రణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతు లిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 109 కిలోల గంజాయి పట్టివేత



**మహేశ్వరం ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)** మహేశ్వరం మండలంలో స్థానిక పోలీసులు ఎట్టకేలకు గంజాయి రవాణ చేస్తున్నా వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసునమోదుచేసి రిమాండ్కు తరలించారు. మహేశ్వరం మండలంలో విదులు నిర్వహిస్తున్నా స్థానిక పోలీసు అధికారులు తనిఖీలో భారీగా ఆంధ్ర నుంచి గంజాయిని నగరానికి తరలిస్తున్నా మూటను మహేశ్వరం పోలీసుల తనిఖీలో పట్టుబడింది. డీసిపి సునితారెడ్డి,మహేశ్వరం పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అక్రమంగా గంజాయి రవాణ చేస్తున్న ఆటోతోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు.109.88 కిలోల గంజాయి విలువ దాదాపుగా 30 లక్షలు వరకు ఉంటుందని మహేశ్వరం జోన్ డీసిపి సునితారెడ్డి తెలిపారు.సోమవారం మహేశ్వరం పట్టణ కేంద్రంలోని పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమే మాట్లాడుతూ ఈ వివరాలు తెలిపారు.తూర్పు గోదవరి జిల్లా చిత్తూరు మండలం ఇంతలూర్ గ్రామం నుంచి నేరుగా తెలంగాణలోని మేదక్ జిల్లా నారాయణ్ఖేడ్ మండలం ఇరికేపల్లి గ్రామానికి చేందిన ఖానావత్రాహుల్అలియాస్ రాజు అనే వ్యక్తికి తరలిస్తు మార్గ మధ్యలోని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీశైలం,హైదరాబాద్ మార్గంలోని మహేశ్వరం గేటు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండా ఈ గంజాయిని తరలిస్తున్న అటో నెంబర్ ఎపి టివి1796 టాటా మ్యాజిక్ను స్వాదీనం చేసుకున్నారు. ఈ అటో ఇంజన్ కింది బాగంతో పాటు సీటు కింది బాగంలో గంజాయి ప్యాకేట్లు దొరికాయని ఆమే తెలిపారు.ఈ అక్రమ గంజాయి రవాణ చేస్తు పట్టుబడిన వ్యక్తులు తెలంగాణభద్రాది కోత్తగూడెం జిల్లా అశ్వపురం మండలం చంతుమ్మల గ్రామానికి చెందిన సోమరాజేశ్,తాటి చంటిబాబు లు తమ స్వంత ఆటోతోనే ఆంధ్ర నుంచి ఈ అక్రమ గంజాయి రావాణ చేస్తు పట్టు బడినట్లు డిసిపి తెలిపారు.

# 14నుండి మల్లేశ్వర స్వామి దేవాలయ పునఃప్రారంభం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పునఃనిర్మాణం ఈనెల 14నుండి 18 వరకు నిర్వహించనున్నామని ఆలయ ఇఒ కెఎస్ రామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజస్థంబ ప్రతిష్ట, స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

- **వసంత పంచమిన శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ:** ఈనెల 14వ తేదీన శ్రీ పంచమి సందర్భంగా వాగ్దేవి అయిన సరస్వతి దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులను అభయ ప్రధానం చేస్తుందని ఇఒ ఒక ప్రకటనలో తెలిపారు. మూలమూర్తితో ఉత్సవ మూర్తికి కూడా శ్రీ సరస్వతి మాత అలంకారం చేస్తామన్నారు. చిన్నరాజగోపురం వద్ద శ్రీ లక్ష్మిగణపతి స్వామివారి ఆలయం వద్ద శ్రీ పంచమి సందర్భంగా సరస్వతి మంత్ర హననము నిర్వర్తిస్తామని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఇఒ పేర్కొన్నారు. శ్రీ పంచమి రోజున స్కూల్, కాలేజి యూనిఫాంలో వచ్చిన విద్యార్థులకు వారి గుర్తింపు కార్డును చూసి దుర్గమ్మ దర్శనం అర్జున వీధిగుండా అనుమతి స్తామ న్నారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సరస్వతి అమ్మవారి రక్షా కంకణధారణ చేసు కోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అందజేయ బోయే పెన్ను లను అందించే దాతలు 14వ తేదీ సాయం త్రం 5 గంటలలోపు ఆలయ కార్యా లయం నందు సంప్రదిం చాలన్నారు.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

- **నిత్యాన్నదానానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన కోడూరు సురేంద్రనాధ బెనర్జి పేరిట వారి కుటుంబ సభ్యులు కె సరోజిని రు.1లక్ష ను విరాళంగా సోమవారం అందించారు. దాతలకు ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

# సముద్రంలో బోటు దగ్ధం - రూ.20లక్షలు నష్టం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** సముద్రంలో వేటాడుతున్న బోటులో ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా ఇంజన్లో మంటలు చెలరేగి బోటు దగ్ధమైన ఘటన సోమవారం ఉప్పాడ తీర ప్రాంతంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పాడ శివారు సూరాడపేటకు చెందిన సూరాడ రమణ బోటుపై సోమవారం తెల్లవారుజామున 11 మంది మత్స్యకారులు అమినాబాదు హార్బర్ నుంచి వేటకు వెళ్లారు. సముద్రంలో వేటాడుతుండగా సాయంత్రం 4గంటల సమయంలో బోటులోని ఇంజను నుండి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో మత్స్యకారులు భయభ్రాంతులకు గురయ్యారు. సమీపంలోనే వేటాడుతున్న సూరాడ కృష్ణకు చెందిన బోటుపై కోస్ట్ గార్డు సిబ్బంది సహాయంతో సురక్షితంగా చేరుకున్నారు.

# తిరుమల సమాచారం

## 14నుండి తిరుపతి మహతిలో దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం




**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర సంగీతనృత్య కళాశాల ఆధ్వర్యంలో ఈనెల 14వతేదీ నుండి 16వరకు మూడురోజులు మహతి ఆడిటోరియంలో కళావైభవం పేరున దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం నిర్వహిం చనున్నారు. 14వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు శక్తి పీఠాదీశ్వరి మాతా రమ్యానంద భారతి ఆశీస్సులతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. 16వతేదీ శుక్రవారం సాయంత్రం 6.45 గంటలకు ముగియనుంది. పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వెంకటేశ్వరరావు, పసుమర్తి రామలింగశాస్త్రి ప్రముఖ కళాకారులు ఉపన్యసిస్తారు. పలు రాష్ట్రాల విద్యార్థులు సంగీత, వాయిద్య,నృత్య ప్రదర్శనలతో అలరించనున్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణలీలా విలాసం, శ్రీరామ కథాసారం. భక్తప్రహ్లాద యక్షగానం తదితర నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పూర్వ ప్రిన్సిపాళ్ళను , అధ్యాపకులను సన్మానిస్తారు. టిటిడి డిఇఒ డాక్టర్ భాస్కర్రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

## సంయమనంతో భక్తులకు సేవలందించాలి :డాక్టర్ పట్టాభిరామ్

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేసే భక్తులకు ఉద్యోగులు సహనం, సంయమనంతో సేవలందించాలని ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, వ్యక్తిత్వవికాస నిపుణుడు డాక్టర్ బివి పట్టాభిరామ్ సూచించారు. ధార్మికసంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఒత్తిడిని అధిగమించేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరులు చేసే తప్పిదాలు, మనం చేసిన పనులకు ఫలితం ఆశించడం లాంటి మన ఆధీనంలో లేని కొన్ని పనుల వల్ల ఒత్తిడి పెరుగుతుందన్నారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం టిటిడి ఉద్యోగులకు "విధి నిర్వహణలో"ఒత్తిడిని అధిగమించడం ఎలా అనే అంశంపై డాక్టర్ పట్టాభిరామ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ మన ఆలోచనలను, పని విధానాన్ని మార్చుకోవడం, ఇతరులతో గౌరవప్రదంగా మాట్లాడటం,గొప్ప లక్ష్యాలను నిర్ధేశించుకోవడం,ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం తదితర అంశాలు మన ఆధీనంలోనే ఉంటాయన్నారు. వీటిని చక్కగా ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ఉద్యోగులకు నైతిక ప్రవర్తన చాలా ముఖ్యమన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలని, నిరంతరం వాటిని మెరుగుపరచుకుంటూ ఉండాలని సూచించారు. కుటుంబానికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. ఇతరులతో పోల్చుకుని తక్కువ అంచనా వేసుకోరాదని సూచించారు. శ్వేత సంచాలకుడు భూమన్, ఎస్వీబిసి ఛైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, ఎంఎల్సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, కేటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.



## రథసప్తమికి సర్వాంగసుందరంగా తిరుమల

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** సూర్య జయంతి(రథసప్తమి)పర్వదినం పురస్కరించుకుని కలియుగవైకుంఠం తిరుమల ముస్తాబవుతోంది. 16వతేదీ శుక్రవారం ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా వాహనసేవలకు విచ్చేసే అశేష భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంతో బాటు ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు నిర్మాణం, జర్మన్షెడ్లు ఏర్పాట్లు, రంగరంగుల రంగవల్లులు తీర్చిదిద్దడం వంటి పనులు పూర్తికావస్తున్నాయి. నిరంతరయంగా భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, టీ,కాఫీ, మజ్జిగ, తాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో భద్రత పరంగా కూడా చర్యలు తీసుకుంటున్నారు.



# వేధింపులు తాళలేక.. తల్లి, కొడుకు ఆత్మహత్యాయత్నం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానంలో అప్పులు బాధలు తాళలేక తల్లి, కొడుకులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన యానంలో సంచలనం సృష్టించింది. ఆ వివరాల్లోకి వెళితే.. యానాంలోని కొత్తపేట అగ్రహారంకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన తల్లి డేగల సునీత, కుమారులు డేగల శ్రీరాజ్, డేగల శ్రీతేజ్ వారి స్వగృహంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టారు. విషమస్థితిలో పడి ఉన్న వీరిని స్థానికులు గమనించి హుటాహుటిన యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా వారికి వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద కుమారుడు డేగల శ్రీరాజ్ మాట్లాడుతూ తమ తండ్రి డేగల శ్రీనివాసరావుకు కొత్తపేట అగ్రహారంకు చెందిన మల్లాడి పోసిరావు అనే వ్యక్తి వద్ద రూ.15 వేలు తీసుకున్నారని అదేవిధంగా దానికి అతనికి వడ్డీ కలిపి రూ.25వేలు కట్టారని మిగిలిన రూ.5వేలు త్వరలో చెల్లిస్తానని చెప్పాడన్నారు. ఇదికాకుండా కోర్టు నుంచి రూ.5వేలు కాదు రూర.30వేలు కట్టాలంటూ లాయరు నోటీసు ఇచ్చాడన్నారు. మళ్లీ రూ.లక్షా 50వేలు కట్టాలని మరో నోటీసు పంపారన్నారు. తమ బ్యాంకు అకౌంట్ సైతం బ్లాక్ చేయించాడన్నారు. ఈ విధంగా పోసిరావు వేధింపులు తాళలేక తండ్రి ఆసుపత్రిపాలై అనారోగ్యంతో మృతి చెందాడన్నారు. చేపల వేటే ఆధారంగా చేసుకుని జీవిస్తున్న తమ సమస్య గూర్చి పెద్దల వద్దకు వెళ్లినప్పటికీ పరిష్కరించలేదన్నారు. ఆయన చనిపోయిన తర్వాత సైతం ఆ అప్పు అంతా తమనే కట్టాలని అంటూ తమ తల్లిని తమను వేధిస్తున్నాడని బోరున విలపిస్తూ చెప్పాడు. దీంతో తాము ముగ్గురుం పురుగుల మందు తాగామన్నారు. శ్రీరాజ్ ఐటిఐ చదువుతుండగా శ్రీతేజ్ 9వ తరగతి చదువుతున్నాడు. పోసిరావును అరెస్టు చేయాలని బాధిత కుటుంబాలు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. తక్కువ మొత్తంలో అప్పు ఇచ్చి ఎక్కువ మొత్తం ఇచ్చానంటూ మల్లాడి పోసిరావు తమను మోసం చేశాడని పలువురు బాధితులు ఆసుపత్రి వద్ద తమ గోడును వెళ్లబోసుకున్నారు. మోహనస్వామి, సత్యనారాయణ తదితరులు తాము మోసపోయిన విధానాన్ని తెలిపారు. ఎన్ఆర్కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్, డిఎంకె నేత అరదాడి పోసియ్య, పాలెపు సూరిబాబు, తదితరులు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

# బిజెపి నేత పుండరీకాక్ష రెడ్డి ఇకలేరు

## - నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు, బిజెపి నేతలు

## - స్వగ్రామంలో అంత్యక్రియలు



**అనంతపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త బ్యూరో** సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన అనంతపురం బిజెపి పాతతరం నాయకుడు వి.పుండరీకాక్ష రెడ్డి (81) ఇక లేరు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ అనంతపురంలో సోమవారం ఉదయం మృతి చెందారు. అనంతపురం నగరం కోవూరు నగర్లఓ ఉన్న ఆయన నివాసంకు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధువులు, స్నేహితులు తరలివచ్చి పుండరీకాక్షరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వైసీపీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తదితరలు కూడా నివాళులు అర్పించి ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు డాక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ఓదార్చారు. దివంగత బిజెపి నేత పుండరీకాక్షరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు ఆత్మరామిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సందింటి శ్రీనివాసులు, అనంతపురం మార్కెట్‌యార్డు అధ్యక్షులు ఫయాజ్, అనంతపురం మేయర్ వసీం, ప్రముఖ న్యాయవాది విఠల్, వైసీపీ నాయకులు అనంత చంద్రారెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బిజెపి జిల్లా నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, అల్లాడి రామచంద్రయ్య, లలిత్‌కుమార్, రత్నమయ్య, ఫయాజ్, చలపతి, చెక్క సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. యాడికి మండలం కేశవనాయుడు పేట గ్రామంలో జన్మించిన పుండరీకాక్ష రెడ్డి విద్యాభ్యాసంలోనే ఆర్ఎస్ఎస్ భావాలు పులికి పుచ్చుకున్నారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్సీ సూర్యప్రకాష్‌రెడ్డి స్ఫూర్తితో నఅంతపురం నగరానికి వచ్చిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు మేరకు పని చేస్తూ చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. 1972లో అనంతపురం పట్టణ జనసంఘం కార్యదర్శిగా పని చేశారు. 1976లో దేశంలో ఎమర్జెన్సీ విధించినపేఉ్పడు పుండరీకాక్షరెడ్డి 21 రోజులుపాటు జైలుకు వెళ్లారు. 1981, 88లో బిజెపి తరపున అనంతపురం నగరంలోని ఎ ర్రనాల కొట్టాల ప్రాంతంలో కౌన్సిలర్‌గా ఎ న్నికైన మున్సిపల్ కౌన్సిల్‌గా ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు. 1976 నుంచి 2006 వరకు అనంతపురం జిల్లాలో భారతీయ జనతాపార్టీ తరపున జిల్లా కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా ఉన్న తాళంకి కృష్ణమూర్తి, అల్లాడి రామచంద్రయ్య, నారాయణస్వామి, రత్నమయ్య, అమర్‌నాథ్ లాంటి వారితో కలిసి పని చేశారు. అనంతపురంలోనూ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ బిజెపి బలోపేతానికి అప్పట్లోనే వీరు కృషి చేశారని చెప్పవచ్చు. బిజెపి నేత పుండరీకాక్షరెడ్డి కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు అనంతపురంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు, వివిధ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తగిన కృషి చేశాడు అని చెప్పొచ్చు. బిజెపిలో జాతీయ నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్న దేశ మాజీ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్యానాయుడు, సిక్కిం గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఇతర నేతలు దత్తాత్రేయ, విద్యా సాగర్ లాంటి ముఖ్యులతో కూడా పుండరీకాక్ష రెడ్డి సంబంధాలు ఉండేవని, ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేని బిజెపి నేతలు చెబుతున్నారు. కాగా పుండరీ కాక్ష రెడ్డి మృతదేహానికి యాడికి మండలం కేశవ నాయుని పేటలో సోమవారం సాయంత్రం ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. బంధువులు, ఆప్తులు అభిమానులు కన్నీటితో వీడ్కోలు పలి కారు. కుమారుడు డాక్టర్ గోవర్ధన్‌రెడ్డితోపాటు కోడలు కూడా డాక్టర్‌గా ఉన్నారు. ఆయన కుమార్తెలు నలుగురు అమెరికాలో వైద్యులుగా గుర్తింపు తెచ్చుకోవడం విశేషం. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన పుండరీకాక్ష రెడ్డి పిల్లల చదువు సంధ్యల విషయంలో శ్రద్ధ చూపినట్లు తెలుస్తోంది.

# జగ్గయ్యపేటలో షాదీఖానా చుట్టూ పరిభ్రమిస్తున్న రాజకీయాలు

## -ముస్లిం మైనార్టీల అనుగ్రహం కోసం వైఎస్సార్సీ, టిడిపి నేతల పాట్లు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** రాజ్యాంగపరమైన విధి విధానాలు, నియమ నిబంధనలు పాటించం నేటి రాజకీయం కాదని, చట్టాలను అతిక్రమించైనా అనుయాయులను, పార్టీ కేడర్‌ను పటిష్టపర్చుకోవటమే నిజమైన రాజకీయం అనే సందేశం అందిస్తున్న ప్రధాన పార్టీల వైఖరిపై పట్టణ, నియోజకవర్గ పరిధిలోని పౌరులు ముక్కుపై వేలేసుకుంటూ గాఢంగా నిట్టూరుస్తున్నారు. నెల రోజుల్లో నోటిఫికేషన్ రానున్న పరిస్థితుల్లో ముస్లిం మైనార్టీల ఓట్లను సాధించుకునే దిశలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ, ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ వ్యవహరిస్తుండగా మిగిలిన రాజకీయపార్టీలేవి వివాదాస్పదమైన ఈవిషయాలపై నో కామెంట్ రీతితో చప్పుడు చేయకుండా మిన్నకున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో నెలకున్న ఈరాజకీయాలు ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారిపోయాయి. ఇంతకు ఇక్కడ ఏమి జరుగుతుంది, తదనుగుణంగా చట్టాన్ని, రాజ్యాంగ విధి విధానాలను సంరక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పెదవి విప్పటంలేదనే ప్రశ్నలకు ఆ మనకెందుకులే అనే సమాధానం నిశ్శబ్ధంగా, ఉష్ గప్‌చిప్‌గా బహిరంగ రహస్యమైంది. విషయంలోకి వస్తే జగ్గయ్యపేట పట్టణంలో గల జామియా మసీద్ ప్రాంగణంలో రెండు దశాబ్ధాల క్రితమే టిడిపి ఎంఎల్‌ఏ నెట్టెం రఘురామ్ హయాంలో షాదీఖానా నిర్మాణం అయ్యింది. అయితే ఇది ఎక్కువ మంది వేడుక జరుపుకునేందుకు వీలుగా లేదని కొత్తదాన్ని నిర్మించేందుకు స్థలాన్ని ఏర్పాటు చేయిస్తే బాగుంటుందనే ముస్లిం మైనార్టీల కోరికను ఈడేర్చేందుకు అధికారంలోవున్న ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సంకల్పించారు. ఇందుకు కోదాడ రోడ్‌లో సర్వేనెం. 164/2లో గల అత్యంత విలువైన జిల్లా పరిషత్ భూమిలో 70 సెంట్లు షాదీఖానా నిర్మాణానికి కేటాయించేందుకు జిల్లాపరిషత్ వారి ద్వారా తీర్మానం చేయించిన అధికారపార్టీ వారు తీరా సీన్‌లోకి వచ్చాక కేవలం 29 సెంట్ల భూమిని మాత్రమే ఏర్పాటుచేసి ముస్లిం మైనార్టీలను మోసగించారని తెలుగుదేశం పార్టీ నేతలు, పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ఆ స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించి వాటర్‌ప్లాంట్ నిర్మాణం చేశారని ఆరోపిస్తూ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు సోమవారం తహసీల్ధార్ కార్యాలయంలో ఫిర్యాదుచేశారు. ఇదిలా ఉంటే ఇటీవల ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో ఈస్థలంలో కమ్యూనిటి భవన నిర్మాణానికి అంటూ (షాదీఖానాకు) శంకుస్థాపన చేశారు. పనులు మొదలైన నేపథ్యంలో కొందరు కోర్టును ఆశ్రయించటంతో నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. దీంతో అధికారపార్టీ వారు తెలుగుదేశం పార్టీ వారే షాదీఖానా నిర్మాణానికి అడ్డుపడుతూ కోర్టుకు వెళ్ళారని వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆరోపణలు చేశారు.



రిలే నిరాహార దీక్షలు వహించిన వైఎస్ఆర్‌సిపి ముస్లిం మైనార్టీలకు సంఘీభావం తెలుపుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

# నీటి పారుదల శాఖలో అవినీతి జరగలేదని చెప్పగలరా?

## హరీశ్ మాటలు ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్టున్నాయి

### కృష్ణా జలాలు, కెఆర్ఎంబిపై మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** విభజన హక్కు చట్టం ప్రకారం ఏపీకి ఎంత హక్కు ఉందో తెలంగాణకు కూడా అంతే హక్కు ఉందనీ, అలాంటప్పుడు గత ప్రభుత్వంలో బ్రిజేష్ కుమార్ ట్రెబ్యునల్ ప్రకారం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటిని ఎందుకు వాడుకోలేపోయామో సమాధానం చెప్పాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు. పర్మిషన్ లేకుండా ఏపి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడుతున్నప్పుడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును ఎందుకు కట్టలేదో చెప్పాలని నిలదీశారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా జలాలు, కెఆర్ఎంబి అంశంపై ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ హరీష్ రావు మాట్లాడిన మాటలు అపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. నీటి పారుదల శాఖలో అవినీతి జరగలేదని చెప్పగలరా అని హరీష్ రావును ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ కడుతున్నప్పుడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎందుకు కట్టలేదనీ, వారు సమర్థులు మీరు సమర్థులు కాదా అని ధ్వజమెత్తారు. అదే కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లు ఖర్చుతో మూడేళ్లలో పూర్తి చేశారనీ, 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే పాలమూరు ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకొచ్చిన అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందనీ, మరి మనకు రావాల్సిన నీటి వాటా ఖమ్మంలోని ఏడు మండలాల గురించి ఎందుకు పోరాడలేదని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ప్రశ్నించారు.

# కలుషిత ఆహారంపై దర్యాప్తు చేయాలి

## పిడిఎస్‌యు డిమాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ద్రాక్షారామ (ఆదివారపుపేట ) అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై సమగ్ర దర్యాప్తు చేయాలని పీడీఎస్‌యూ నాయులు బి.సిద్ధూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎన్‌వి నాగేశ్వరరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ద్రాక్షారామ (ఆదివారపుపేట) అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్, రక్తపు విరోచనాలు, విరోచనాలు, వాంతులతో బాధపడుతున్న విద్యార్థులను సోమవారం ఆయన పరామర్శించారు. వివరాలు అడిగి తెల్సుకున్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం మద్యాహ్నం పెట్టిన చికెన్ బిర్యానీ కలుషితమయ్యిందని ఆరోపించారు. సుమారు 52 మంది వరకు ఆహారం కలుషితమవ్వడం వల్ల విరోచనాలు, వాంతులు, రక్తపు విరోచనాలుతో అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సుమారు 8 మంది అస్వస్థతకు గురైన విద్యార్థులు ఉన్నారన్నారు. మెరుగైన వైద్యం సదుపాయాలు కల్పించాలని కోరారు. దీనికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్‌వి నాగేశ్వరరావు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆదివారపుపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్‌వి నాగేశ్వరరావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ఉన్న విద్యార్థులతో పాటు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉన్న 52 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం వెంటనే నాణ్యత కలిగిన ఆహారం విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో విద్యార్థులతో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వి. భీమాశంకర్, చింతా రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైళ్ల నిర్వహణలో భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలి

## - రైల్వే జీఎం జైన్ అరుణ్‌కుమార్ జైన్



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే రైళ్ల రాకపోకలు నిర్వహణలో రైల్వే భద్రతా సిబ్బంది నిత్యం అప్రమత _ంగా ఉండాలని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ గట్టిగా చెప్పారు. సోమవారం ఆయన రైళ్ల నిర్వహణ, రైళ్ల పరిశుభ్రతపై భద్రతా సమీక్ష సమావేశాన్ని రైల్ నిలయంలో వర్చువల్ ద్వారా నిర్వహించారు. సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, రైల్వేజోనల్ భద్రతా ప్రిన్సిపాల్ అధికారి కె.వెంకటరమణారెడ్డితోపాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో కలిసి సమగ్ర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనరల్ మేనేజర్ ఈ సమావేశంలో రైళ్ల భద్రతపై పరిశుభ్రతలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రైళ్లలో పరిశుభ్రత నిర్వహణపై దృష్టి సారించాలని డివిజనల్ మేనేజర్లందరికీ సూచించారు. రైళ్లలో పరిశుభ్రత వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపర్చడం ద్వారా రైళ్లలోపల పరిశుభ్రతను నిర్వహించడానికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైళ్లను సకాలంలో నడిపేందుకు ఫిట్‌లైన్ పని తీరును నిశితంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జోన్‌లో రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మకంగా సమీక్షించారు. రైళ్లు సురక్షితంగా నడిచేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైలు కార్య కలాపాల్లో నిమగ్నమైన లోకో పైలెట్‌లు, అసిస్టెంట్ లోకో పైలెట్లు మొదలైన సిబ్బందికి క్రమం తప్పకుండా భద్రతమైన కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆయన సూచించారు. దీంతో పాటు రన్నింగ్ సిబ్బంది కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదులు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు క్రమం తప్పకుండా కౌన్సిలింగ్ నిర్ వహించాలని, తద్వారా రైళ్ల కార్యకలాపాలు సురక్షితంగా నడపడానికి ఈప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందన్నారు. జోనల్ పొగను గుర్తించే పరికరాలను, అగ్నిమాపక సామాగ్రి తదితర భద్రతకు సంబంధించిన సామాగ్రి లభ్యతపై అధికారులు జనరల్ మేనేజర్‌కు సమాచారాన్ని అందించారు. అనుకోని ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు అత్యవసర సామాగ్రిని డిపోల్లో సరిపడా నిల్వలు ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ట్రాక్ పునరుద్దరణ పనుల పురోగతిని సైతం ఆయన సమీక్షించారు. రైళ్లను సురక్షితంగా నడిపేందుకు నిర్వహణకు సంబంధించిన భద్రతా పనులను చేపడుతున్నట్లు తీసుకోవాల్సిన అన్ని భద్రతాపరమైన జాగ్రత్తలను పాటించాలని ఆయన డిఆర్‌ఎంలను ఆదేశించారు. ట్రాక్‌ను సరైన రీతిలో వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. తద్వారా ప్రయా ణికుల రవాణా, సరుకు రవాణా విభాగంలో అత్యుత్తమ ఉత్పత్తిని సాధించడానికి, రైళ్ల వేగాన్ని అనుకున్న రీతిలో నిర్వహించడానికి కార్యచరణ ప్రణాఇకలు రూపొందించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో గుంతకల్లు డిఆర్ఎం వినీత్ సింగ్, అదనపు డిఆర్ఎంలు సూర్య నారాయణ, సుధాకర్, ఆయా క ఈలక విభాగాల సంబంధిత ఉన్నతాధి కారులతోపాటు హైదరా బాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, నాందేడ్ డివిజన్లకు చెందిన డిఆర్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో రాష్ట్రపతి పాలన విధించాలి

## - మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**తిరుపతి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎం జగన్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగ ఓట్ల అక్రమాలపై పెద్ద దొంగను వదిలి చిన్న హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించకుంటే 2024 ఎన్నికల్లో అధికార వైకాపా నేతలు దొంగ ఓట్లు, దౌర్జన్యాలతో గెలవాలని చూస్తున్నారని,తిరుపతి ఉప ఎన్నిక దొంగ ఓట్ల అక్రమాలకు సిఎం జగనే బాధ్యుడు అని ఆరోపించారు.రాయలసీమకు రాళ్ల వద్దని రాజధాని కావాలని డిమాండ్ చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి, ఎన్జీ రంగా స్ఫూర్తితో తిరుపతి రాజధాని నగరం సాధిస్తామన్నారు. రాయలసీమ వాసులు అభివృద్ధి, రాజధాని సాధనకోసం గొంతెత్తాలని కోరారు. తిరుపతి రాజధాని కోసం మేధావులు, విద్యావేత్తలు, యువకులు పోరాటం చేయాలన్నారు.

# సిఎం జగన్‌లో చలనం లేదు: నక్కా ఆనంద్‌బాబు



**అమరావతి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** కలుషిత నీరు తాగి ప్రజలు చనిపోతున్నా, అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైనా సిఎంలో చలనం లేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. జగన్‌రెడ్డి అసమర్థత, వైకాపా ప్రభుత్వ చేతగానితనం కారణంగా రాష్ట్రంలో 'ఆరోగ్య విపత్తు' తలెత్తిందన్నారు.

గుంటూరు నగరంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కలుషిత మంచినీటి సమస్యపై సిఎం స్పందించాలన్నారు. కలుషిత మంచినీరు తాగి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కలుషిత మంచినీటి సమస్యపై సిఎం తక్షణమే స్పందించాలన్నారు. జగన్ అసమర్ధపాలనతో రాష్ట్రంలో ఆరోగ్య విపత్తు తలెత్తిందన్నారు. హెల్త్ ఎమర్జన్సీ ప్రకటించే పరిస్థితి వ్తే ప్రజలకు అండగా ఉంటామని మంత్రి చెప్పం సిగ్గుచేటన్నారు.

# దొంగ ఓట్లతో తిరిగి అధికారంలోకి రావడానికి సీఎం జగన్ కుట్ర చేస్తున్నారు

## బిజెపి ఎపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

### 20 నుంచి 29 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాపోరు యాత్ర



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైనాట్ 175 అనే సీఎం జగన్ నినాదం వెనుక పెద్ద కుట్ర ఉందని భారతీయ జనతాపార్టీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.అయిదేళ్ళ కొంచెం అభివృద్ధిని కుడా సీఎం జగన్ చేయలేదన్నారు. ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యత ఆయన కార్యచరణకు ఇవ్వలేదన్నారు.ప్రజలు ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు.విజయవాడలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రజాదరణ లేని సీఎం జగన్ అన్ని సీట్లు గెలుస్తామంటున్నారంటే ఆలోచించాలన్నారు.ఎటువంటి పన్నాగాల్లో ఉన్నారో గమనించాలన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలు,కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటుందన్నారు.వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్ల ద్వారా లబ్దిపొందాలని వైకాంగ్రెస్ ఆలోచిస్తుందన్పిస్తుందనాద్నరు,.అభ్యర్దులతో పాటు ఓటర్లును కుడా అధికార పార్టీ ఒక చోటు నుంచి మరో చోటుకు బదిలీ చేస్తుందంటూ తీవ్రంగా అభియోగించారు.పార్టీ నేతలు,కార్యకర్తలు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి,వీటిని నిలువరించాలన్నారు.ఈ నెల 20 నుంచి 29 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజాపోరు [illegible] నిర్వహిస్తామన్నారు.ప్రధాని [illegible] పాలన,నాయకత్వం పట్ల ఆకర్షితులై ఆరు జిల్లాల పారిశ్రామికవేత్తలు,ఇతర పార్టీల నాయకులు భారతీయ జనతాపార్టీలో చేరుతున్నారని తెలిపారు.ప్రకాశం ,చిత్తూరు జిల్లాల నుంచి ఏలూరి రామచంద్రారెడ్డి,కావూరి వాసు,ఐనాబత్తిన సుబ్బారావు,ఖాదర్‌వలీ సబ్బీ, రామచంద్రరెడ్డి తదితరులు ఈ సమావేశంలో బీజేపీలో చేరారు.వారందరికి పురందేశ్వరి కాషాయం కండువా కప్పి బిజెపిలో చేర్చుకున్నారు.ఈ సందర్భాన్ని ఉటంకిస్తూ రాష్ట్రంలో తమ పార్టీ ఎన్నికల నాటికి నిర్ణయాత్మకశక్తిగానే ఉంటుందన్నారు.రాష్ట్రంలో పొత్తుల అంశం అధిష్టానం పరిధిలోనిదన్నారు.నరేంద్రమోడీపై ఏపీ ప్రజలు పలు ఆశలు పెట్టుకున్నారన్నారు.

# బిజెపి ది పక్కా మైండ్ గేమ్ రాజకీయం

## - చంద్రబాబు బిజెపితో జతకట్ట రాదని టిడిపి వాళ్లే చెబుతున్నారు

## 20న విజయవాడలో వామపక్ష సదస్సు:సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త బ్యూరో** అటు దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుతో దివాళా తీయించిన ప్రధాని నరేంద్రమోదీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కా మ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ అనంతపురం సత్యసాయిజిల్లాల కార్యదర్శిలు జాఫర్, వేమయ్య యాదవ్‌లతో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి ప్రతిపక్ష పార్టీలతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడంలో ప్రధాని నరేంద్రమోదీ సిద్దహస్తుడని విమర్శించారు. 370 సీట్లు తామే గెలుస్తామని ఎన్డీయే కూటమి 4 వందల సీట్లకు పైగా విషయం సాధిస్తుందని మోదీ దేశమంతా ప్రచారం చేస్కుఉంటున్నాడని అదే పంథాలో సీఎం జగన్ వైనాట్ 175 అంటూ కాపీ కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఓటమి భయంతోనే సీఎం జగన్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపిలను వారి వారి నియోజకవర్గాల నుంచి బదిలీలు చేయడం అభ్యర్థులను మార్చడం డబ్బున్న వారిని పార్టీలోకి చేర్చుకోవడం జరుగుతోందని ఘాటుగా విమర్శించారు. ప్రదాని మోదీబ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ ఎన్డీయే కూటమిలో చేరాలని సాక్షాత్తు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను జైలుకు పంపిస్తానని బెదిరించడం దుర్మార్గమన్నారు. అంతేకాకుండా దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలను చీల్చే ప్రయత్నం చేస్తున్నాడని మండి పడ్డారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజెపిలో కలవకూడదని ఆ పార్టీ నాయకులే 90 శాతం మంది చెబుతున్నారని ఆ పార్టీలో చేరినంత మాత్రాన రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగదని ఏకరువు పెడుతున్నారన్నారు. అంతేకాకుండా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టించిన ఘటనలో బిజెపి ముఖ్య పాత్ర పోసించిందని టిడిపి వారే చెబుతున్నారు. కోర్టులో చంద్రబాబుకు అనుకూలంగా 71ఎ కేసులో తీర్పు రాకుండా అడ్డుపడింది. బిజెపి ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. దేశంలో ధరలు తగ్గిస్తామని, నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, బ్లాక్ మనీ అరికడతామని స్పష్టం చెప్పిన ప్రధాని నరేంద్రమోదీ ఒక్కటీ నెరవేర్చిన పాపాన పోలేదని విరుచుకుపడ్డారు. ఏపిలో ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, కడప స్టీల్ ఫ్యాక్టరీని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. మోదీ ఇచ్చిన హామీ అమలు చేసినట్లైతే నిరుద్యోగులకు ఈ పదేళ్లలో 20 కోట్ల ఉ ద్యోగాలు వచ్చి ఉండేవని గుర్తు చేశారు. అంతేకాకుండా 2022 లోపురైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, అప్పుల బారి నుంచి కాపాడుతామని, ఒక్క ఆత్మహత్య కూడా జరుగకుండా చూస్తానని హామీ ఇచ్చిన మోదీ ఆ దిశగా చర్యలు చేపట్టడంలో ఘోరంగా విఫలమయ్యాడని దుయ్యబట్టారు. బాధిత రైతులు నిరసన తెలిపేందుకు ఢిల్లీకి పయనమైతే ఆయా రోడ్డులో గుంతలు తవ్వి ట్రాక్టర్లను ఎక్కడికక్కడ నిలిపి వేశారని అసహనం వ్యక్తం చేశారు. బ్లాక్ మనీ వెలికి తీసి ప్రతి పేదవాడి అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పిన ప్రధాని మోదీ దేశాన్ని 156 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపికి ప్రత్యేక హోదా అమలు చేస్తామని ప్రధాని మోదీ తిరుపతి సభలో ప్రకటిస్తే ఎవరో చీటి ఇస్తే చదివాడని సాక్షాత్తు కేంద్ర మ ంత్రి కిషన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై ఇన్‌కం ట్యాక్స్ రైడ్స్ చేయించడమే కాకుండా న్యాయ వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకుని మరోసారి అధికారంలోకి రావాలనే మోదీ ప్రయత్నం చేస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. బిజెపి హయాంలో ప్రజలకు ఏమేలు జరగలేదని దేశ వ్యాప్తగా 28 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్లకు ఊడిగం చేస్తూ కేవలం సంపన్నులకు దేశాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు.




# తెలంగాణలో హుక్కా పార్లర్లపై నిషేధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హుక్కా పార్లర్లపై నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసింది. ఇందుకు సంబందించిన బిల్లు సోమవారం అసెంబ్లీ, శాసనమండలిలో ఆమోదం పొందింది. సోమవారం శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రభుత్వ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హుక్కా మోజులో పడి యువత, కాలేజి పిల్లలు దూమపానం వ్యసనానికి బానిసలై పోతున్నారని ఆవేదన చెందారు.సిగరేట్ కంటే ఇది ఇంతో హానికరమని ఆయన అన్నారు. ఒక గంట హుక్కా పీల్చితే సిగరేట్ కంటే వంద రెట్లు పొగాకు అవశేషాలు ఊపిరితిత్తుల్లో పేరు కొంటాయని ఆయన తెలిపారు. హుక్కాలలో బొగ్గును ఉపయోగిస్తారని అది కాల్చినపుడు పొగాకు అవశేలే కాకుండా కార్బన్‌మోనాక్సైడ్ విడుదల అవుతుంది. ఊపిరితిత్తుల గుండె సంబంధమైనరోగాలు బొగ్గు వేడితో గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు వస్తాయని ఆయన తెలిపారు. కాన్సర్ కారక అవశేశాలు పెరగడం బొగ్గుపులుసు వాయువు కారణంగా బిపి పెరిగి గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది.ఇది వాతావర్ణకాలుష్యం కూడా పెంచుతుంది. ఇది తాగేవారికే కాదు వారితో వుండే చుట్టుపక్కల వారికి కూడా హుక్కా వల్ల కలిగే దుష్పరిణామలు ప్రభావంచూపుతుంది. హుక్కా పార్లర్ల నిషేధం అత్యవసరం అని ముఖ్యమంత్రి అభిప్రాయమని కెబినెట్ నిర్ణయంకు చట్టరూపం ఇవ్వడానికి ఆమోదించాలని శ్రీధర్‌బాబు కోరారు. హుక్కా బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినదని స్పీకర్ అన్నారు.

# ‘బిహైండ్ వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్ 2023’ అవార్డులు




ప్రతిష్టాత్మక ‘బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమర్స్’ ఈవెంట్ అనేక మంది ప్రముఖ స్టార్స్ సమక్షంలో చాలా గ్రాండ్‌గా జరిగింది. విమర్శకుల శ్రంసలు, కమర్షియల్ హిట్ అందుకున్న నాచురల్ స్టార్ నాని ‘హాయ్‌నాన్న’ చిత్రం 3 అవార్డులను గెలుచుకుంది.. హాయ్ నాన్నలో తన పాత్రకు ప్రశంసలు అందుకున్న నాని, ఇపుడు ‘బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ యాక్టర్ ఇన్ ఎ లీడ్ రోల్ 2023 అవార్డును అందుకున్నారు. మృణాల్‌ఠాకూర్, హాయ్ నాన్నలో తన అద్భుతమైన నటనకు గానూ ‘బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్’ ఉత్తమ నటి అవార్డును అందుకుంది.. తన అద్భుతమైన విజన్ హాయ్‌నాన్నను డైరెక్టు చేసిన దర్శకుడు శౌర్యవ్ 2023 ‘బిహైండ్‌వుడ్స్ గోల్డ్ హాల్ ఆఫ్ ఫేమ్ ఫిల్మ్ మేకర్’ అవార్డును అందుకున్నారు. హాయ్ నాన్న చిత్రం థియేటర్లలో విడుదలైన తర్వాత యునానిమస్‌గా పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది.. ఓటిటి విడుదలైన తర్వాత ఈచిత్రం అద్భుతమైన స్పందనతో టాప్‌ట్రెండ్‌లో ఉంది.. మనసుని హత్తుకునే కంటెంట్, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్, బ్రిలియంట్ టెక్నికాలిటీస్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిన ఈచిత్రం అనేక ఇతర అవార్డును గెలుచుకోబోతోంది.. హాయ్ నాన్న చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.



## ‘గామి’ కోసం వెయిట్ చేస్తున్నా: నాగ్‌అశ్విన్




మాస్కా దాస్ విశ్వక్‌సేన్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ‘గామి’.. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈచిత్రం ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో అందరి ప్రశంసలు అందుకుంది.. క్రౌడ్‌ఫండ్‌తో తెరకెక్కిన ఈచిత్రం మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న విడుదలకు సిద్ధమవుతోంది.. రిలీజ్‌డేట్ పోస్టర్ కూడా ప్రేక్షకుల్లోచాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది.. పోస్టర్లను ఇష్టపడిన స్టార్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్, మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న విశ్వక్‌సేన్‌ను అఘోరాగా చూపించాలనే ఆలోచనని అభినందిస్తూ ఈసినిమాను చూడాలని కోరికను వ్యక్తం చేశారు.. చాలా ఓపికగా చాలా ప్రేమతో ఎంతోకాలం శ్రమించి, సాధించారు.. సినిమా కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను..అని పేర్కొన్నారు.గామి మార్చి8న థియేటర్లలోఅని ఇన్‌స్టాగ్రామ్‌లో నాగ్‌అశ్విన్ పోస్ట్‌పెట్టారు.

## ‘రజాకర్’ ట్రైలర్ లాంచ్ ఈవెంట్

బాబీ సింహా, వేదిక, అనుస్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించినచిత్రం ‘రజాకర్’.. ఈ చిత్రం నుంచి అల్‌రెడీ భారతి భారతి ఉయ్యాలోఅనే పాటను రిలీజ్ చేశారు. టీజర్‌ను కూడా విడుదలచేశారన్న విషయం తెలిసిందే. మార్చి 1న ఈ చిత్రాన్ని దక్షిణాది భాషలైన తెలుగు,తమిల, కన్నడ, మలయాళంతోపాటు మరాఠీ, హిందీ భాషల్లో సినిమాను విడుదలచేస్తు న్నారు. తాజాగా ఈచిత్రానికి సంబం ధించి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. దర్శ కేంద్రుడు కె.రాఘవేం ద్రరావు మాట్లా డుతూ, రజాకార్ లాంటి చిత్రాన్ని నిర్మించిన గూడూరు సత్యనారా యణరెడ్డి గారికి థాంక్స్ అన్నారు. చరిత్ర గురించి యువతకు చెప్పా లని ఈచిత్రాన్ని తీశారన్నారు.. ఎంతో మంది త్యాతాలు చేస్తే ఈరోజు మనం ప్రశాం తంగా ఉన్నామని తెలిపారు. చరిత్రను ఇలా దృశ్యరూపంలో చూపిస్తే మరింతగా అర్థం అవుతుందన్నారు.



ట్రైలర్‌నుచూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో కథా రచయిత భారవి, రాధా మనోహర్‌దాస్, దర్శకుడు యాటా సత్యనారాయణ, నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, సుద్దాల అశోక్‌తేజ, అనసూయ, కెమెరామెన్ రమేష్ తదితరులు మాట్లాడారు.

## అందాల ‘నిధి’




నిధి అగర్వాల్...అందానికి అందం,, వేడెక్కించే చూపుల హొయలు ఆమె సొంత మని అంటుంటారు.. గ్లామర్‌ప్రపంచంలో ఎలా ఫోకస్‌అవ్వాలో , టెక్నిక్ పట్టుకుని కెరీర్‌లో దూసుకుపోతోంది.. చిట్టి పొట్టి దుస్తుల్లో , బికినీ అందాల్లో స్కిన్‌షోతో యూత్ ఇట్టే ఆకట్టుకుం టోందీ భామ.. అంతేకదు వేడిపుట్టించే ఫొటోషూట్లతో ఇన్‌స్టాను నింపే స్తోంది..అందుకోసం కొత్తతరహా ట్రీట్ ఇస్తోంది.. తాజాగా ఈ బ్యూటీ కిల్లర్‌న లుక్‌కు యూత్ ఫిదా అయ్యింది. గిరిజన బ్యూటీగా ముస్తాబై ఫొటోషూట్ చేసింది.. ముక్కుకు పుడక, చెవులకు బుట్టలు, చేతికి కడియాలు నెక్‌పై డిజైనర్ చెయిన్ ఇవన్నీ నిధిఅగార్వల్‌ను నిజంగా గిరిజన యువతిగా కన్పించేలా చేశాయి.. నుదుటిన నల్లటి బొట్టు, కళ్లకు కాటుక పెదాలకు రాసిన ఎరుపు రంగు లిప్‌స్టిక్ చూస్తుంటే అసలు ‘నిధి’ అందం కుర్రాళ్లను మత్తెక్కిం చటం ఖాయం ..అనే కామెంట్లు విన్పిస్తున్నాయి. కెరీర్ పరంగా చూస్తే అమ్మడు ‘హరిహర వీరమల్లు’ ఉంది.. అదేవిధంగా ప్రభాస్ సరసన ‘రాజాసాబ్’లో అవకాశం అందుకుంది.

## యూత్ ఎంజాయ్ బాగా చేస్తారు.

**సందీప్ కిషన్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ‘ఊరుపేరు భైరవ కోన’.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. కావ్యథాపర్, వర్షబొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిస్ స్కేల్‌లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్‌క్రియేట్ చేసింది.. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు విఐ ఆనంద్ మీడియాతో మాట్లాడారు.**

**ఊరు పేరు భైరవ కోన ప్రాజెక్టుఎలా మొదలైంది?**

టైగర్‌తర్వాత నేను సందీప్ కలిసి మరో సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాం.. డిస్కో రాజా తర్వాత ఈకథ రాసుకునే సమయం దొరికింది.దీంతోపాటు మరో కథ కూడ ఉంది.. ఈ రెండు ఐడియాలను సందీప్‌కి చెప్పినపుడు ఊరుపేరు భైరవకోన కథ బాగుందన్నాడు.. నాకు కూడ ఈ కథ చేస్తు కొత్తగా ఉంటుందని అన్పించింది. ఒక ట్రెండ్ సెట్ చేసేలా ఉంటుందని ఫిక్స్ చేశాం. సందీప్ ఇప్పటిదాకా సూపర్ నాచురల్ ఫాంటసీ జోనర్ చేయలేదు.ఆయనకు కూడ కొత్తగా ఉంటుంది.. నిజానికి హాస్య మూవీస్‌లో ప్రొడక్షన్ నెం1 ఊరుపేరు భైరవకోన ..మా మంచి కోరే వ్యక్తి అనిల్‌గారు. ఆయన ఈప్రాజెక్టులోకి వస్తే బాగుంటుందని కోరుకున్నాం.. అలా అనిల్ గారు జాయిన్ అవ్వటంతో జర్నీ స్టార్ట్ అయ్యింది.



**ఇందులో కర్మసిద్ధాంతం, గరుడ పురాణం నేపథ్యం ఎలా ఉండబోతోంది?**

కథ రాసిన తర్వాత డైలాగులు రైటింగ్ టైంలో కొన్ని టైటిల్స్ అనుకున్నాం.. అందులో ఊరుపేరు భైరవకో.. యాప్ట్ అన్పించి ఫిక్స్‌చేశాం. టైటిల్ మైథాలజీ టచ్ ఉంది.. ఈ కథలో కూడ కర్మ సిద్ధాంతం, గరుడపురాణం, శివదండం లాంటి నేపథ్యాలు ఉన్నాయి కాబట్టి ఈ టైటిల్‌సరిగ్గా సరిపోతుంది.. కర్మసిద్ధాంతం నియమంలోనేఈ కథ ఉంటుందఇ.. మనం చేసిన కర్మ వేరే విధంగా తిరిగివస్తుంది.. స్టోరీలైన్‌లోనే ఈ ఫిలాసఫీ ఉంటుంది.. లైఫ్, డెత్ గురించి నాకుచాలా ఆసక్తి.. చనిపోయిన తర్వాత ఆత్మ ప్రయాణం గరుడ పురాణంలో వివరంగా ఉంది.. ఈ జర్నీచాలా ఆసక్తిని కల్గించింది.

**మేకింగ్ సమయంలో ఏమైనా ఒత్తిడికి గురయ్యారా?**

ఒత్తిడిఅయితే ఉంది.. ఎంత గొప్ప కథ చెప్పినా, ఎంత పేరువచ్చినా ఫైనలనగా కమర్షియల్ సక్సెస్ కావాలి.. ఊరు పేరు భైరవకోన పెద్ద కమర్షియల్ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది.. నా కెరీర్ లోనే బిగ్గర్‌ఓపెనింగ్ భైరవకోనకు రావటం చాలా ఆనందంగా ఉంది.

**ఈసినిమాలోఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు?**

ఈసినిమాకు ప్రొడక్షన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవు.. ఎక్కడా రాజీపడకుండా చాలా గ్రాండ్‌గా రూపొందించాం.. అలాగే ఎక్కడా కూడా వృధా చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం.. అనిల్,రాజేష్‌గార్లు కథను చాలా బలంగా నమ్మి కావాల్సిన ప్రతిదీ అందించారు. ఇది యూత్, ఫ్యామిలీతోపాటు అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా.

**ఫన్‌ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా ఉంటుంది?**

ఇందులో వెన్నెల కిశోర్ ట్రాక్ భలే వర్కవుట్ అయ్యింది. డాక్టర్ నారప్ప అనే హిలేరియస్ క్యారెక్టర్ చేస్తున్నారు. అలాగే వైవా హర్ష పాత్రలో కూడా ఫన్ ఎలిమెంట్ భలేకుదిరింది..

**మీరు పరిశ్రమకు వచ్చి పదేళ్లు అవుతుంది.. ఈ ప్రయాణం ఎలా అన్పించింది?**

జర్నీ ఆనందంగా ఉంది.. అయితే ఇంకోమూడు ఫిల్మోగ్రఫీలో యాడ్ అయివుంటే బావుండేదని పిస్తుంటుంది.. నాచేతిలో లేని పలుకారణాల వలనే కొన్ని ప్రాజెక్టులు ఆలస్యమయ్యాయి..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

నిఖిల్‌తో ఓ సినిమా చర్చల్లోఉంది.. కథ రాస్తున్నాను. అలాగే ఓపెద్ద హీరోకి కథరాస్తున్నాను.. వాటి వివరాలు త్వరలోనే తెలియజేస్తాను.

## ‘అక్కడ వారు ఇక్కడ ఉన్నారు’



త్రివిక్రమరావు కుందుర్తి నిర్మిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం ‘అక్కడ వారు ఇక్కడ ఉన్నారు’. మూవీ పోస్టర్ లాంచ్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు.. టిఎఫ్‌సిసి ఛైర్మన్ ప్రతానిరామకృష్ణగౌడ్, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఉపాధ్యక్షుడు గురురాజ్. నిర్మాత, దర్శకుడు త్రివిక్రమరావు కుందుర్తి, నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ప్రతాని మాట్లాడుతూ, టైటిల్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. త్రివిక్రమరావుగారికి ఇది మొదటి సినిమా అయినా ఇంతమంది ఆర్టిస్టులతో పనిచేయించుకోవటం గొప్ప విషయం అన్నారు. దర్శకుడు త్రివిక్రమరావు మాట్లాడుతూ, ఈసినిమా సక్సెస్ అయి ప్రేక్షకుల ఆశీస్సులు ఎపుడూ మా టైంపైఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## తండ్రి, కొడుకుల మధ్య బంధం

మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రై.లి, అన్నపరెడ్డి స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న సరికొత్త చిత్రం లవ్ యువర్ ఫాదర్.. మనిషా ఆర్ట్స్ ఆండ్ మీడియా ప్రై.లి. గతంలో శుభలగ్నం, యమలీల, మాయలోడు, వినోదం లాంటి హిట్ సినిమాలు తీసింది.. ఇపుడు ఈసంస్థ శ్రీ హర్ష , కషిక కపూర్ హీరో హీరోయిన్లుగా పవన్‌కేతరాజు దర్శకత్వంలో కిశోర్ రాఠీ, మహేష్‌రాఠీ ప్రొడ్యూసర్లుగా నిర్మిస్తున్నారు.. ఈ మూవీ పూజాకార్యక్రమాలు మల్లారెడ్డి కాలేజీఓల చాలా ఘనం గా జరిగాయి.. కళాశాల మెంబర్ కామకూర శాలిని, సిఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ గోపాలరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొనానరు.. ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి కాలేజీ, హాస్పిటల్ ఛైర్మన్‌డాక్టర్ భద్రరెడ్డి, మల్లారెడ్డి హెల్త్‌సిటీ ఎండి సిహెచ్ ప్రీతిరెడ్డి, ఏ.రామస్వామి, హీరో శ్రీహర్ష రియా, దర్శకుడుపవన్ కేతరాజు, నిర్మాతలతోపాటు అన్నపురెడ్డి సామ్రాజ్యలక్ష్మి, ఎస్పి చరణ్, మణీంద్ర కుమార్, పలు వురు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. నిర్మాత మహేష్ రాఠీ మాట్లాడుతూ, 1983 నుంచి ఇప్పటి వరకు మా మనిషా యాక్షన్ మీడియా ప్రై.లి. సంస్థ విజయవంతంగా రన్‌అవుతూ ఉందన్నారు.. ఈ చిత్రం ఒక మంచి తండ్రి కొడుకుల మధ్యనున్న ఎమోషన్స్, బాండింగ్‌ను చూపించేలా ఉంటుం దన్నారు. 8 నెలలుగా స్క్రిప్టును డెవలప్‌చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీహర్ష, రియా, ఏ రామస్వామిరెడ్డి, దర్శకుడు పవన్ కేతరాజు, డిఒపి మణీంద్రకుమార్ తదితరులు మాట్లాడారు.



## ‘ఆపరేషన్ వాలెంటైన్’లో తాన్యశర్మగా రుహాని శర్మ

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్టు ‘ఆపరేషన్ వాలెంటైన్’.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రమోషన్‌కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఐఎఎఫ్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు.. మానుషి చిల్లర్ రాడార్‌అధికారిగా నటిస్తోంది.. టాలెంటెడ్ యాక్ట్రెస్ రుహాని శర్మ కూడ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తోంది.. తాజాగా మేకర్స్ రుహాని శర్మను తాన్యశర్మగా పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఎయిర్‌ఫోర్స్ పైలెట్ యూనిఫాంలో డైన మిక్‌గా కన్పించింది . ఈచిత్రం దేశంలోని వైమానిక దళవీరుల అలుపెరుగని పోరా టాన్ని, దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొనే సవాళ్లను అద్భుతంగా చూపించ బోతోంది.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహిస్తున్నారు. సోనీ పిక్చర్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మిస్తున్నాయి. గాడ్ బ్లెసన ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్), నంద కుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. ఈచిత్రం మార్చి1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.




## సీరియస్ ఆపరేషన్‌ను కామెడీ చేసిన ‘చారి 111’

చారి,..బ్రహ్మచారి. రుద్ర నేత సీక్రెట్ సర్వీస్ ఏంజెంట్ సైలెంట్‌గా హ్యాండిల్ చేయాల్సిన కేసును వయలెంట్‌గా హ్యాండిల్‌చేయటం అతని నైజం. అతడిని ఏజెంట్ 111 అని పిలుస్తారు. బాండ్. జేమ్స్‌బాండ్ టైపులో తనను తాను చారి బ్రహ్మచారి అనిపరిచయం చేసుకోవటం చారికి అలవాటు. ఒక సీరియస్ ఆపరేషన్‌నుకామెడీగా మార్చేస్తాడు అతడు..ఆ తర్వాత ఏమైందనేది సిల్వర్‌స్క్రీన్ మీద చూడాలి.. వెన్నెల కిశోర్ హీరోగా నటించిన ఈచిత్రం చారి 111. సంయుక్తా మూవీస్ విశ్వనాధన్ హీరోయిన్, టీజీ కీరినతకుమార్ దర్శకత్వం వహించారు. సుమంత్ హీరోగా మళ్లీ మొదలైంది. వంటి ఫీల్‌గుడ్ ఎంటర్ టైనర్ తీసిన తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రమిది.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై ఆదితి సోనీ నిర్మిస్తున్నారు.. మురళీ శర్మ ప్రధాన పాత్రధారి,, మార్చి 1న థియేటర్లల్లో విడుదల కానుంది.. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఎలాంటి కెమికల్, బయోలా జికల్ వెపన్స్ తయారుచేయ కూడదని 1992లో ఇండియా పాకిస్థాన్ జాయింట్‌అగ్రిమెంట్ చేసుకు న్నారని మురళీ శర్మ చెప్పే డైలాగులతో ట్రైలర్ ప్రారంభమైంది.. సీరియస్‌గా కన్పిస్తూ నవ్వించే గూఢచారిగా వెన్నెల కిశోర్‌నవ్వించనున్నారు.. ఈ చారి 111 ట్రైలర్ చివరలో వయలెన్స్, వయ లెన్స్ ఐ లైక్‌ఇట్ ఐ డోంట్ అవాయిడ్ బట్ వయలెన్స్ డజెంట్ లైక్ మి.. అందుకే అవాయిడ్ చేస్తున్నా ..అంటూ కేజీఎఫ్‌లో రాకీబాయ్ టైపులో వెన్నెల కిశోర్ చెప్పిన డైలాగ్ థియటర్లలో విజిల్స్ వేయించటం గ్యారెంటీ అని మేకర్స్ అంఉటనానరు. సంయుక్తా మీనన్ చాలా అందంగా కన్పించింది.. ట్రైలర్ జస్ట్ శాంపిల్ మాత్రమే అని, సినిమాలో దీనికి మరింత వినోదం ఉంటుందని దర్శకుడు టీజీ కీర్తికుమార్ , నిర్మాత ఆదితి సోనీ తెలిపారు.. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని అన్నారు.



## అందుకే ‘డ్రిల్’ పేరు పెట్టాం...

**డ్రీమ్ టీమ్ బ్యానర్స్‌పై దర్శక,నిర్మాత, కథానాయకుడు హరనాథ్ పొలిచెర్ల చేసిన క్రైమ్ థ్రిల్లర్ మూవీ ‘డ్రిల్’. కారుణ్య చౌదరి హీరోయిన్‌గా , భవ్య, నిషిగంధ ప్రధానపాత్రల్లో తనికెళ్లభరణి, రఘుబాబు,జెమినీ సురేష్, కోటేశ్వరరావు, సత్తన్న, విశ్వ జబర్దస్త్ ఫణి ప్రధాన తారాగణంగా చేసిన డ్రిల్‌మూవీ అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న గ్రాండ్‌గా విడుదల కానుందఇ.. ఈసందర్భంగా హరనాధ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

చిన్నతనం నుంచి సినిమాలంటే ఇష్టం. ఆ ఇష్టంతోనే 8వ తరగతి నుంచే నాటకాలు వేయటం ప్రారం భించా... ఆ తర్వాత పలు పరిషత్ ప్రదర్శనలుకూడా ఇచ్చాను.. అమెరికాలో డాక్టర్‌గా బిజీగా ఉన్నపుడు ఒకరోజు అసలు మన లక్ష్యం ఏంటి? మనం వెళ్తున్న దారేమిటీ అని ఆలోచించా.. మళ్లీ నటనవైపు మళ్లాను.. కన్నడలో కూడ కొన్ని సినిమాల్లో చేశాను.. తెలుగులోకెప్టెన్ రాజా ప్రతాప్, టిక్‌టిక్, చంద్రహాస్, తదితర ఎనిమిది సినిమాలు తీశాను... హోప్‌సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది.. అమెరికాలో డాక్టర్ వృత్తిలో ఎంతో బిజీగా ఉన్నా, ఎప్పటికపుడుసినిమా అప్‌డేట్స్ తెలుసుకుంటాను.. ఈసినిమా విషయానికొస్తే ఇదొక క్రైవమ్‌బేస్డ్ మూవీ.. ఇందులో లవ్ జిహాదీ అనేది కొంతభాగం మాత్రమే.నేను పోలీసు ఆఫీసర్ పాత్ర చేశాను.. నా వృత్తిలోభాగంగా చేధించే కేసుల్లో ఈ లవ్ జీహాదీ అనేది ఒక కేసు.. నా ప్రతిసినిమాలో కమర్షియల్ కంటెంట్‌తోపాటు మెసేజ్ ఉండేలా చూసుకుంటాను.. అయితే గొప్పగొప్ప మెసేజ్‌లు చెప్పేస్థాయి కాదు నాది... కానీ సమాజం పట్ల కళాకారుడిగా నాకు బాధ్యత ఉంటుంది. దాన్నిమాత్రం ప్రతి క్షణం గుర్తుపెట్టుకుంటాను. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డాం.. ఫస్ట్‌కాపీ చూశాక అన్నీ మర్చిపోయాం.. డ్రిల్ అనేది ఒక ఆయుధం.. హత్యలుచేసే మనస్తత్వం ఉన్నవారు ఒక్కోసారి స్పెసిఫిక్‌గా కొన్ని ఆయు ధాలను వాడతారు. అలాగే ఈసినిమాలో హంతకుడు కూడ డ్రిల్లింగ్ మిషన్‌ను వాడి అందరినీ చంపుతుంటాడు.. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచటం కోసం డ్రిల్ అని పెట్టాం.. ఈ సినిమా అందరికీ నచ్చేలా ఉంటుంది.. ఇలాంటి క్రైమ్ థ్రిల్లర్ సినిమాకు కెమెరా చాలా కీలకం. మా సంగీత దర్శకుడు డిఎస్ఎస్‌కె అటు సాంగ్స్ పరంగా, ఇటు సిట్యువేషన్ పరంగా బ్యాగ్రౌండ్ పరంగా అద్భుతమైన సంగీతం అందించారు.. ఈనెల 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్నాం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం ఉంది.



# చెక్కిళ్ల అందానికి..



చాలామంది మేకప్ చేసుకునేటప్పుడు చెక్కిళ్లు/ బుగ్గలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే మేకప్‌తో కాకుండా సహజ సిద్ధంగా కూడా అందమైన చెక్కిళ్లను సొంతం చేసుకోవచ్చు. అదెలాగంటే..


**అరటితో...**
బాగా పండిన అరటిపండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత కాస్త గోరుమెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది.



బుగ్గల్ని ప్రకాశవంతంగా, మృదువుగా మార్చుతుంది.

**బీట్‌రూట్‌తో....**
బీట్‌రూట్ రసంలో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకి అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం సహజసిద్ధంగా మంచి రంగుని సంతరించుకొంటుంది. అలాగే చెక్కిళ్లు కూడా గులాబీ రంగులోమెరిసిపోతాయి.

**నిమ్మ, కీరాదోస రసంతో...** నిమ్మరసం, కీరాదోస రసం కొద్ది మోతాదులో తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకుంటే చెక్కిళ్లకు కొత్త కళ వస్తుంది.



**పండ్లతో ప్యాక్స్...**
సాధారణంగా ఫేషియర్ చేసుకొన్నప్పుడు లేదా చర్మం మెరుపు కోసం వివిధ ఫేస్‌ప్యాక్స్ వేసుకొంటూ ఉంటారు. అయితే ఇందుకు ఉపయోగించే ఫ్రైట్స్ ప్యాక్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కిళ్లకు సహజసిద్ధమైన ఎరుపుదనాన్ని తీసుకురావచ్చు.

**టొమాటోలతో..**
రెండు టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకుంటే ఆశించిన ఫలితాలు పొందచ్చు. ▢

# ప్రధాని మనసు గెలిచిన కరిమన్ పాట

**భారత్ అంటే విదేశీయులు ప్రత్యేకమైన అభిమానం చూపుతుంటారు. ముఖ్యంగా ఇక్కడి కట్టూబొట్టూ, సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల్ని కొందరు విదేశీ మహిళలు పాటించడం చూస్తుంటాం. అంతెందుకు.. ఇక్కడి పండగలు, ప్రత్యేక సందర్భాల్ని సెలబ్రేట్ చేసుకునే వారూ లేకపోలేదు.** అలా ఈజిప్ట్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఇటీవలే జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అక్కడ స్థిరపడ్డ భారతీయులే కాదు. ఈజిప్షియన్లూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక ఈజిప్ట్‌కు చెందిన ఓ అమ్మాయైతే ఏకంగా దేశభక్తి గీతాలాపన చేయడం విశేషం. భారతీయులై కాదు. ప్రధాని మోదీని సైతం ఆకట్టుకున్న ఆమె పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు ఇక్కడి పండగలతో పాటు స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల్నీ పెద్ద ఎత్తున జరుపుకోవడం చూస్తుంటాం. అలా ఈజిప్ట్ రాజధాని కైరోలోని భారత రాయబార కార్యాలయంలో ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో అక్కడ స్థిరపడ్డ భారతీయులే కాదు. ఈజిప్ట్ వాసులూ ఎక్కవ మంది పాల్గొన్నారు. వారిలో కొందరు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబవగా, మరికొందరు దేశభక్తి ఉట్టిపడేలా మువ్వన్నెల్లో రూపొందించిన దుస్తులు ధరించారు. 'దేశ్ మూనా రంగీలా' అంటూ....

ఇక ఈ వేడుకల్లో భాగంగా.. జెండా ఎగరేసిన అనంతరం కోలాటం, డ్యాన్స్, ఆటపాటలు.. వంటి సాంస్కృతిక కార్యక్రమాలూ నిర్వహించారు. ఇందులో కొందరు ఈజిప్షియన్ అమ్మాయిలు పాల్గొని తమ డ్యాన్స్‌తో అదరగొట్టారు. అయితే కరిమన్ అనే అమ్మాయి పాటినదేశభక్తి గీతం వేడుకల్లో హైలైట్‌గా నిలిచిందని చెప్పచ్చు. విదేశీయురాలే అయినా భారతీయతను ప్రతిబింబించేలా గాగ్రా ఛోళీలో ముస్తాబైందామె. తలపై నుంచి వెయిల్ ధరించి వేదిక మీదకొచ్చిన ఆమె. 'దేశ్ రంగీలా రంగీలా.. దేశ్ మేరా రంగీలా' అనే దేశభక్తి గీతాన్ని ఆలపించింది. తన అద్భుతమైన గాత్రమే కాదు.. ఎక్కడా తడబడకుండా స్పష్టంగా పదాలు పలుకుతూ, హిందీ బాగా వచ్చిన వారిలా అనునయించడం అందరినీ కట్టిపడేసింది. ఇక ఈ అమ్మాయి పాట పాడిన వీడియోను కైరోలోని భారత రాయబార కార్యాలయం తమ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో పోస్ట్ చేయడంతో కరియన్ గాత్ర నైపుణ్యాలు విశ్వవ్యాప్తమయ్యాయి. ఈ వీడియో చూసిన ప్రధాని మోదీ ఈ యువ గాయన్ని ప్రశంసల్లో ముంచెత్తారు. ఇదే వీడియోను ఎక్స్‌లో రీట్వీట్ చేస్తూ.. ఈజిప్ట్ అమ్మాయి కరిమన్ పాట ఎంతో మధురంగా ఉంది. ఆమెకు అద్భుతమైన భవిష్యత్తు ఉంది. అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. ప్రస్తుతం కరిమన్ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



కరిమన్

**జెన్నా నోట.. బాలీవుడ్ పాట! ...**
ఇప్పుడే కాదు.. గతంలోనూ ఈజిప్షియన్లు భారత్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. గతేడాది జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ కొందరు ఈజిప్ట్ అమ్మాయిలు భారత దేశభక్తిని ప్రతిబింబించేలా నృత్య చేసి ఆకట్టుకున్నారు. ఇక గతేదాది జూన్‌లో రెండు రోజులు పర్యటన కోసం ఈజిప్ట్ వెళ్లారు మోదీ. ఆ సమయంలో కొందరు ఈజిప్ట్ మహిళలు సంప్రదాయ చీరకట్టులో మోదీకి స్వాగతం పలికారు. వీరిలో జెన్నా అనే అమ్మాయి 'షోలే' సినిమాలోని 'యే దోస్తీ హమ్ నహీ తోడేంగే' అనే పాట పాడి ప్రధానిని ఆకట్టుకుంది. 'జెన్నా.. నువ్వు ఈజిప్ట్ అమ్మాయివా.. భారతీయురాలివా అనేది ఎవరూ చెప్పలేరు.. అంత అద్భుతంగా ఉంది నీ గాత్రం. అంటూ ప్రశంసించారు మోదీ. నాకు చిన్న వయసు నుంచే హిందీ పాటలంటే చాలా ఇష్టం. ఆరేళ్లున్నప్పట్నుంచే బాలీవుడ్ పాటలు వింటూ ఎంజాయ్ చేసేదాన్ని గత 12 ఏళ్లుగా ఈ అలవాటుని కొనసాగిస్తున్నా. మోదీజీని కలుసుకోవడం, ఆయన ఎదుట ఓ పాపులర్ హిందీ పాట పాడడం మార్చిపోలేని అనుభూతి. ప్రధానికి నా పాట నచ్చిందనుకుంటున్నా. ఒక్కసారైనా భారత్‌ను సందర్శించాలన్నది నా కోరిక. దీన్ని త్వరలోనే నెరవేర్చుకుంటా. అంటూ ఆ సందర్భంలో తన ఆనందాన్ని పంచుకుంది జెనా.




జెన్నా

# మనసు భారం పెంచొద్దు !

**ఎంతో కష్టపడి ఓ వంట చేస్తాం. ప్రాజెక్టు పూర్తిచేస్తాం. దానికి గుర్తింపు ఆశించడం మామూలేగా! దొరక్కపోతే మనసు చిన్నబుచ్చుకుంటుంది కదూ! కానీ బయటపెట్టం నెలసరిసమయంలో మెనోపాజ్‌లోనో. హార్మోనులన్నీ మూకుమ్మడిగా దాడిచేఉస్తాయి. కోపం తన్నుకొస్తుంది. ఆకారణంగా ఏడవాలనిస్తుంది. అకారణంగా ఏడవాలనిపిస్తుంది. అయినా అణచిపెట్టేస్తాం. కానీ ఇవన్నీ వెదడు భారం పెంచుతాయని తెలుసా? ...**

* ఎవరో ఏదో అనుకుంటారు. నలుగురిలో చిన్నతనం అనుకుటాం. కానీ ఏడుపు, తెలియని వెలితి కూడా సహజ భావోద్వేగాలే. వాటిని అధిమి పెట్టి ముఖానికి నవ్వు పులుముకోవడం వల్ల ఆ భారమంతా మనసు మీదే పడుతుంది. అది పెరిగితే ఇతర మానసిక సమస్యలకు దారి తీయొచ్చు. కాబట్టి. అర్థం చేసుకునే వారితో పంచుకోండి. లేదూ మీకు మీరే ఉత్తరంలా రాసుకున్నా సరే.. కానీ బయట పెట్టేయండి.



* సంతోషాన్ని నలుగురికీ పంచాలి. దు:ఖాన్ని లోపల దాచుకోవాలి.. మనకు చెప్పే మాటే ఇది. మీరంటే మీ నవ్వే కాదు. మీ బాధ కూడా! ఎవరితోనూ పంచుకోలేను అనిపిస్తే పక్కకు వెళ్లండి అంతేకానీ అదిమిపెడుతూ వస్తే బాధ కూడా పెరిగిపోతుంది. నెగెటివ్ ఆలోచనలు చుట్టు ముడతాయి. చెత్తబుట్ట ఎప్పకెప్పటికప్పుడు పడేయకపోతేఏమవుతుంది. ఇదీ అంతే కాబట్టి, ఎప్పటికప్పుడు మనసును ఖాళీ చేసుకోండి.
* బాధగా ఉంటుంది. కానీ బయటకు రాదు. మనసేమో భారంతో ఊపిరాడనివ్వదు. అలాంటప్పుడు ఓ ఎమోషనల్ సినిమాలో సన్నివేశమో చూడండి. మనసు కరిగి కన్నీరు బయటకు వస్తుంది. బయటపెట్టే చోటే లేదా? అయితే సెలవు తీసుకోండి. మరెక్కడికూ వెళ్లండి. కోపం పోగొట్టుకోవడానికి మేలు చేసే ఏ పనైనా చేసేయండి. అమ్మాయిలకు కోపం పనికిరాదు. ఏడుపు మంచిది కాదు అన్న మాటలను పక్కన పెట్టేయండి. నచ్చిన విధంగా బయటపెట్టేయండి. అప్పుడే అసలైన నవ్వు బయటికొస్తుంది. ▢

**చెలి చిట్కా**
బియ్యం పురుగులు పట్టి పాడవుతుంటే ఒక కిలో బియ్యానికి రెండు స్పూన్‌ల బోరిక్‌పాడర్‌ను కలిపివుంచితే పురుగులు చేరవు. అయితే తిరిగి వాటిని వంటకు వాడేముందు ఎక్కువసార్లు కడిగి బోరిక్‌పొడర్ వదిలిన తర్వాతే వంటకు ఉపయోగింప వలెను. ▢

# ఫోన్ ఇస్తున్నారా?

ఒక నిమిషం.. ఈ కాలంలో ఫోన్లూ టీవీలూ లేని ఇల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు. అయితే అవి పసిపిల్లలు ముఖ్యంగా రెండేళ్లలోపు వారి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయని తెలుసా? అదెలా అంటే.. ఇంటి, ఆఫీసు పని చేసుకోవటానికో లేదా పిల్లలు అన్నం తినట్లేదనో వారి దృష్టి మరల్చేందుకు టివినో ఫోనో చూపించటం మనలో కొందరు చేసే పని. కానీ దానివల్ల మనమే వాళ్ల మానసిక సామర్థ్యం దెబ్బతినటానికి కారణమవుతున్నాం. రెండేళ్లలోపు పిల్లలు వీటికి ఎక్కువగా అలవాటు పడిన వాళ్లలో 'ఎటిపికల్ సెన్సరీ బిహేవియర్' మొదలవుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. సెన్సేషన్ సీకింగ్ - అంటే, వస్తువులను పదే పదే తాకటం, వాసన చూడటం, ఊరికే నిరాశ చెదటం, చిన్న చిన్న శబ్దాలకూ చిరాకు పడుతుందడట. వంటి సమస్యల బారిన పడతారట. వాటితోపాటు మాటలు ఆలస్యంగా రావటం, ఆటిజం స్ప్రెక్టమ్ డిజార్డర్,ప్రవర్తనా సమస్యలు, నిద్రలేమి,ఏకాగ్రత లోపం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు లోపించటం, నెమ్మదిగా ప్రతిస్పందించటం.. వంటి లక్షణాలే వాళ్లలో కనిపిస్తాయట. అందుకే పరిస్థితులేవైనా సరే.. పసిపిల్లల్ని వీటిబారిన పడకుండా చూసుకోవాలి. వీలైతే కనీసం పిల్లలకు మూడేళ్లు నిండే వరకైనా టివిల జోలికి వెళ్లకుండా చూసుకోవాలి. ఫోన్లు వాడాల్సి వస్తే పిల్లలకు దూరంగా ఉండి వినియోగిస్తేననమంచిది. ఇలా చేయగలిగితే వారి బంగారు భవిష్యత్తుకు మనం బాటలు వేసినట్లే. ▢



# దంపతులు స్నేహితులుగా మారాలి..

స్నేహితులను జీవిత భాగస్వాములుగా చేసుకున్న వారు చాలామందే ఉంటారు. చిన్న చిన్న గిల్లి కజ్జాలతోపాటు తెలియని అన్యోన్యత వారి మధ్య కనిపిస్తూనే ఉంటుంది. అందుకే భార్యాభర్తల అవడానికి ముందు స్నేహితులుగా మారమంటారు నిపుణులు కూడా! మీ బంధంలోనూ స్నేహానికి చోటివ్వాలనుందా? అయితే ఈ సూత్రాలను పాటించేయండి.

**స్పేస్ ఇవ్వాలి..** ఎంత బెస్ట్ ఫ్రెండ్ అయినా కొన్ని విషయాల్లో సంయమనం పాటిస్తాం అవునా? వాళ్లు చెప్పే వరకూ కొన్ని విషయాల జోలికి వెళ్లం. భార్యా భర్తలూ అంతే! ఇద్దరూ ఒకటే అయినా.. ప్రతి విషయం చెప్పాలి. తెలియాలన్నట్లు ఉండొద్దు. అనుక్షణం అంటి పెట్టుకొని ఉండాలన్న తపనా వద్దు. ఎక్కడున్నా.. ఎంత దూరంలో ఉన్నా తన మనసులో నా స్థానం ప్రత్యేకం అన్న భావనతో ఉంటే చాలు. ఒకరికొకరు దగ్గరగా ఉన్నప్పుడు ఆత్మీయంగా మెలగాలి. అభిరుచులు, వ్యాపకాలు, స్నేహితులతో గడిపే సమయాన్ని ఇవ్వాలి.



దీనివల్ల ఇద్దరి భావోద్వేగాలూ నియంత్రణలో ఉంటాయి. వారి మధ్యా వాగ్వివాదాలు తగ్గుతాయి.

**అర్థం చేసుకోవాలి....** స్నేహితుల మధ్య దాపరికాలు అరుదు. కష్టం, సుఖం ఏదైనా వారి ముందే బయట పెడతాం. అవతలివాళ్ల సమస్యల్నీ త్వరగా గ్రహిస్తాం. అండగా నిలుస్తాం. అభిప్రాయాలు, అభిరుచులు వేరైనా.. వారి సరదాలు, సంతోషాలు, బాధలు అన్నింట్లో తోడుండి భరోసానిస్తాం. భార్యాభర్తల అనుభంధంలోనూ ఇదే సూత్రాన్ని పాటించాలి. అవతలి వారికి నచ్చే విషయాలను మాట్లాడండి. బాధల్ని, సంతోషాల్ని పంచుకోండి. అన్నిసార్లూ సమస్యలకు పరిష్కారం దొరకాలనేం లేదు. తోడున్నారన్న భరోసా దొరికినా చాలు. ఈ తీరు అలవాటైతే మీ బంధం కూడా ఆనందంగా సాగుతుంది.

**ఒకరికొకరుగా..** భారం ఒకరిపై పడుతుంటేనే కలహాలొస్తాయి. అందుకే నీవీ నావీ అంటూ కూర్చోక బాధ్యతలు బరువును ఇద్దరూ సమంగా పంచుకోవాలి. మంచీచెడులు చర్చించుకోవాలి. నీవల్లే.. నువ్వాలా చేయడం వల్లే ఈ సమస్య అంటూ ఒకరినొకరు నిందించుకోవడం కాదు ఇబ్బంది ఏదైనా, ఎవరి వల్ల వచ్చినా ఒకటిగా పరిష్కారాలు వెతకాలి. భేషజాలకు పోకుండా పొరపాటుకు క్షమాపణ చెప్పాలి. మన్నించగలగాలి. అవసరమైతే సర్దుకుపోవాలి. అప్పుడే ఆ సంసారంలో సంతోషం వెల్లివిరుస్తుంది. ▢

# బాత్రూమ్ మెరవాలంటే..

**ఇల్లు అందంగా, శుభ్రంగా ఉంటేనే ఇంటిల్లిపాదీ ఆరోగ్యంగా ఉంటాం.. ఈ విషయంలో మన ఆడవాళ్ల పాత్ర ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంత అందంగా తీర్చిదిద్దుతాం. మరి బాత్రూమ్ విషయమేంటి? శుభ్రంగానే ఉందా. అసలైన ప్రమాదం అక్కడే పొంచి ఉంటుంది. అనారోగ్య సమస్యలన్నీ అక్కడే మొదలవు తాయి. మరి ఈ జాగ్రత్తలు పాటిస్తున్నారా..!**

✦ అరిగిపోయిన సబ్బుముక్కలు, అయిపోయిన షాంపూ కవర్లు.. బాటిళ్లు, తలస్నానం చేస్తే రాలిన జుట్టును ఎప్పటికప్పుడు తీసేయాలి. లోపల ఒక చెత్తబుట్టను పెట్టి రెండు రోజులకోసారి శుభ్రం చేసినా మంచిదే.




✦ మనం స్నానం చేసేటప్పుడు గోడలపై సబ్బు, షాంపూ మరకలు పడి కొన్ని రోజులకు గోడలు మురికిగా మారతాయి. వీటిని శుభ్రం చేయడానికి మగ్గునీటిలో మూత వెనిగర్ వేసి గోడలపై చల్లాలి. పావుగంటాగి స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే మురికి పోయి మెరుస్తాయి.

✦ బాత్రూమ్ ఎప్పటికప్పుడు కడిగేస్తే మురికిగా మారదు. బేకింగ్ సోడా కలిపిన నీటిని టైల్స్ మీద చల్లి కాసేపాగి బ్రష్‌తో కగిగేస్తే సరి. సులువుగా శుభ్రం అవుతుంది. వాష్‌రూమ్ వాడిన ప్రతిసారీ ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్‌లో ఉంచాలి. దీనివల్ల లోపలి గాలి బయటికి పోయి తాజాగా ఉంటుంది.

✦ ఎప్పుడు విడిచిన దుస్తులు అప్పుడే బయటికి తీసేయాలి. లేకుండేతతతత ముక్క వాసన వస్తుంది. వీటితో పాటు లోపల తడి లేకుండా చూసుకోవాలి. మాప్‌స్టిక్‌తో తుడిస్తే క్రిములు వృద్ధి చెదవు. ▢

# మహిళల్లో థైరాయిడ్ సమస్య..

**మహిళల్ని ఇబ్బంది పెట్టే ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. పిరియడ్స్ రెగ్యులర్‌గా రాకపోవడం, బరువు పెరగడం, ఇతర అనారోగ్యాలు.. ఇలా ఒక్కటేమిటి థైరాయిడ్‌తో వచ్చే ఆరోగ్య సమస్యలు అనేకం. దీన్ని అదుపులో ఉంచుకోవడం ఎలా? వంటి విషయాలు తెలుసుకుందాం..**

**లోపాలేమిటి? ...** కొన్ని శారీరక లక్షణాల ద్వారా థైరాయిడ్‌ను గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. ఆకలి లేకపోవడం, బరువు పెరగడం, త్వరగా అలసిపోవడం, మలబద్ధకం, నెలసరి క్రమం తప్పడ, జుట్టు విపరీతంగా రాలడం, చర్మం పొడిగా మారడం, చలికి తట్టుకోలేకపోవడం, వంటివి కనిపిస్తే దానిని హైపో థైరాయిడిజంగా భావించాలి. సరిగానే తింటున్నా విపరీతంగా బరువు తగ్గడం, నిద్ర పట్టక పోవడం, చేతులు వణకడం, మానసిక ఒత్తిడి, చల్లగా ఉన్న వేళల్లోనూ వేడిగా అనిపించడం ఎక్కువగా చెమటలు పట్టడం, నెలసరి క్రమం తప్పడం, ఎక్కువసార్లు మలవిసర్జనకు వెళ్లాల్సి రావడం.. వంటి లక్షణాలు కనిపిస్తే దానిని హైపర్ థైరాయిడిజంగా పరిగణించాలి.. అంటున్నారు నిపుణులు.




**అసలెందుకు వస్తుంది? ...** థైరాయిడ్ రావడానికి శరీరంలోని హార్మోన్ స్థాయుల్లో తేడాలే కారణమంటున్నారు నిపుణులు. టి3, టి4, టిఎస్‌హెచ్ అనే హార్మోన్ల ఉత్పత్తిలో తేడాల వల్ల థైరాయిడ్ గ్రంథి వేగంగా లేక నెమ్మదిగా పని చేస్తుంది. హార్మోన్లు ఎక్కువగా విడుదలైతే థైరాయిడ్ గ్రంథి వేగంగా పనిచేస్తుంది. దాన్ని 'హైపర్ థైరాయిడిజం' అంటారు. పేరుకు తగ్గట్టే హైపర్ థైరాయిడిజంలో శరీరంలోని అవయవాలు వేగంగా పనిచేస్తాయి. పేరుకు తగ్గట్టే హైపర్ థైరాయిడిజంలో శరీరంలోని అవయవాలు వేగంగా పనిచేస్తాయి. గుండె కొట్టుకునే వేగం కూడా ఎక్కువగానే ఉంటుంది. దీంతో క్యాలరీలు త్వరగా కరిగిపోయి సన్నగా అవుతూ ఉంటారు. హైపో థైరాయిడిజంలో అవయవాలు నెమ్మదిగా పనిచేయడం వల్ల క్యాలరీలు అంత త్వరగా కరగవు. అందుకే శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. హైపో థైరాయిడిజంలో గుండె కొట్టుకునే వేగం కూడా తక్కువగా ఉంటుంది.



**ఏం చేయాలి? .....**
థైరాయిడ్‌ను అదుపులో ఉంచుకోవడానికి.. కనీసం ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్లు సూచించిన ప్రకారం మందులు వాడాలి. అలాగే ఆరోగ్యకంమైన ఆహార నియమాలను పాటించడమూ ముఖ్యమే. హైపో థైరాయిడిజం ఉన్నవారు బరువు అదుపులో ఉంచుకోవడం తప్పనిసరి. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు వాకింగ్, యోగా లాంటివి చేయాలి.

**ఎలాంటి ఆహారం మంచిది? .......**
థైరాయిడ్ ఉన్న వాళ్లు క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బ్రకలీ, సోయా, చిక్కుళ్లు.. వంటి పదార్థాలకు దూరంగా ఉండాలి. అయొడిన్, జింక్, ఇనుము, కాపర్, ఒమేగా-3ఫ్యాటీ ఆమ్లాలు.. ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. ఇవి ఆకుకూరలు, చేపలు, పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. రోజుకు 150 మి.గ్రాల అయొడిన్ తప్పనిసరిగా తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు.. సుమారు 200 మి.గ్రాలు తీసుకోవడం మంచిది. ▢

# అరిషడ్వర్గాలు



కామ, క్రోధ, లోభ, మధ్య, మోహ, మాత్సర్యం ఈ ఆరు మనిషికి అసలైన శత్రువులు, ఈ అరిషడ్వర్గాలు మనిషిని ఎదగనీయకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచిస్తే మనం ఇతరులతో పెంచుకుంటున్న వైరానికి, వనయతిరేకతలకు కారణం మనమే కనిపిస్తుంది. మనలో ఏదో లోపం లేనిదే ఎవరితోనూ మనకు వైరుధ్యం ఏర్పడదు. కామ, క్రోధ, లోభ, మోహాల్ని వదిలినవారే ఆత్మను తెలుసుకోగలరు. ఆత్మజ్ఞానం లేనివారు నరకబాధలను అనుభవిస్తారు. అందుకే అరిషడ్వర్గాలను అదుపులో పెట్టుకోవాలి. కామంవల్ల రావణుడు నేల కూలాడు. క్రోధం వలన చెడిపోయాడు. లోభం వల్ల హిరణ్యకశిపుడు మట్టి కరిచాడు. మీత్సరనయం వల్ల దుర్యోధనుడు మరణించాడు. అందుచేత ఈ ఆరింటినీ అదుపులో ఉంచుకోవాలి. మనిషి మనస్సుకు ఈ ఆరుగురే ప్రధాన శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులను చేసి చూపెడుతున్నాయి. మానవత్వం ఉన్న మనిషిలో రాక్షసత్వం నింపుతున్నాయి. ▢

ఆధ్యాత్మికం



## షెమార్‌జోసెఫ్‌ను వరించిన ఐపిఎల్ ఛాన్స్!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌లో అంచనాలకు మించి రాణిస్తున్న షెమారుజోసెఫ్‌పై ఐపిఎల్‌ఫ్రాంచైజీల ఫోకస్ పెరిగింది. మిస్ అయిందని భావిస్తున్న ఆతడికి ఐపిఎల్ ఛాన్స్ హటాత్తుగా రావడంతో ఆతడి ఆటతీరుపై అందరికీ ఆసక్తిపెరిగింది. విండీస్ గబ్బాలో జరిగిన రెండో టెస్టులో ఆ జట్టు విశేష విజయం సాధించడం వెనుక షెమారు జోసెఫ్ కీలకం అయ్యాడు. ఆసీస్ పతనాన్ని షెమార్‌జోసెఫ్ శాసించాడు. ముందురోజు బ్యాటింగ్‌లో స్టార్క్ వేసిన యార్కర్ బలంగా తాకి బొటనవేలు విరిగినా చివరిరోజు బౌలింగ్‌కు వచ్చి ఏడు వికెట్లప్రదర్శనతో విండీస్‌ను గెలిపించాడు. దీనితో ఆతడిపేరుప్రపంచ క్రికెట్‌లో మారుమోగింది. 28 ఏళ్ల విరామం తర్వాత ఆస్ట్రేలియాలో వెస్టిండీస్ ఓటెస్టుమ్యాచ్ నెగ్గడంతో ఆదేశ దిగ్గజాలు భావోద్వేగానికి గురయ్యాయి. షెమార్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. స్టీవ్ వా అయితే టెస్టుక్రికెట్‌ను రక్షించేందుకు వచ్చిన సేవియర్ అంటూ షెమార్‌ను కొనియాడాడు. గయానా దీవుఏలన్లని మారుమూలగ్రామంలోపుట్టిన షమార్ 2018 ముందువరకూ ఆగ్రామానికిఫోన్లు ఇంటర్నెట్‌కూడా లేదు. చిన్నతనంలో మొద్దులు నరికేపనికివెళ్లేవాడు. సెక్యూరిటీ గార్డుగా, నిర్మాణకంపెనీ సూపర్‌వైజర్‌గాచేస్తూనే క్రికెట్‌సాధనచేసాడు. రొమారియో షెపర్‌నడ ఆతడి ట్యాలెంట్‌చూసి జట్టుకు రిఫర్‌చేసాడు. దేశవాళీక్రికెట్‌లోకి వచ్చిన షమార్ వేగంగా ఎదిగాడు. విండీస్ జాతీయ జట్టులోకి వచ్చేసాడు. ఇపుడు ఎల్ఎస్జీ జట్టు ఆతడికి ఛాన్స్ ఇచ్చింది. తొలిసీజన్‌కోసం ఆతడికి మూడుకోట్లతో ఒప్పందంచేసుకుంది.

ఆట

# టీమిండియాకు రాజ్‌కోట్‌లో రాజభోగాలు



**రాజ్‌కోట్:** టీమిండియా ఇంగ్లండ్‌మధ్య మూడో టెస్టుమ్యాచ్ గుజరాతలోని రాజ్‌కోట్‌లో జరుగుతున్నందున సౌరాష్ట్ర క్రికెట్‌స్టేడియం కిటకిటలాడుతుందని అభిమానులు ధీమాగా ఉన్నారు. ఇప్పటికే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు జట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 15నుంచి టీమిండియా ఇంగ్లండ్ మధ్య మొదలుకానున్న మూడో టెస్టు ఇరుజట్లకు ప్రతిష్టాత్మకంగా మారింది. సిరీస్‌లో మరో ముందడుగువేయాలంటే ఈమ్యాచ్‌లో తప్పక గెలవాలని రోహిత్‌సేన స్టోక్స్‌బృందం పట్టుదలగా ఉన్నాయి. ఇప్పటికే పలువురు ఆటగాళ్లరాజ్‌కోట్‌కు చేరారు. క్రికెటర్లు బసచేసిన సయాజీ హోటల్‌లో వారికోసం ప్రత్యేకంగా తయారుచేయిస్తున్న వంటకాలకు సంబంధించిన వివరాలు నెట్‌లో వైరల్ అవుతున్నాయి. క్రికెటర్ల మెనులో సాంప్రదాయ వంటకాలు ఫఫ్డా, జిలేబి, ఖాఖ్రా,గతియా, తెప్లా, ఖమన్‌లతోపాటు కతియావాడి భోజనంలోభాగంగా దహీ తికరీ, వఘేరెలా రోట్లో(పెరుగు వెల్లుల్లి కలిపి బజ్రా రోటీని ఫ్రైచేస్తారు) వంటి వాటినిచేర్చారు. సయాజీ హోటల్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్‌వర్మ, వికెట్‌కీపర్‌బ్యాటర్ కెఎల్‌రాహుల్ బసకోసం ప్రత్యేకంగా రాయల్‌సూట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఇతర క్రికెటర్లకు కూడా అధునాతన వసతులున్న గదులు కేటాయించారు. ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు బిసిసిఐ ఇటీవలే జట్టునుప్రకటించింది.





## సీఎస్కేకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఖత్రినా!

**చెన్నై:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్‌కింగ్స్‌కు బాలివుడ్ బ్యూటీ ఖత్రినాఖైఫ్ ప్రచారకర్తగా వ్యవహరించనున్నది. ఇప్పటికే ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో చెన్నై తమ యజెర్సీ స్పాన్సర్‌షిప్ ఒప్పందంచేసుకోగా అదే ఎతిహాద్ ఎయిర్‌వేస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న కైఫ్ సీఎస్కేకు సైతం ప్రచారం నిర్వహించనున్నది. అయితే ఈ అంశాన్ని సిఎస్కే మేనేజ్‌మెంట్ ధృవీకరించాల్సి ఉంది. ధూమ్ టైగర్ జిందాహై, బాంగ్ బాంగ్ సింగ్ ఈజ్ కింగ్ వంటిసినిమాలతో పాపులర్ అయిన కత్రినా బాలివుడ్ హీరో ఊరిఫేమ్ విక్కీకౌశల్‌ను 2021లో పెళ్లిచేసుకుంది. కాగా ఐపిఎల్ 17వ సీజన్‌ను మార్చి 23నప్రారంభించేందుకు బిసిసిఐ సన్నాహకాలుచేస్తోంది. ఈసారి ,చెన్నై డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది అహ్మదాబాద్‌లోజరిగిన ఫైనల్‌లో ధోనీ సేన గుజరాత్ టైటాన్స్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐదోసారి ఛాంపియన్‌గా అవతరించి ముంబయి ఇండియన్స్ రికార్డును సమంచేసింది. చెన్నైకు రికార్డుట్రోఫీలు అందించిన కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ కెరీర్‌లో చివరిసీజన్‌కు సిద్ధమవుతున్నాడు. 41 ఏళ్ల ధోనీ 2024 ఎడిషన్‌తో ఐపిఎల్‌కు గుడ్‌బై చెపుతాడన్న వార్తలు పెరిగాయి.

## పిడుగుపాటుకు మైదానంలోనే ఫుట్‌బాలర్ మృతి



**జకార్తా:** మైదానంలో ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారుడిపై హటాత్తుగా పిడుగు పడటంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇండోనేసియాలోని ఎఫ్‌బిఐ సబంగ, బాడుంగ్‌ఫుట్‌బాల్ క్లబ్‌జట్లమధ్య ఇటీవలే ఫ్రెండ్లీమ్యాచ్ ఝరిగింది. గోల్ కొట్టేం దుకు ఇరుజట్ల ఆటగాళ్లు తీవ్రంగా ప్రయ త్నిస్తున్నారు. పోటాపోటీగా ఎటాక్‌చేస్తు న్నారు. ఈ క్రమంలోనేమైదానంలో ఉన్న సబంగ్ ఆటగాడిపై పిడుగు పడింది. దీనితో అప్పటివరకూ ఉత్సాహంగా మైదానంలో కదిలిన సదరు ఆటగాడు అచేతనంగా పడిపోయాడు. ఇది గమనించిన తోటిప్లేయర్లు ఆతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సదరు ఫుట్‌బాలర్ ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు తెలిపారు. ఈప్రమాదానికిసంబంధించిన విడియో ఫుటేజిలు నెట్టింట వైరల్ అయ్యాయి. బాధాకరమైన వీడియో అంటూ పలువురు నెటిజన్లు సంతాపం తెలిపారు

## వికెట్‌కీపర్ భరత్‌ఔట్.. ధృవ్‌జురైల్‌కు ఛాన్స్

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో తెలుగు కుర్రాడు శ్రీకర్‌భరత్ పేలవమైన ఫామ్‌తో నిరాశపరుస్తున్నాడు. రిషబ్ పంత్ లోటును భర్తీచేయలేక విమర్శలు ఎదుర్కొంటున్నాడు. దక్షిణాఫ్రికా పరనయటనలో భారీ స్కోరుచేయని



భరత్ సొంతగడ్డపైక ఊడా తేలిపోతున్నాడు. దాంతో ఆతడిపై వేటువేసేందుకు సిద్ధం అవుతున్నారు. సిరీస్‌లో కీలకమైన రాజ్‌కోట్ టెస్టులో భరత్‌స్థానంలో యంగ్‌స్టర్ ధ్రువ్‌జురైల్‌ను ఆడిస్తారన్న వాదన ఉంది. ఈ సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ లయన్స్‌పై 116 పరుగులుతో చెలరేగిన భరత్‌సీనియర్‌జట్టుపై మాత్రం చతికిలపడుతున్నాడు. అదే ధ్రువ్‌జుఏరైల్‌మాత్రం పరుగులు వరదపారిస్తున్నాడు. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో 15 మానయచ్‌ల్లో 790 పరుగులు చేసాడు. దాంతో మూడో టెస్టులో జురెల్‌కు ఛాన్స్ ఇవ్వాలనికెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్‌రాహుల్‌ద్రవిడ్‌లు భావిస్తున్నట్లు బిసిసిఐ వర్గాలుచెపుతునానయి. 15న రాజ్‌కోట్‌లోమూడో టెస్టుజరగనుంది. సిరీస్‌లో సమంగా ఉన్న రెండు జట్లు ఈమ్యాచ్ ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నాయి. రెగ్యులర్‌కీపర్ రిషబ్‌పంత్ గాయపడటంతో భరత్‌కు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆడేఛాన్స్‌వచ్చింది. అయితే ఆరు ఇన్నింగ్స్‌లో 101 పరుగులుమాత్రమే చేసినా వికెట్‌కీపింగ్‌తో ఆకట్టుకున్నాడు. కానీ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఐదు, 23 పరుగులతో నిరాశపరిచాడు. ఉప్పల్‌టెస్టులో 41 పరుగులుచేసినా వైజాగ్ టెస్టులో విఫలం అయ్యాడు. ఏడు టెస్టులు ఆడినభరత్ 12 ఇన్నింగ్స్‌లో 221 పరుగులుచేసాడు.



## రోడ్డుప్రమాదంలో స్టార్ అథ్లెట్ మృతి

**నైరోబి:** కెన్యాకు చెందిన మారథాన్ స్టార్ అథ్లెట్ కెల్విన్ కిప్టమ్ రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. ఆతడితోపాటు కోచ్ గెర్వైస్ హాకిజిమానాకూడా ప్రాణాలు వదిలాడు. 24 ఏళ్ల కెల్విన్ కెన్యాలోని కప్తగట్‌నుంచి ఎల్డోరెట్‌కు కారులో బయలుదేరాడు. ఆతడుఏ ప్రయాణిస్తున్న వాహనంలో మొత్తం ముగ్గురున్నారు. అందులో ఇద్దరు సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. మరొక మహిళాప్రయాణీకురాలు తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను సమీప ఆసుపత్రికి తరలించినట్లు పోలీస్‌కమాండర్ పీటర్‌ములింగే తెలిపారు. ప్రమాదసమయంలో కిప్టమ్ స్వయంగా కారుడ్రైవింగ్‌చేస్తున్నట్లు తేలింది. అతివేగం కారణంగానే వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టిందని ఆయన తెలిపాడు. గత ఏడాది అక్టోబరులోనే మారథాన్‌లో కెల్విన్‌ప్రపంచ రికారునడ సృష్టించాడు. షికాగోలో జరిగిన ఆ పోటీల్లో రెండుగంటల 35 సెకన్లతో వరల్డ్‌రికార్డు సాధించాడు. కెన్యాకే చెందిన ఎలియడ్ కిప్చోగే పేరిట ఉన్న రికార్డును 34 సెకన్లముందే అధిగమించాడు. మూడో పోటీలోనే ఈఘనత సాధించడం విశేషం. అప్పటికి ఆతడి వయసు 23 ఏళ్లే పారిస్ ఒలింపిక్స్‌లోను కెల్విన్ హాట్‌ఫేవరేట్. ఈలోపే ఆతడినిరోడ్డుప్రమాదం కబళించింది.

## పేటిఎం పేమెంట్స్ బ్యాంకు డైరెక్టర్ గుడ్‌బై

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ నుంచి స్వతంత్ర డైరెక్టర్ మంజూ అగర్వాల్ రాజీనామా చేశారు. గతకొన్ని రోజులుగా వస్తున్న వార్తలను సోమవారం పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ ధ్రువీకరించింది. వ్యక్తిగత కారణాల వల్ల ఫిబ్రవరి 1 నుంచి ఆయన వైదొలిగినట్లు పేర్కొంది. అంతకుముందు ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఆయన బాధ్యతల నుంచి తప్పుకొన్నట్లు తెలిసింది. మరోవైపు నియంత్రణాపరమైన అంశాలు, నిబంధనలను కంపెనీ అమలు చేసేలా ఓ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పేటిఎం శుక్రవారం వెల్లడించింది. దీంతో ఐసిఎఐ మాజీ అధ్యక్షుడు ఎం.ఎం.చితలే, ఆర్‌బిఐ ఎంపిక చేసిన బ్యాంకింగ్ కోడ్స్ అండ్ స్టాండర్డ్స్ బోర్డ్ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ఉంటారని తెలిపింది. బ్యాంకింగ్ నిపుణులు ఆర్.రామచంద్రణ్ వంటి వారు కూడా సభ్యులుగా ఉంటారని వెల్లడించింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆదేశించింది.



వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా చేయొద్దని తెలిపింది. పిపిబిఎల్ కార్యకలాపాలపై బయటి ఆడిటర్లు పూర్తిస్థాయిలో ఆడిట్ చేసిఇచ్చిన నివేదిక ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. సంస్థ కొన్ని నిబంధనలు ఉల్లంఘించిందని, లోపాలు ఉన్నాయని ఆడిట్‌లో తేలినందునే సంస్థపై మరింతగా పర్యవేక్షణ చర్యలు చేపట్టాల్సి వస్తోందని వెల్లడించింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 12:** ఉదయం ఒడుదుడుల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు ముగింపు సమయానికి భారీగా నష్టపోయాయి. ఈ క్రమంలో కీలక సూచీలు నష్టాల బాట పట్టగా, ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ షేర్లు భారీగానే క్షీణతను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 523 పాయింట్లు క్షీణించి 71,072.49 పాయింట్ల వద్ద నిలవగా, మరో కీలక సూచీ నిఫ్టీ 166 పాయింట్లను కోల్పోయి 21,616 పాయింట్ల వద్ద నిలిచింది. ఒక దశలో 70,922.57 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 753 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 1213 పాయింట్లను కోల్పోయింది. ముఖ్యంగా



దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకింగ్ షేర్లు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలను కిందకు లాగాయి. ఎన్ఎస్ఇలో డాక్టర్ రెడ్డీస్, అపోలో హాస్పిటల్స్, దివీస్ ల్యాబ్, విప్రో, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, ఎల్‌టిఐఎమ్, బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, యుపిఎల్, బ్రిటానియా, అల్ట్రాటెక్ సిమెంట్స్ కంపెనీల షేర్లు లాభాల్లో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని కొనసాగించి ముగించాయి. ఇదే క్రమంలో కోల్ ఇండియా, హీరో మోటార్స్, బిపిసిఎల్, ఒఎన్‌జిసి, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, అదానీ పోర్ట్స్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, గ్రాసిమ్ ఇండియా, హిండాల్కో, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.7పైసలు పెరిగి 83 రూపాయలుగా ఉంది.


## శ్రీలంక, మారిషస్‌కూ యుపిఐ సేవలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** అంతర్జాతీయ ప్రయాణికుల సౌలభ్యం కోసం యుపిఐ సేవలను ప్రభుత్వం క్రమంగా విదేశాల్లోనూ ప్రారంభిస్తోంది. ఇటీవలే ఫ్రాన్స్‌లో మొదలైన వీటిని తాజాగా శ్రీలంక, మారిషస్‌కూ విస్తరించింది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వర్చువల్ సమావేశంలో మారిషస్ ప్రధాని ప్రవింద్‌కుమార్ జగన్నాథ్, శ్రీలంక అధ్య క్షుడు రణిల్ విక్రమ సింఘేతో కలిసి ప్రధానమంత్రి మోడీ పాల్గొన్నారు. మారిషస్‌లో రూపే కార్డులను సైతం ప్రారంభించడంవిశేషం. శ్రీలకం, మారిషస్ ప్రజలతో భారత్‌కున్న ప్రత్యేక సంబంధాల దృష్ట్యా ప్రారంభిస్తున్న యుపిఐ సేవలు చాలా మందికి ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఎలాంటి అడ్డం కులులేని డిజిటల్ లావాదేవీలకు ఇది దోహదంచేస్తుందని పేర్కొంది. తద్వారా డిజిటల్ అనుసంధానం సైతం మెరుగవుతుందని చెప్పింది. ఇకపై భారత్‌నుంచి శ్రీలంక, మారిషస్‌కు వెళ్లేవారు యుపిఐతో చెల్లింపులు చేయొచ్చు. మారిషస్ నుంచి భారత్‌కు వచ్చేవాళ్లూ ఈ సేవలను ఉపయో గించు కోవచ్చు. త్వరలో మారిషస్ బ్యాంకులు రూపే కార్డులనూ జారీ చేయొచ్చు. వాటిని ఆ దేశంతో పాటు భారత్‌లోనూ ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌ను సందర్శించే పర్యాటకులు యుపిఐ ద్వారా రుసుమును చెల్లించే సౌలభ్యాన్ని భారత్ ఫిబ్రవరి 2న ప్రారంభించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఫ్రాన్స్ మంత్రి ప్రిస్కా డెవెనో హాజరయ్యారు. యుపిఐని ప్రపంచమంతటా వ్యాపింపచేయాలన్న మోడీ స్వప్నం సాకారమవుతోందని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం 'ఎక్స్'లో పేర్కొంది. ఫ్రాన్స్‌తో పాటు ఐరోపాలోని మరిన్ని దేశాల్లోనూ పర్యాటక, రిటైల్ రంగాలకు ఈ చెల్లింపుల విధానాన్ని విస్తరించనున్నట్లు తెలిపింది.

## స్పైస్‌జెట్‌లో 15% ఉద్యోగుల తొలగింపు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. దాదా పు 1,350 మందిని తీసివేయనున్న ట్లు తెలిసింది. కంపెనీలో పనిచేస్తున్న సిబ్బందిలో ఇది 15శాతానికి సమానం. వ్యయ నియంత్రణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సిబ్బంది వేతనాలు భారంగా మారాయ ని, గత కొన్ని నెలలుగా వాటి చెల్లింపు ల్లోనూ ఆలస్యమవుతోందని తెలిసింది. జనవరి నెల వేతనం ఇప్పటికీ కొంత మందికి అందలేదని తెలుస్తోంది. ఉద్యో గుల తొలగింపుపై కంపెనీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్పైస్‌జెట్‌లో ప్రస్తుతం 9వేల మంది పని చేస్తున్నారు. వీరిలో దాదాపు 10-15 శాతం మందిని తొలగించే యోచనలో కంపెనీ ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ అధికారి వెల్లడించారు. దీనిపై ఈ వారం జరగబోయే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ప్రస్తుతం సర్వీసుల్లో ఉన్న విమానాలతో పోలిస్తే సిబ్బంది సంఖ్య అదనంగా ఉందని చెప్పారు. వీరిని తొలగించడం వల్ల సంస్థకు యేటా రూ.100 కోట్ల వరకు ఆదా అవుతుందని అంచనా. ఉద్యోగుల తొలగింపుల నిమిత్తం ఇప్పటికే ఆయా విభాగాలకు సమాచారం అందించిన స్పైస్‌జెట్ వారి వివరాలు తెప్పించుకుందని మరో అధికారి వెల్లడించారు. 'రీజినల్ కనెక్టివిటీ స్కీమ్ (ఎఆర్‌సిఎస్)' కింద ఉన్న కొన్ని మార్గాల్లో కంపెనీ సేవలను నిలిపివేసిందని, అక్కడ ఉన్న సిబ్బందిని బదిలా చేయడం సాధ్యం కావటం లేదని తెలిపారు. ప్రస్తుతం స్పైస్‌జెట్ 40 విమానాలను నడుపుతోంది. వీటిలో పదింటిని లీజు కింద తీసుకుంది. నిధులను పొదుపుగా వాడుకోవాలని, ఖర్చులను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని సంస్థ చైర్మన్, ఎండి అజయ్ సింగ్ గత నెల సీనియర్ అధికారులతో జరిపిన సమావేశంలో నొక్కి చెప్పారు. ఆర్థిక కష్టాలు, న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్ నిధుల సమీకరణ పనిలో పడింది.



## ప్రధాన రంగాల్లో మెప్పించిన పిఎల్ఐ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం కింద ఇప్పటికే పలు రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు ప్రారంభించిన ఈ పథకం విజయవంతంగా కొనసాగుతున్నప్పటికీ కీలక రంగాల్లో ఆశించిన స్థాయిలో ఉండట్లేదని తెలుస్తోంది. ప్రధాన రంగాల్లో పెట్టుబడులు గతేడాది స్థాయిలో రావట్లేదని తాజా నివేదిక తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టెక్స్‌టైల్స్, ఐటి హార్డ్‌వేర్, స్పెషాలిటీ స్టీల్‌లో పెట్టుబడులు గణనీయంగా తగ్గాయని ఇంటర్ మినిస్టీరియల్ ప్యానెల్ చేపట్టిన సమీక్షలో తేలింది. 2023-24 ముగిసేలోపు రూ.49,682కోట్ల పెట్టుబడులుపిఎల్ఐ పథకంకింద వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటివరకు అంటే మొదటి తొమ్మిది నెలలకాలంలో మొత్తం 14 రంగాల్లో రూ.30,695 కోట్లకుపైగా వచ్చాయి. ఇది మొత్తం లక్ష్యంలో 61.8 శాతానికి సమానం. పైన పేర్కొన్న మూడు రంగాలు కాకుండా వైద్య పరికరాలు, ఆటోమొబైల్, ఆటో విడిభాగాలు, ఎసిసి బ్యాటరీలు, వైట్ గూడ్స్ వంటి ప్రధాన రంగాల్లో పిఎల్ఐ పథకం కింద పెట్టుబడులు నెమ్మదిస్తున్నాయి. మిగిలిన మొబైల్ ఫోన్, బల్క్‌డ్రగ్స్, ఫార్మా, టెలికం, డ్రోన్, ఫుడ్‌ప్రాసెసింగ్ వంటి రంగాల్లో మెరుగ్గాఉన్నాయి. ఈ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తి, అమ్మకాలు, ఉపాధిలక్ష్యాలు సరైన దిశలోనే కొనసాగుతున్నాయని నివేదిక పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులు ప్రభుత్వం అంచనాలను మించి వచ్చినప్పటికీ, అన్ని రంగాల్లో ఈపురోగతి ఒకేలా లేదు.

# వాణిజ్యం

## అమెజాన్ షేర్లు అమ్మనున్న బెజోస్..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** అమెజాన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జెఫ్ బెజోస్ 1.2 కోట్ల అమెజాన్ షేర్లను విక్రయించారు. వీటి విలువ దాదాపు 2.04 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. ఈ విషయాన్ని ఆయన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించారు. ఈ మేరకు 7, 8 తేదీల్లోనే 1.19 కోట్ల షేర్లను బెజోస్ విక్రయించారు. 10 లక్షల నుంచి 32 లక్షల షేర్ల బ్లాకులుగా వీటిని అమ్మినట్లు తెలిసింది. ఇంతటిలో బెజోస్ షేర్ల అమ్మకాలు అయిపోయినట్లు కాదని సమాచారం. మొత్తంగా 8.4 బిలియన్ డాలర్లకు పైగా విలువైన 5 కోట్ల అమెజాన్ షేర్లను విక్రయించాలన్నది బెజోస్ ప్రతిపాదనగా తెలిసింది. 2021లో సిఇఒ బాధ్యతల నుంచి వైదొలగిన తర్వాత షేర్లను అమ్మడం ఇదే తొలిసారి. 2025 జనవరి నాటికి ఐదు కోట్ల షేర్లను విక్రయించనున్నట్లు గత యేడాది నవంబర్‌లోనే వెల్లడించారు. తాజా 1.2 కోట్ల షేర్లను బుధ, గురువారాల్లో విక్రయించినట్లు బెజోస్ వెల్లడించారు. 169.71-171.02 డాలర్ల మధ్య వివిధ ధరల వద్ద వీటిని అమ్మినట్లు తెలిపారు. శుక్రవారం అమెజాన్ షేర్లు 174.45 వద్ద స్థిరపడింది. గత యేడాదిలో దీని విలువ 78శాతం పుంజుకుంది. 2023 ఫిబ్రవరి నాటికి బెజోస్‌కు కంపెనీలో 12.3



శాతం వాటాఉంది. ప్రణాళికలో భాగంగా ఐదు కోట్ల స్టాక్స్‌ను విక్రయించినా, ఇంకా ఆయన 11.8 శాతం వాటా కలిగి ఉంటారని అంచనా. తన నివాసాన్ని సియాటెల్ నుంచి మియామీకి మారుస్తున్నట్లు గత నవంబర్‌లో బెజోస్ వెల్లడించారు. షేర్లు, బాండ్ల విక్రయం ద్వారా వచ్చిన లాభాలు 2,50,000 డాలర్లు దాటితే సియాటెల్‌లో ఏడు శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. తాజాగా మియామీకి మారడం వల్ల ఐదు కోట్ల షేర్ల విక్రయంపై ఆయనకు 600 మిలియన్ డాలర్ల పన్ను ఆదా అవుతుందని అంచనా. పర్యావరణ సమస్యలపై పోరాటానికి 2020లో 10 బిలియన్ డాలర్లతో బెజోస్ ఎర్త్ ఫండ్‌ను ఆయన ప్రారంభించారు. ఇళ్లులేని కుటుంబాలు, ప్రాథమిక పాఠశాలల కోసం 2018లో రెండు బిలియన్ డాలర్ల బెజోస్ డే వన్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.